మామూలే గత నెలరోజులపై బిలిగ్రామ్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ




: fb.com/vaartha
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

26-10-2022
బుధవారం సంపుటి : 28
సంచిక : 265, పేజీలు : 12 వెల : 6.50


PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM, SRIKAKULAM
గుంటూరు




టర్కీలో..


లండన్‌లో


## గ్రహణం నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఆలయాల మూసివేత

**హైదరాబాద్, అక్టోబరు25, ప్రభాత వార్త:** ఆకాశంలో అద్భుత ఘట్టం ఆవిష్కృత మయ్యింది. ప్రపంచవ్యాప్తంగా ఈ యేడాదిచివరి సూర్యగ్రహణం మంగళవారం ఏర్పడింది. భారత్‌సహా పలు దేశాల్లో పాక్షికంగా కనిపించింది. నార్వేసహా పలు యూరప్ ≫11


ఢిల్లీలో..


ఏలూరులో..

# ఆకాశంలో అద్భుతం
## పాక్షిక సూర్యగ్రహణం


మంగళవారం హైదరాబాద్‌లో సూర్యగ్రహణం దృశ్యం


మంగళవారం బ్రిటన్ రాజు చార్లెస్-3తో భేటీ అయిన కొత్త ప్రధాని రిషి సునాక్

# బ్రిటన్ గద్దెపై 'రిషి'

### ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడతానన్న కొత్త ప్రధాని సునాక్
### పూర్తి మద్దతు ప్రకటించిన మాజీ ప్రధాని లిజ్‌ట్రస్
### ప్రధాని మోడీ, 'ఇన్ఫోసిస్' నారాయణమూర్తి అభినందనలు

**లండన్ :** బ్రిటన్ ప్రధానిగా భారత సంతతికి చెందిన రిషి సునాక్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. బ్రిటన్ రాజు చార్లెస్ 3 అధికారికంగా రిషిని ప్రధానిగా ప్రకటించారు. రిషికి ప్రధానిగా బాధ్యతలు అప్పగించినవిషయాన్ని బకింగ్‌హామ్ ప్యాలెస్ వెల్లడించింది. దీంతో గత 200 యేళ్లలో బ్రిటన్‌ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన పిన్నవయస్కుడిగా రిషి రికార్డు సృష్టించారు. ≫2

# నాణ్యమైన 'గోరుముద్ద'



### మధ్యాహ్న భోజన పథకం మరింత సమర్ధంగా నిర్వహించాలని సిఎం జగన్ ఆదేశం
### కార్యక్రమాన్ని హెడ్‌మాస్టర్లు పర్యవేక్షించాలి
### సచివాలయ ఉద్యోగి పరిశీలించాలి: సీఎం జగన్

**విజయవాడ,అక్టోబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమం మధ్యాహ్న భోజన పథకం. జగనన్న గోరుముద్ద పేరిట నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అత్యంత ప్రాధాన్యతను ఇస్తారు. ఇప్పుడు ఈ కార్యక్రమాన్ని మరింత సమర్ధవంతంగా నిర్వహిస్తోంది.ఈ పథకంపై వచ్చే ప్రతి విమర్శను సీరియస్‌గా తీసుకోవాలని అధికారులకు అందించారు.చిన్నారులకు అత్యంత శక్తివంతమైన పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని సీఎం జగన్ ఇప్పటికే అధికారులకు ఆదేశించారు.వారిలో ఎటువంటి అనారోగ్య సమస్య తలెత్తకుండా ఆహారంలో నాణ్యత,పౌష్టికత ఉండాలని సీఎం జగన్ ఆదేశిం చారు.ఈ క్రమంలో విద్యార్థులకు ప్రతి రోజు అన్ని రకాల కూరగాయలు, పౌష్టిక విలువలతో కూడిన సాంబారు/పులుసు కూరలను అందించాలనే ఆలోచనల్లో ప్రభుత్వం ఉంది. కార్యచరణకు రానున్న ఈ పథకానికి తోడుగా విద్యార్థులకు నాణ్యమైన కోడి గుడ్లు అందించాలని సీఎం జగన్ అధికారులకు ఆదేశించారు.విద్యార్థులకు గోరుముద్దను అందించే సందర్భంలో ఆ పరి సరాలు అత్యంత ఆరోగ్యకరంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ అధికారులకు మార్గనిర్దేశం చేసారు.ఆహారం అందించే సందర్భంలోను నిర్లక్ష్యం ఉండకూడదన్నారు.ఆయా ఆహర పదార్థాలపై నాణ్యతా పరిశీలన ఉండాలన్నారు.ఇక రాష్ట్రంలో గోరుముద్ద కింద విద్యార్థులకు వారంలో ఆరు రోజులపాటు మధ్యాహ్న భోజనంలో కోడి గుడ్లను అందజేస్తున్నారు.ఈగుడ్లను ఆయా పాఠశాలలకు 10రోజులకు ఒకపర్యాయం అందజేస్తున్నారు. దీంతో గుడ్లు ఎక్కువ రోజులు నిల్వ ఉండటం వలన,వాటిని భద్రపరిచే చర్యలు లేకపోవడంతో కుళ్ళిపోతున్నాయనే అభియోగాలు ఎక్కువగా ఉన్నాయి. గుడ్లలో నాణ్యతలేని స్థితిలోను,పాడైపోయినప్పటికి విద్యార్థులకు పెడుతున్నారనే విమర్శలు బలపర్చేవిధంగా కొన్ని ఘటనలు చోటు చేసుకున్నాయి.ఈఘటనలపై సీఎంజగన్ తీవ్ర అసహనం ప్రకటించారు.గోరుముద్దలో నాణ్యత లేకపోతే అధికారు ≫2

## నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసమే మీటర్లు
● రైతులపై ఒక్క రూపాయి భారం పడదు ● రూ.1700 కోట్లతో ఫీడర్ల ఏర్పాటు ● ఎపిఎస్పీడిసిఎల్, ఇపిడిసిఎల్ చైర్మన్ సంతోష్‌రావు ≫11

## కొత్తగా చింతూరు రెవెన్యూ డివిజన్

**విజయవాడ,అక్టోబరు 25,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో కొత్తగా మరో రెవెన్యూ డివిజన్ ఏర్పడింది.అల్లూరి సీతారామరాజు జిల్లాలో నాలుగు మండలాలను కలిపి చింతూరు రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటు చేసారు.ఈ డివిజన్ ఏర్పాటుకు సంబంధించి జిల్లాప్రజలకు సీఎం జగన్ ఇటీవల వాగ్దానం చేసారు. ఆయన అన్నట్లుగానే చింతూరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అయ్యింది. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం లోని నాలుగు మండలాలతో కలిసి చింతూరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేశారు. ఈ రెవిన్యూ డివిజన్‌లో ఏటిపాక, చింతూరు, కూనవరం, వరరామచంద్రాపురం మండలా ≫2



## 3 రాజధానుల కోసం రోడ్‌మ్యాప్: మంత్రి బొత్స

**విజయనగరం, ప్రభాతవార్త :** మూడు రాజధానుల ఏర్పాటు కోసం రోడ్‌మ్యాప్ తయారవుతోందని రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. ఆయన మంగళవారం కలెక్టరేట్‌లో మీడియాతో మాట్లాడుతూ ≫2






## 27న కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ రాక

**నరసాపురం- ప్రభాతవార్త :** కేంద్రఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పర్యటన ఖరారైంది. 27వ తేదీ గురువారం 6 గంటలకు న్యూఢిల్లీ విమానం ద్వారా ఉదయం 8-30నిలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడ నుండి మధ్యాహ్నం 12.30నిలకు నరసాపురం గెస్టహౌస్‌కు వచ్చి స్తారు.అక్కడ లంచ్ తీసుకుని మధ్యాహ్నం 2 గంటలకు పెదమైనవానిలంకలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. సాయంత్రం 4.30నిలకు నరసాపురంలో జరిగే వివిధ కార్యక్రమాల్లో పాల్గొని రాత్రి 7గంటలకు మత్స్యపురి చేరుతారు. మత్స్యపురి గ్రామంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని అక్కడ నుండి కాకినాడ వెళతారు. రాత్రి 10 గంటలకు కాకినాడ చేరుకుంటారు.

## రేపు నెల్లూరు జిల్లాలో సీఎం జగన్ పర్యటన

**విజయవాడ,అక్టోబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం జగన్ ఈ నెల 27న నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారు.ముత్తుకూరు మండలం నేలటూరు గ్రామంలో ఏపీజెన్‌కో ప్రాజెక్ట్ 800 మెగావాట్ల సామర్ధ్యం గల మూడో యూనిట్‌ను ఆయన ఆ రోజున జాతికి అంకిత చేయబోతున్నారు.ఈ కార్యక్రమానికి విద్యుత్తుశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సహా ఇతర కీలక నేతలు హాజరు కాబోతున్నారు.ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను జిల్లా అధికారులు ఇప్పటికే పర్యవేక్షించినట్లు రాష్ట్ర ఇంధనశాఖ అధికారులు తెలిపారు. నెల్లూరు జిల్లా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి జగన్ విజయవాడ(గన్నవరం) విమానాశ్రయం నుంచి సీఎం జగన్ ఉదయం 9.30గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరతారు .10.55గంటలకు కృష్ణపట్నం వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్దకు చేరకుంటారు.11.10 మధ్యాహ్నం 1.10గంటల వరకునేలటూరులో జరిగే కార్యక్రమంలో ఏపీజెన్‌కో ప్రాజెక్ట్ మూడో యునిట్‌ను జాతికి అంకితం చేస్తారు.సాయంత్రం 3.30 గంటలకు తాడేపల్లి నివాస గృహానికి చేరుకుంటారు.

# బ్రిటన్ గద్దెపై 'రిషి'

≫ బాధ్యతలు చేపట్టిన అనంతరం ప్రధానిగా రిషి తొలి ప్రసంగం చేశారు. ప్రస్తుతం దేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని, అందువల్ల కఠిన నిర్ణయాలు తీసుకోక తప్పదని స్పష్టం చేశారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం అంతర్జాతీయంగా అన్ని మార్కెట్లపైనా ప్రభావం చూపుతోందన్నారు. దేశ ఆర్థిక లక్ష్యాల సాధన కోసం లిజ్‌ట్రస్ ప్రధానిగా పని చేయడం తప్పు కాదు. ఆమె గొప్ప వ్యక్తి. కానీ, కొన్ని పొరపాట్లు జరిగాయి. వాటిని సరి చేయడానికే తనకు బాధ్యతలు అప్ప జెప్పారని రిషి గుర్తు చేశారు. కన్జర్వేటివ్ పార్టీ ప్రతినిధిగా పారదర్శకంగా పని చేస్తానని. తాము ప్రతిస్పందించి జవాబుదారి తనంతో వ్యవహరిస్తున్నామని రిషి అన్నారు. బ్రిటన్ ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమిస్తాం. ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోక తప్పదన్నారు. మాటలతో కాకుండా చేతలతో దేశాన్ని ఏకతాటిపైకి తెస్తామని రిషి ధీమా వ్యక్తం చేశారు. దేశంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. యుకె ప్రజల ఉన్నతి కోసం రేయింబవళ్లు శ్రమించి పని చేస్తాం. భవిష్యత్ తరాలను రుణ ఊబిలో కూరుకుపోకుండా చూస్తామని రిషి సునాక్ హామీ ఇచ్చారు.

ప్రధాని పదవికి రిషి ఎన్నికైనట్లు అధికార కన్జర్వేటివ్ పార్టీ సోమవారమే ప్రకటించింది. మెజార్టీ సభ్యులు ఆయనకు మద్దతుగా నిలవడంతో ప్రధాని పదవికి ఎన్నికైనట్లు ఆ పార్టీ ప్రకటించింది. కన్జర్వేటివ్ పార్టీ మొత్తం సభ్యుల సంఖ్య 357 కాగా, రిషికి 193మంది సభ్యులు మద్దతు తెలిపారు. రిషికి పోటీగా ఎవరూ నిలబడకపోవడంతో ఆయన ఎన్నికైనట్లు వెల్లడించారు. అంతకుముందు కన్జర్వేటివ్ పార్టీ అంతర్గత ఎన్నికల్లో ప్రధాని పదవికి తనతో పోటీపడ్డ లిజ్‌ట్రస్ చేతిలో రిషి ఓటమి పాలైన విషయం తెలిసిందే. కొన్ని వారాలకే ఆమె తీసుకున్న నిర్ణయాల పట్ల వ్యతిరేకత రావడంతో రాజీనామా చేశారు. దాంతో, రిషికి మరోసారి అవకాశం లభించింది. ఈసారి తనకు పోటీగా ఎవరూ నిలబడకపోవడంతో రిషి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం గమనార్హం.

**సంపూర్ణ మద్దతు ఉంటుంది : బ్రిటన్ మాజీప్రధాని లిజ్‌ట్రస్**

ప్రధానిగా ఎన్నికైన రిషి సునాక్‌కు తన మాజీప్రధాని లిజ్‌ట్రస్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. మీకు నా సంపూర్ణ మద్దతు ఉంటుంది అని లిజ్‌ట్రస్ ట్వీట్ చేశారు. దీపావళి సందర్భంగా భారతీయులందరికీ లిజ్‌ట్రస్ శుభాకాంక్షలు తెలిపారు.

**ప్రధాని మోదీ అభినందనలు**

రిషి సునాక్ బ్రిటన్ ప్రధానిగా ఎన్నికైన సందర్భంగా ట్విట్టర్ వేదికగా ప్రధాని మోదీ అభినందనలు తెలిపారు. రిషితో కలిసి ప్రపంచ సమస్యలపై సన్నిహితంగా పని చేయడానికి, రోడ్‌మ్యాప్ 2030ని అమలుచేయడానికి ఎదురుచూస్తున్నానని తెలిపారు. యుకెలోని భారతీయులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఇరు దేశాల మధ్య ఉన్న చారిత్రిక బంధాన్ని ఆధునిక భాగస్వామ్యంగా మారుస్తామన్నారు.

**గర్వంగా ఉంది : నారాయణమూర్తి**

తన అల్లుడు బ్రిటన్ ప్రధానిగా ఎన్నికైన సందర్భంగా ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు ఎన్ఆర్ నారాయణమూర్తి స్పందించారు. బ్రిటన్ ప్రధానిగా ఎన్నికైన రిషికి నా శుభాకాంక్షలు. ఆయనను చూసి మేము ఎంతో గర్విస్తున్నాం. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నాం. యుకె ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆయన అత్యున్నత నిర్ణయాలు తీసుకుంటారని విశ్వసిస్తున్నాం అని నారాయణమూర్తి అన్నారు.



కార్గిల్‌లో సైనికులతో కలిసి దీపావళి వేడుకలలో పాల్గొన్న ప్రధాని మోదీ

# నాణ్యమైన 'గోరుముద్ద'

≫ లపై తీవ్ర చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. దీంతో వారానికొక సారి గుడ్ల సరఫరా చేయాలని అధికారులు కోడిగుడ్ల సప్లయిదారులకు ఆదేశాలు జారీచేసారు.ప్రతి వారం వచ్చే గుడ్లకు నాలుగు రంగుల స్టాంప్ వేస్తారు. మొదటి వారం నీలం,రెండో వారం గులాబీ,మూడో వారం ఆకుపచ్చ, నాలుగవ వారం వంగపువ్వు రంగులలో గుడ్లపై స్టాంపింగ్ చేయనున్నారు.దీంతో పాటుగా మధ్యాహ్న భోజన పథకంపై పూర్తి దృష్టిపెట్టాలని అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేసారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు,తల్లిదండ్రుల కమిటీలు,గ్రామ/వార్డు సచివాలయ సంక్షేమ అధికారులు నిత్యం పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. కోడి గుడ్ల సరఫరాకు అనుమతి పొందిన కాంట్రాక్ట్ ఏజెన్సీ నుంచి వచ్చిన గుడ్ల సైజు, కలర్ స్టాంపింగ్ ఉన్న గుడ్లు,స్టాంపింగ్ లేని గుడ్ల తదితర వివరాలను ప్రధానోపాధ్యాయులు ఐఎంఎస్ యాప్‌లో నమోదు చేయాలన్న నిబంధన విధించారు.ఇదే సందర్భంలో సంక్షేమ హాస్టళ్లకు కొత్తరూపు, సమగ్రశాఖలచరణకు సీఎం జగన్ అధికారులకు కీలకఆదేశాలు జారీ చేసారు.సంక్షేమ హాస్టళ్ళపై తానుస్వయంగా పరిశీలన చేయించనున్నారు.హాస్టళ్ల అభివృద్ధి పనులను అధికారులు తమ సొంత పనులు అనుకుని చేయాలన్నారు. రాష్ట్రంలో సాంఘిక,గిరిజన, బీసి, మైనార్టీ సంక్షేమశాఖలకు సంబంధించి 4,472 హాస్టళ్లలో 4,84,862 మంది విద్యార్థులున్నారని సమావేశంలో అధికారులు సీఎం దృష్టికి తీసుకుని వచ్చారు. దాదాపు 4వేల హాస్టళ్ళకు స్వంత భవనాలు ఉన్నాయని తెలిపారు. నాడు-నేడు2వ దశకార్యక్రమంలో ఈహాస్టళ్ల రూపురేఖలు మార్చాలని సీఎం ఆదేశించారు.ఆహారంలో అన్నిరకాల పోషకాలు ఉండాలి.జగనన్న విద్యాకానుకను హాస్టల్ విద్యార్థులకు కూడా అందజేయాలి. కాబట్టిహాస్టళ్ళలో కూడా స్థితిగతులు పూర్తిగా మారాలి.తల్లిదండ్రులు మనల్ని నమ్మి వారిని హాస్టళ్లకు పంపిస్తున్నారన్నారు.వారి బాధ్యత మనదేనన్నారు.దీనిపై మనం ఏదిచెప్పినా తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. వీటన్నింటిపై పక్కాగా ప్రణాళికరూపొందించి త్వరగా ఆ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.

## కొత్తగా చింతూరు రెవెన్యూ డివిజన్

≫ లు ఉంటాయి. చింతూరు రెవెన్యూ మండలం ఏర్పాటు చేస్తూ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసారు. రాష్ట్రంలో ప్రకాశం జిల్లా అతి పెద్ద జిల్లాగా మారింది. ఏపీకి పరిపాలనా రాజధాని కాబోతున్న విశాఖ రాష్ట్రంలోనే అతి చిన్న జిల్లా అయ్యింది. చింతూరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసిన సిఎం జగన్‌కు ఆ ప్రాంత ప్రజలు,ప్రజాప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు.

## 3 రాజధానుల కోసం రోడ్‌మ్యాప్: మంత్రి బొత్స

≫ విశాఖలో లక్షలాదిమందితో జరిగిన గర్జన సభను విజయవంతం చేయడం ద్వారా మూడురాజధానులపై ప్రజాభిప్రాయం తేటతెల్లమయ్యిందన్నారు. మూడు రాజధానుల ఏర్పాటు తథ్యమని, విశాఖపట్నం పరిపాలనా రాజధాని అవుతుందని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటివరకు ఫేక్ రైతులతో అమరావతి పాదయాత్ర జరిగిందని చెప్పారు. సుమారు 600మంది రైతులకి కోర్టు అనుమతి ఇచ్చినప్పటికీ వారిలో కనీసం 60 మందికి కూడా గుర్తింపు కార్డులు లేవన్నారు. అది రైతుల ముసుగులో టిడిపి నాయకులు చేసిన పాదయాత్రగా పేర్కొన్నారు. అందుకే ఆ ఫేక్ పాదయాత్ర ఆగిపోయిందన్నారు.విశాఖ రాజధాని అయితే ఉత్తరాంధ్ర బాగుపడుతుందని, దీనికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి, కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయానికి వచ్చే నెలలో ప్రధానమంత్రి చేత శంకుస్థాపన చేయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి బొత్స వెల్లడించారు. మంత్రితో పాటు ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య కూడా ఉన్నారు.



దీపావళి సందర్భంగా రాష్ట్రపతి ముర్ముకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ప్రధాని మోదీ

## వారం - వర్జ్యం

26-10-2022 బుధవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
కార్తిక మాసం, శుక్ల పక్షం, కార్తి స్వాతి
పాడ్యమి మ.02-58; స్వాతి మ.02-34
వర్జ్యం ఉ.10-48 ల 01-09
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ఖర్చులధికం. సమన్వయంతో ప్రవర్తించండి. శుభ వార్తలు వింటారు.

**వృషభం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు.

**మిథునం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**కర్కాటకం:** ఊహించని వార్తలు వింటారు.బ్యాంకు రుణాలు మంజూరు.

**సింహం:** ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది. ఎదురు చూస్తున్న సమాచారం తెలుస్తుంది.

**కన్య:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. సంతానాభివృద్ధి సంతోషం కలిగిస్తుంది.

**తుల:** ప్రారంభించిన పనులు పూర్తవుతాయి. సోదరుల మధ్య ఐకమత్యం ఏర్పడుతుంది.

**వృశ్చికం:** విద్యా రంగంలో పని చేసేవారికి బాగుంటుంది. ఉత్సాహంగా గడుస్తుంది.

**ధనుస్సు:** మొండి బకాయిలు వసూలు. కుటుంబ వివాదాలు సమసిపోతాయి.

**మకరం:** చోర భయం పొంచి వుంది, విలువైన పత్రాల పట్ల జాగ్రత్తలు పాటించండి.

**కుంభం:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. ప్రయాణం లాభిస్తుంది.

**మీనం:** నూతన వస్త్రాభరణాలు కొనుగోలు. సోదరుల మధ్య ఐకమత్యం ఏర్పడుతుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:24/10/22

DAY - SINGAM SERIES Dr No:158
1st Prize Rs.100000/- 556699
2nd Prize Rs.7000/- 56867
3rd Prize Rs.3500/-
05053 22022 37521 46376 55953
76061 79447 93114 94387 98456
4th Prize Rs.200/-
0157 0269 0461 2817 5340 6615 8198
8496 8518 9944
5th Prize Rs.100/-
0160 4822 5647 5674 6110 7603 7890
8475 8851 9576
6th Prize Rs.50/-
0314 1292 3080 4491 6378 7658 9142
0350 1363 3131 4633 6442 7788 9250
0383 1381 3167 4680 6480 7798 9291
0598 1633 3426 4741 6569 7853 9314
0658 1638 3607 4836 6582 7909 9429
0766 1979 3611 4903 6736 7991 9526
0878 2180 3706 5240 6758 8076 9545
0880 2345 3773 5296 6833 8187 9561
0882 2380 3778 5487 7053 8570 9776
1128 2412 4055 5563 7134 8607 9825
1134 2582 4209 5622 7160 8695
1145 2733 4317 5869 7184 8728
1147 2774 4336 5940 7376 8941
1150 2780 4443 6166 7631 8950
1167 2895 4446 6244 7640 9000

DAY - KUIL SERIES Dr No:158
1st Prize Rs.100000/- 362337
2nd Prize Rs.7000/- 52858
3rd Prize Rs.3500/-
20043 22302 25461 35050 42654
49626 52972 85060 87258 92129
4th Prize Rs.200/-
1728 2229 5395 5422 5585 6004 6580
6843 7929 8976
5th Prize Rs.100/-
1699 1946 2436 3349 4727 5474 6437
7186 7350 8764
6th Prize Rs.50/-
0021 1779 3242 4616 5974 7973 9187
0039 2111 3277 4662 5982 8073 9262
0178 2217 3408 4858 6115 8265 9281
0444 2346 3491 5022 6312 8418 9406
0459 2401 3548 5043 6372 8536 9414
0581 2449 3600 5201 6460 8585 9442
0868 2501 3702 5240 6477 8638 9530
0889 2530 3750 5318 7045 8673 9563
0945 2582 3769 5418 7077 8810 9802
1235 2663 3950 5485 7079 8850 9963
1326 2672 4073 5521 7281 8911
1347 2740 4135 5537 7335 8915
1519 2791 4348 5715 7391 9093
1560 3006 4493 5878 7438 9123
1725 3164 4601 5954 7596 9183

### ROSA DEER ROYAL MONDAY
DrawDate on:24/10/22

DAY - ROSA SERIES Dr No:158
1st Prize Rs.100000/- 283885
2nd Prize Rs.7000/- 84511
3rd Prize Rs.3500/-
05229 07883 38592 49730 52741
61665 64644 78083 78380 90598
4th Prize Rs.200/-
0466 2257 2311 4294 5918 7640 8341
8710 8870 9003
5th Prize Rs.100/-
0401 0529 0701 1081 2048 2881 4790
4849 8542 9138
6th Prize Rs.50/-
0032 1072 3589 5325 6265 7318 9071
0103 1438 3750 5529 6376 7407 9106
0192 1445 3909 5557 6400 7461 9162
0275 1593 3932 5574 6549 7566 9428
0545 1699 4150 5628 6787 7794 9547
0561 1917 4198 5654 6808 7855 9599
0583 1961 4312 5708 6821 8050 9864
0632 2146 4319 5717 6825 8069 9866
0690 2183 4459 5861 6900 8074 9881
0743 2656 4495 5914 6934 8117 9959
0757 2863 4575 5993 7067 8120
0901 3133 4733 6045 7108 8234
0906 3149 4739 6055 7155 8251
0962 3200 4781 6148 7213 8638
1019 3209 4858 6263 7271 9021

DAY - DEER SERIES Dr No:158
1st Prize Rs.100000/- 722894
2nd Prize Rs.7000/- 11023
3rd Prize Rs.3500/-
25988 32093 36246 38467 38770
45195 47303 70952 78592 85559
4th Prize Rs.200/-
2247 2831 4957 5182 6506 7290 7680
7769 8652 8703
5th Prize Rs.100/-
0053 0217 0352 1588 3786 5228 7752
7799 9160 9571
6th Prize Rs.50/-
0029 1532 3628 4561 6402 8234 9092
0104 1618 3640 4926 6496 8374 9203
0192 1683 3653 5039 6712 8434 9341
0415 1762 3655 5269 6818 8444 9420
0552 1798 3710 5306 6949 8475 9472
0672 1964 3722 5558 6952 8546 9511
0739 2042 3756 5604 6995 8662 9541
0788 2244 3865 5856 7320 8706 9659
1011 2396 3933 6013 7330 8773 9774
1060 2649 3993 6118 7506 8782 9838
1131 2806 4009 6148 7553 8868
1142 3040 4023 6175 7565 8925
1253 3133 4067 6211 7812 9026
1260 3330 4193 6213 8037 9065
1286 3421 4345 6397 8073 9073

### SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:25/10/22

DAY - SINGAM SERIES Dr No:158
1st Prize Rs.100000/- 465823
2nd Prize Rs.7000/- 75761
3rd Prize Rs.3500/-
00196 05045 09365 36498 49188
65277 70546 75415 89191 95431
4th Prize Rs.200/-
1060 3351 3781 4043 4166 4623 4853
5752 8011 8648
5th Prize Rs.100/-
1884 2450 3920 4490 4610 5137 5506
5547 7413 8756
6th Prize Rs.50/-
0475 2219 3565 4529 6651 7836 9122
0614 2273 3575 4593 6696 7840 9269
0635 2367 3658 4977 6710 8027 9273
0835 2406 3663 5097 6810 8059 9354
0923 2483 3736 5157 6996 8111 9371
1049 2536 3815 5346 7037 8223 9472
1260 2575 3891 5371 7049 8325 9500
1296 2673 3906 5680 7080 8381 9576
1298 2918 4031 5818 7105 8481 9610
1385 3102 4057 6136 7161 8513 9772
1646 3217 4078 6293 7184 8586
1723 3229 4141 6296 7245 8608
1813 3285 4426 6333 7314 8780
2024 3482 4446 6373 7335 8990
2192 3525 4498 6523 7426 9101

DAY - KUIL SERIES Dr No:158
1st Prize Rs.100000/- 869352
2nd Prize Rs.7000/- 30179
3rd Prize Rs.3500/-
20340 43030 52694 63358 63424
75343 80315 81906 86411 93936
4th Prize Rs.200/-
0280 0659 0759 1326 1826 4625 4807
5155 9057 9414
5th Prize Rs.100/-
1759 2114 2705 2948 3686 4277 5794
8385 8933 9187
6th Prize Rs.50/-
0018 1278 2384 3815 4996 6627 9006
0195 1301 2538 3884 4997 6760 9027
0246 1359 2540 3944 5091 6866 9039
0322 1445 2826 3986 5218 6999 9093
0441 1570 2897 4027 5329 7063 9131
0524 1582 2929 4045 5501 7072 9497
0545 1658 3004 4139 5585 7335 9586
0546 1773 3066 4151 5763 7363 9695
0808 1796 3087 4168 5785 7953 9836
1039 1883 3172 4215 5906 8333 9995
1049 1941 3262 4300 5932 8441
1131 1965 3420 4595 5956 8533
1186 2207 3431 4608 5993 8804
1195 2345 3625 4682 6558 8866
1254 2376 3794 4881 6566 8952

### ROSA DEER SUPER TUESDAY
DrawDate on:25/10/22

DAY - ROSA SERIES Dr No:158
1st Prize Rs.100000/- 952861
2nd Prize Rs.7000/- 42457
3rd Prize Rs.3500/-
11058 17021 24118 26364 57657
61104 76548 81880 89506 97416
4th Prize Rs.200/-
1420 1889 5091 6126 6725 7504 8759
9362 9495 9548
5th Prize Rs.100/-
0994 1835 2220 2700 2742 2744 3170
4769 6239 8233
6th Prize Rs.50/-
0040 1230 2809 4596 5843 7760 8936
0050 1281 2828 4695 6004 7765 8977
0297 1298 3018 4898 6014 7962 9025
0408 1319 3290 4915 6385 8003 9277
0433 1489 3295 4945 6489 8049 9383
0446 2034 3506 4966 6617 8082 9507
0462 2142 3584 5144 6935 8109 9534
0727 2327 3670 5174 6983 8249 9610
0730 2401 3747 5238 7007 8380 9800
0746 2426 3786 5297 7271 8384 9975
0773 2487 3806 5310 7438 8504
0908 2503 4003 5329 7543 8592
1103 2590 4105 5335 7560 8707
1164 2619 4150 5776 7649 8829
1223 2623 4224 5809 7660 8847

DAY - DEER SERIES Dr No:158
1st Prize Rs.100000/- 389167
2nd Prize Rs.7000/- 94110
3rd Prize Rs.3500/-
03008 12512 17682 25910 32133
32152 47488 53986 70848 90410
4th Prize Rs.200/-
0236 1208 1583 2477 3110 3634 4136
4695 9220 9236
5th Prize Rs.100/-
0647 1566 2087 3146 3821 4068 4979
7307 9383 9930
6th Prize Rs.50/-
0035 1627 3379 4365 5552 6731 8887
0036 1840 3452 4368 5567 6920 8906
0085 1842 3455 4405 5590 7190 8970
0378 1883 3523 4438 5701 7347 9211
0424 1949 3550 4618 5818 7385 9249
0501 1989 3630 4896 5870 7394 9541
0583 2084 3686 4933 6004 7465 9707
0627 2092 3737 5067 6052 7554 9850
0713 2179 3818 5082 6083 7592 9882
0736 2425 3867 5096 6289 7811 9907
0771 2794 3966 5298 6303 7833
0914 2817 4122 5319 6326 7952
1016 3096 4211 5419 6403 8085
1385 3106 4217 5451 6649 8263
1394 3113 4250 5526 6723 8545

### THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:24/10/22

DAY - THANGAM SERIES Dr No:158
1st Prize Rs.100000/- 855476
2nd Prize Rs.7000/- 05766
3rd Prize Rs.3500/-
34362 35160 41827 49210 66723
74080 86652 89229 93784 98681
4th Prize Rs.200/-
0463 0819 1481 1953 4254 4291 4863
5936 7079 8435
5th Prize Rs.100/-
3061 3267 4975 5600 6904 7171 7412
8016 9239 9847
6th Prize Rs.50/-
0254 1695 3253 5251 6843 7940 9019
0258 1737 3270 5317 6888 8170 9106
0338 1743 3375 5432 6928 8183 9357
0695 2115 3907 5446 7227 8184 9464
0975 2178 3949 5458 7238 8185 9476
1078 2282 4027 5486 7267 8294 9496
1153 2365 4071 5858 7319 8325 9604
1225 2649 4232 5873 7330 8334 9823
1260 2705 4308 5931 7348 8403 9831
1275 2789 4470 5981 7408 8427 9871
1539 2901 4526 6177 7495 8468
1590 2928 4622 6241 7592 8530
1596 3083 4992 6749 7605 8601
1668 3160 5083 6756 7617 8668
1682 3247 5202 6765 7695 8805

DAY - VAIRAM SERIES Dr No:17
1st Prize Rs.50000/- 493658
2nd Prize Rs.7000/- 26973
3rd Prize Rs.3500/-
03441 15317 15871 27333 52707
67264 72025 75679 91954 99040
4th Prize Rs.200/-
1738 2321 2677 6223 6695 7360 7862
8530 8611 9990
5th Prize Rs.100/-
0159 0818 1174 2609 4721 5487 5509
6898 8543 9849
6th Prize Rs.50/-
0041 1591 3308 4723 5818 7419 8776
0231 1872 3422 4966 5915 7433 8860
0244 2212 3429 4979 5976 7474 9158
0276 2395 3460 5002 5987 7691 9297
0335 2413 3574 5080 6330 7730 9350
0491 2636 3580 5096 6370 7838 9513
0539 2805 3798 5157 6463 7898 9576
0603 2876 4033 5251 6527 7906 9632
0612 2900 4387 5275 6648 8034 9799
0620 2932 4429 5381 6668 8103 9978
0756 2950 4526 5444 6751 8260
0763 3048 4539 5573 6799 8292
1197 3118 4572 5610 6863 8346
1245 3119 4600 5622 7369 8446
1555 3227 4706 5633 7399 8642

### NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:24/10/22

DAY - NALLANERAM SERIES Dr No:158
1st Prize Rs.50000/- 312116
2nd Prize Rs.7000/- 66977
3rd Prize Rs.3500/-
10880 16469 34495 36868 48274
58577 66269 68932 79431 89598
4th Prize Rs.200/-
0679 2089 3062 3434 3914 4010 6617
7587 8529 9227
5th Prize Rs.100/-
0099 0856 3590 4438 5406 5790 7338
7551 8924 9196
6th Prize Rs.50/-
0012 1437 2819 4407 6037 7170 8745
0021 1540 2829 4452 6187 7329 8898
0225 1585 3064 4512 6246 7395 9039
0364 1617 3365 4566 6328 7496 9113
0395 1720 3463 4624 6352 7647 9413
0537 1763 3498 5255 6367 7743 9453
0560 1799 3544 5346 6368 7974 9553
0570 1873 3674 5414 6370 8186 9585
0715 1897 3678 5531 6453 8228 9647
1069 2028 3769 5717 6522 8235 9715
1113 2269 3776 5750 6758 8337
1135 2335 3905 5783 6776 8487
1143 2408 3994 5801 6878 8515
1346 2690 4061 5982 7005 8579
1384 2719 4279 6007 7120 8684

DAY - MANI SERIES Dr No:17
1st Prize Rs.50000/- 548827
2nd Prize Rs.7000/- 73526
3rd Prize Rs.3500/-
24505 26507 41338 52251 67246
69463 71751 72120 73615 94290
4th Prize Rs.200/-
0976 1101 1958 4967 5368 6247 7118
8490 9375 9391
5th Prize Rs.100/-
1628 3071 3081 5327 6173 7258 7486
8239 8763 9571
6th Prize Rs.50/-
0165 1459 2806 4127 5516 6793 8473
0317 1468 2838 4340 5582 6800 8856
0361 1663 2932 4424 5598 6834 8871
0416 1687 3095 4477 5759 7041 9267
0551 1850 3292 4540 5918 7108 9412
0717 1867 3393 4584 5957 7234 9415
0749 2108 3444 4669 6240 7248 9422
0883 2283 3514 4810 6241 7313 9899
0935 2420 3518 4973 6246 7567 9909
1020 2481 3519 5069 6412 7749 9935
1065 2492 3550 5127 6509 7966
1082 2671 3723 5222 6544 8086
1281 2672 3744 5323 6612 8281
1313 2718 3973 5448 6642 8285
1340 2724 4014 5483 6709 8436

### THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:25/10/22

DAY - THANGAM SERIES Dr No:158
1st Prize Rs.100000/- 832349
2nd Prize Rs.7000/- 31173
3rd Prize Rs.3500/-
00835 07991 40420 51950 55660
61546 76959 81503 85659 91404
4th Prize Rs.200/-
2340 2851 3858 4018 4110 4799 4982
8228 9603 9867
5th Prize Rs.100/-
0454 2508 3192 3270 3512 4735 5533
5637 5691 5854
6th Prize Rs.50/-
0079 1844 2888 3794 5632 6681 8618
0130 1864 2929 3804 5650 6986 8646
0444 1972 3033 3955 5789 7068 8931
0530 2074 3035 3987 5801 7139 9112
0565 2222 3060 4386 6055 7319 9311
0656 2386 3092 4438 6129 7633 9428
0684 2484 3102 4556 6174 7718 9666
0764 2605 3111 4565 6353 7722 9680
0810 2629 3169 4593 6408 7723 9792
0968 2679 3224 4633 6463 7779 9830
0977 2806 3361 4643 6482 7813
1026 2807 3367 4916 6504 7926
1140 2817 3472 5045 6517 8002
1382 2834 3641 5279 6582 8170
1517 2842 3781 5516 6637 8501

DAY - VAIRAM SERIES Dr No:17
1st Prize Rs.50000/- 693724
2nd Prize Rs.7000/- 17588
3rd Prize Rs.3500/-
03899 09218 13600 39367 55877
60529 62326 66039 83319 93466
4th Prize Rs.200/-
1437 2092 2838 4030 4038 4571 6611
8103 8317 8777
5th Prize Rs.100/-
0500 0574 1404 4149 4855 5418 6285
6575 6944 8354
6th Prize Rs.50/-
0090 2547 3356 4580 6079 7484 8318
0120 2560 3382 4766 6121 7563 8525
0353 2572 3413 4879 6289 7611 8575
0457 2598 3463 5060 6358 7765 8998
0467 2611 3615 5216 6521 7808 9438
0677 2767 3649 5261 6612 7922 9475
1239 2784 3758 5273 6786 7923 9678
1358 2828 3968 5364 6851 7976 9770
1371 2951 3996 5592 6939 8015 9801
1520 2966 4009 5605 6971 8090 9869
1582 2993 4169 5675 6993 8126
1588 3064 4184 5722 7021 8160
1765 3098 4324 5794 7221 8168
2244 3142 4510 5958 7325 8176
2365 3229 4512 6012 7388 8209

### NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:25/10/22

DAY - NALLANERAM SERIES Dr No:158
1st Prize Rs.50000/- 243105
2nd Prize Rs.7000/- 96002
3rd Prize Rs.3500/-
02312 15800 22941 50372 51277
63389 64396 64484 74254 97177
4th Prize Rs.200/-
0181 1612 1645 3577 4769 5032 5621
7347 7392 9133
5th Prize Rs.100/-
2188 3567 5173 5629 5866 6300 6447
7148 8497 9430
6th Prize Rs.50/-
0001 1419 3153 4624 5587 7174 8946
0171 1452 3185 4710 5807 7529 9059
0313 1520 3229 4834 5893 8033 9079
0326 1521 3281 4915 6041 8056 9243
0383 1589 3335 4917 6086 8086 9459
0464 1687 3348 4935 6116 8096 9483
0612 1895 3570 5091 6129 8200 9516
0626 1989 3585 5101 6206 8419 9759
0748 2078 3766 5108 6266 8491 9781
1015 2092 3960 5131 6343 8641 9854
1075 2653 3990 5284 6508 8710
1118 2801 4091 5465 6659 8747
1127 2878 4134 5466 6909 8798
1272 2916 4236 5469 7063 8809
1309 3082 4266 5471 7076 8895

DAY - MANI SERIES Dr No:17
1st Prize Rs.50000/- 497409
2nd Prize Rs.7000/- 76582
3rd Prize Rs.3500/-
18126 20683 25730 28961 52970
56056 72726 83220 89331 95415
4th Prize Rs.200/-
0904 2379 3637 4508 4831 6248 6746
6862 7016 9636
5th Prize Rs.100/-
0970 0975 2080 2553 4449 5452 5491
6253 6676 8666
6th Prize Rs.50/-
0105 2115 3411 4974 5956 7579 8902
0198 2328 3486 4975 6164 7582 8906
0287 2337 3518 4995 6241 7696 9021
0311 2339 3741 5043 6350 7731 9103
0319 2571 3877 5122 6438 7743 9381
0552 2622 4023 5127 6499 7889 9556
0647 2624 4040 5302 6621 7892 9583
0822 2678 4083 5423 6663 7930 9916
0879 2772 4372 5442 6735 8051 9922
1005 2776 4504 5520 6817 8113 9981
1245 2782 4647 5560 6896 8134
1531 2883 4694 5841 7186 8374
1647 2922 4716 5862 7231 8414
1810 3173 4777 5880 7406 8538
1811 3212 4964 5915 7565 8734

### KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:24/10/22

DAY - KUMARAN SERIES Dr No:158
1st Prize Rs.50000/- 134527
2nd Prize Rs.7000/- 26335
3rd Prize Rs.3500/-
07313 36846 39668 52730 53521
76686 86438 87427 88480 98735
4th Prize Rs.200/-
0055 0398 1445 4829 4917 5744 6521
6762 7682 8921
5th Prize Rs.100/-
2753 4554 4856 4991 6384 7133 8295
8428 9210 9550
6th Prize Rs.50/-
0117 2045 3629 5217 5921 7577 9042
0177 2264 3635 5242 6134 7631 9124
0300 2419 3686 5258 6142 7636 9222
0355 2479 3723 5394 6155 7679 9233
0410 2777 3994 5418 6315 7688 9251
0465 2846 4100 5597 6983 7838 9487
0756 2892 4286 5610 7086 7894 9677
0951 2897 4510 5628 7198 7929 9742
0971 2922 4544 5639 7224 8003 9788
1086 2961 4740 5671 7270 8129 9991
1250 3174 4754 5687 7294 8132
1315 3208 4866 5708 7296 8321
1555 3301 4980 5782 7312 8437
2026 3309 5100 5911 7364 8572
2040 3424 5173 5917 7562 8831

DAY - VISHNU SERIES Dr No:158
1st Prize Rs.50000/- 963675
2nd Prize Rs.7000/- 45722
3rd Prize Rs.3500/-
00703 15849 32852 33566 54839
56157 57616 76993 84364 99424
4th Prize Rs.200/-
0437 0895 1112 1155 3362 4161 5690
6197 9031 9938
5th Prize Rs.100/-
1254 1466 1665 1699 3873 4705 4775
5001 5505 7290
6th Prize Rs.50/-
0062 1569 3393 5198 6665 7681 8892
0069 1730 3739 5204 6715 7685 9116
0190 2029 3756 5330 6770 7698 9140
0221 2128 4012 5374 6859 7810 9160
0323 2215 4039 5448 6893 7915 9216
0403 2259 4060 5494 6898 7983 9306
0414 2321 4221 5539 6943 8322 9345
0496 2471 4227 5723 6997 8575 9477
0628 2743 4234 5985 7121 8616 9517
0643 3037 4280 5997 7137 8663 9859
0977 3045 4665 6112 7194 8720
1037 3082 4741 6192 7214 8721
1328 3110 4884 6257 7233 8745
1397 3123 5116 6402 7499 8823
1452 3235 5156 6430 7640 8838

### SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:24/10/22

DAY - SWARNALAXMI SERIES Dr No:158
1st Prize Rs.50000/- 863120
2nd Prize Rs.7000/- 96627
3rd Prize Rs.3500/-
17369 17929 28735 39740 41506
52312 63827 74404 85121 85926
4th Prize Rs.200/-
0145 0768 1250 2270 5289 6684 7498
7995 8561 9929
5th Prize Rs.100/-
0495 1446 4560 4690 5612 6138 6350
6810 7728 8596
6th Prize Rs.50/-
0224 1355 2564 4637 6506 7695 9013
0227 1367 2691 4700 6601 7710 9057
0280 1372 2810 4784 6728 7774 9333
0497 1442 3055 4802 6784 7793 9551
0711 1519 3138 4901 6811 7863 9554
0795 1642 3170 5082 6820 7865 9558
0839 1846 3194 5094 6852 8163 9677
0891 1873 3285 5118 6858 8280 9714
0965 1894 3569 5151 6998 8404 9879
1015 1971 3586 5658 7159 8425 9978
1040 2113 3912 5839 7199 8463
1045 2213 3931 6177 7530 8511
1127 2326 3991 6194 7592 8589
1283 2359 4262 6220 7611 8628
1312 2517 4540 6326 7664 8804

DAY - LION SERIES Dr No:17
1st Prize Rs.50000/- 638227
2nd Prize Rs.7000/- 51927
3rd Prize Rs.3500/-
16185 27521 38358 49348 51267
62969 73540 73808 84575 95586
4th Prize Rs.200/-
0530 0766 2370 2402 4596 4809 5807
7358 8997 9905
5th Prize Rs.100/-
0841 1482 2548 3541 5462 5683 6854
7285 7854 9563
6th Prize Rs.50/-
0018 1943 3418 4303 5909 8146 8816
0049 1977 3457 4413 6066 8167 8924
0070 2016 3459 4607 6097 8324 9069
0236 2217 3497 4651 6114 8408 9166
0291 2563 3732 4849 6478 8473 9294
0452 2698 3788 5260 6494 8476 9342
0552 2847 3916 5285 6551 8481 9519
1179 2871 3947 5405 6602 8499 9533
1231 3014 3960 5503 6757 8501 9664
1242 3025 3997 5642 6794 8546 9949
1295 3152 4030 5686 6941 8548
1554 3233 4102 5778 7211 8557
1584 3242 4153 5785 7249 8604
1621 3269 4245 5818 7511 8628
1669 3393 4279 5844 7681 8746

### KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:25/10/22

DAY - KUMARAN SERIES Dr No:158
1st Prize Rs.50000/- 823426
2nd Prize Rs.7000/- 36915
3rd Prize Rs.3500/-
09456 09936 12930 19038 20042
28258 37513 44713 64341 86644
4th Prize Rs.200/-
0630 0917 2729 2858 2916 5594 6792
7669 9266 9841
5th Prize Rs.100/-
1548 1939 2276 3087 3100 4031 5349
6538 7362 8527
6th Prize Rs.50/-
0049 1838 3016 4252 5078 7024 8784
0103 2021 3047 4282 5114 7136 8796
0149 2122 3138 4297 5383 7313 8807
0214 2247 3286 4314 5441 7383 8858
0341 2265 3338 4340 5484 7416 9071
0558 2482 3369 4379 5523 7617 9288
0566 2518 3427 4439 5561 7632 9295
1023 2532 3463 4462 5593 7755 9321
1056 2700 3630 4552 5735 7803 9353
1161 2830 3722 4655 5908 8125 9384
1281 2838 3805 4743 6008 8230
1342 2922 3873 4786 6265 8291
1343 2978 3901 4894 6491 8474
1522 2996 4068 5007 6862 8514
1612 3009 4078 5019 6909 8754

DAY - VISHNU SERIES Dr No:158
1st Prize Rs.50000/- 556154
2nd Prize Rs.7000/- 43247
3rd Prize Rs.3500/-
03713 21822 29791 29955 35218
35831 51528 60845 69812 99181
4th Prize Rs.200/-
0551 1980 2454 2623 2837 3367 3657
6097 7690 8663
5th Prize Rs.100/-
0175 0607 1961 2762 3438 3722 4086
4469 6505 9358
6th Prize Rs.50/-
0149 0789 2690 4293 5440 7120 9036
0192 1005 2793 4373 5633 7278 9174
0218 1406 2946 4457 5648 7462 9271
0221 1440 3269 4781 5703 7531 9373
0239 1486 3395 4856 5857 7541 9375
0311 1499 3422 4944 6123 7542 9455
0424 1503 3434 5004 6157 7646 9512
0445 1636 3476 5177 6284 7670 9603
0534 1719 3585 5184 6485 7821 9921
0544 1729 3729 5215 6506 8104 9935
0624 1767 3782 5274 6508 8303
0668 1939 3998 5276 6598 8403
0730 2052 4003 5280 6616 8420
0760 2193 4193 5387 6714 8749
0780 2370 4205 5408 6730 8866

### SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:25/10/22

SWARNALAXMI SERIES Dr No:158
1st Prize Rs.50000/- 475247
2nd Prize Rs.7000/- 97374
3rd Prize Rs.3500/-
18841 29130 29860 31226 42345
53440 64508 75612 86708 97854
4th Prize Rs.200/-
0706 1146 2217 2769 2772 3672 5907
6805 6887 8821
5th Prize Rs.100/-
0545 0978 1263 3182 4597 6075 7222
7259 7425 8008
6th Prize Rs.50/-
0116 1243 3346 4534 5871 7325 9111
0215 1514 3347 4614 5911 7468 9162
0275 1595 3451 4729 6008 7585 9203
0592 1861 3486 4837 6284 7658 9308
0634 1965 3773 4902 6287 7873 9331
0785 2059 3870 4913 6366 7933 9389
0818 2262 3966 5022 6383 7947 9568
0877 2274 4055 5342 6482 7984 9614
1013 2302 4108 5488 6621 8040 9871
1045 2331 4170 5585 6651 8050 9921
1076 2462 4284 5632 6847 8307
1111 2638 4415 5720 6855 8342
1134 2916 4420 5755 6953 8413
1194 3206 4452 5803 7082 8609
1195 3261 4510 5851 7279 8918


DAY - LION SERIES Dr No:17
1st Prize Rs.50000/- 139538
2nd Prize Rs.7000/- 74696
3rd Prize Rs.3500/-
17641 28388 28720 39162 41509
52643 63342 74248 85273 96401
4th Prize Rs.200/-
2162 3010 4900 5471 5601 5726 6013
6176 6744 8171
5th Prize Rs.100/-
0263 0269 0780 3235 4339 5930 7334
7816 7823 8132
6th Prize Rs.50/-
0124 1201 2802 4738 5972 7211 8613
0145 1293 2907 4751 6041 7241 8826
0152 1304 2965 4827 6170 7284 9192
0193 1324 3125 4925 6241 7421 9223
0209 1325 3420 5266 6304 7448 9407
0247 1346 3425 5346 6309 7572 9450
0402 1379 3502 5567 6310 8045 9529
0414 1423 3637 5656 6335 8079 9584
0561 1707 3727 5676 6342 8195 9791
0600 2099 3731 5729 6549 8347 9806
0641 2169 3826 5779 6595 8349
1107 2239 4164 5809 6708 8438
1120 2303 4461 5877 6757 8504
1163 2659 4499 5889 7003 8552
1175 2680 4671 5966 7112 8590

# దమ్ము, ధైర్యంలేని సిఎం జగన్: సోమిరెడ్డి



మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

**నెల్లూరు అక్టోబరు 25, ప్రభాతవార్త-ప్రైవేటం:** జగన్‌కి దమ్ము, ధైర్యం లేదని అందుకు నిదర్శనం ఈనెల 27న జరగనున్న థర్మల్ పవర్ ప్లాంటు ప్రారంభానికి వస్తున్న తరుణంలో ఆయా ప్రాంతాల్లో బ్యారికేడ్లు, ఇనుపకంచెలు, రోప్ పార్టీలు, బుల్లెట్ ప్రూఫ్ వాహనాలను ఏర్పాటు చేయడమేనని అందుకు ప్రధాన కారణం జగన్ కొనసాగిస్తున్న నిరంకుశత్వ పాలనేనని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం ప్రజాస్వామ్య దేశమని, ఆందులో ఒక రాష్ట్రం అయిన ఆంధ్రప్రదేశ్‌లో సగటు మనిషి తన నిరసనను తెలిపే హక్కును జగన్ హరించివేస్తున్నాడని మండిపడ్డారు. నేలటూరులోని శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్ కోసం రైతులు భూములు త్యాగం చేశారన్నారు. నిర్వాసితులకు ఇప్పటి వరకు ఉద్యోగాలు ఇవ్వలేదని, కాలుష్య ప్రభావిత గ్రామాల తరలింపు జరగలేదని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు టీడీపీ హయాంలో దాదాపు 90శాతం పూర్తి అయిందని, మిగిలిన 10శాతం పనులు పూర్తి చేయడానికి వైకాపాకి మూడున్నరేళ్ళు పట్టిందని ఆరోపించారు. నిర్మాణం పూర్తయిన మూడో యూనిట్‌ను అదానికి అంటకట్టడం చేయడం దారుణమన్నారు. దేశంలోనే తొలిసారిగా కమిషన్ అయిన సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ స్టేషన్ అన్నారు. నూరు శాతం విజయవంతంగా నడిచిన ప్లాంటును అదానికి అప్పచెప్పెందుకు 6నెలల క్రితం ఈ జిల్లా మంత్రి అనుచరులు ఆ ప్లాంటును బూడిదతో నింపేసి ఉత్పత్తి నిలిపివేసేలా చేశారని, అలా చేసే ప్రమాదమని ఇంజనీర్లు హెచ్చరించినా ఖాతరు చేయలేదన్నారు. అదంతా కుట్రలో భాగంగానే చేశారన్నారు. ఏపీ ఈఆర్సీ యూనిట్‌కు 70పైసలు మిగిలినప్పటికీ ఉత్పత్తి సామర్థ్యం తగ్గించడంతో మొత్తం యూనిట్లకు రూ.1.70 ఫిక్స్‌డ్ చార్జీలు పడుతున్నాయని సోమిరెడ్డి వెల్లడించారు. పాత టెక్నాలజీతో నడిచే విజయవాడ వీటీపీఎస్, కడప జిల్లా ముద్దనూరులోని ఆర్టీపీపీ ప్రభుత్వమే నిర్వహిస్తూ అన్ని వసతులు, అత్యాధునిక టెక్నాలజీ కలిగిన నేలటూరు ప్లాంటును ప్రైవేటు పరం చేయడం దుర్మార్గమన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక ముదురు కాలువలకు కూడా పోటీకి వచ్చే ధైర్యం కాంట్రాక్టు లేకుండా పోయిందని వివరించారు. ఇప్పటికే పోర్టును అదానికి అప్పచెప్పినారని, ఇప్పుడు థర్మల్ ప్లాంటును త్వరలోనే స్మార్ట్ మీటర్లను కూడా ఆయనకు అప్పగించబోతున్నారనే అనుమానాన్ని చంద్రమోహన్‌రెడ్డి వ్యక్తం చేశారు. వైసీపీ తప్ప మిగితా అన్ని పార్టీలు ప్రైవేటు పరం చేయకూడదని చెపుతున్నా ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా చేయడంసరికాదన్నారు. రాష్ట్రం వైసీపీ ప్రైవేటు లిమిటెడ్‌గా మారిపోయిందని ఆయన ధ్వజమెత్తారు. సీఎం బంధువులు, మిత్రులు హోల్‌సేల్ వ్యాపారంలో తరిస్తుంటే మంత్రులు, ఎమ్మెల్యేలు రిటైల్ వ్యాపారం చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. పవర్ ప్రాజెక్టు విషయంలో ప్రజలందరూ వచ్చే ఎన్నికల్లో జగన్‌కి బుద్ధి చెపుతారన్నారు. 278 రోజులుగా ఉద్యోగులు, కార్మికులు పోరాటం చేస్తుంటే నీడ కోసం షామియానా వేసుకోవడానికి పోలీసులు అనుమతించకపోవడం హేయమైన చర్యన్నారు. సీఎం వస్తున్నాడని గ్రామాల చుట్టూ వేలాదిమంది పోలీసులను మోహరింప చేయడం ఇంతకంటే రాక్షసపాలన మరోటి లేదన్నారు. ఎన్నికలకు ముందు నోటికొచ్చిన అబద్ధాలు చెప్పి పాదయాత్రలు చేసిన జగన్ ప్రజల్లోకి ధైర్యంగా వచ్చే దమ్ము లేకుండా పోయిందన్నారు. నిరంకుశ పాలనపై ప్రజలు తిరగబడతారనే భయంతోనే బ్యారికేడ్లు, ఇనుపకంచెలు, రోప్ పార్టీలు, బుల్లెట్ ప్రూఫ్ వాహనాలతో జగన్ పర్యటిస్తున్నాడంటే ఇంత కన్నా సిగ్గుచేటు ఏమైనా ఉందాని సోమిరెడ్డి హేళన చేశారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి.సురేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు షేక్.అమృల్లాలు పాల్గొన్నారు.


సముద్రపు కోతకుగురవుతున్న ప్రాంతాన్ని పరిశీలిస్తున్న చీఫ్‌విప్ ప్రసాదరాజు

## సముద్రపు కోతకు నిర్మలమ్మ కృషితో అడ్డుకట్ట: ప్రసాదరాజు


**నరసాపురం- ప్రభాతవార్త :** తీరగ్రామాలను మింగేస్తున్న బంగాళాఖాతం కోతకు అడ్డుకట్ట వేయడానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కృషి చేస్తున్నారని ఒక ప్రైవేటు కంపెనీ ద్వారా పెదమైనవానిలంక గ్రామానికి సముద్రపు ఒడ్డున గ్రాయిన్స్ నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నట్లు రాష్ట్రప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు తెలిపారు. ఆమె పర్యటన 27వ తేదీన మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు గ్రామంలో ఉంటారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. నెట్వర్క్ భివృద్ధికి సంబంధించి జిల్లాస్థాయిలో సిగ్నల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్‌ను పెదమైనవానిలంక గ్రామంలో ప్రారంభిస్తున్నట్టులన తెలిపారు. రూ.2 కోట్లతో నిర్మించిన డిజిటల్ భవనాన్ని ఆమె ప్రారంభిస్తారు. రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనం రూ.22 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం మంచినీటి ఓహెచ్ఆర్ పనులు పూర్తయినందున వాటిని ప్రారంభిస్తారు. సీతారామన్ కేంద్ర మంత్రి అవ్వగానే ఈ ప్రాంతంతో గల అనుబంధంతో పెదమైనవానిలంక గ్రామాన్ని దత్తత తీసుకున్నారు. అప్పటి నుండి ఆమె రక్షణమంత్రిగా ఆ తరువాత ఆర్థికమంత్రిగా ఈ గ్రామానికి పలు అభివృద్ధి పనులను మంజూరుచేసారు. అవి పూర్తికావడంతో ప్రారంభోత్సవాలు జరుపుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నరసాపురం నుండి పెదమైనవానిలంక బీచ్ వరకు రూ.20 కోట్లతో పటిష్టమైన రోడ్లు నిర్మించినున్నట్లు దానికి ఆమె భూమిపూజ చేస్తారు. నిర్మలా సీతారామన్ పర్యటనను బహిరంగ సభను జయప్రదం చేయాలని ప్రసాదరాజు కోరారు. కార్యక్రమంలో ఆయన వెంట బర్రె శంకర్, జెడ్పీటీసీ బొక్కా రాధాకృష్ణ, పేరూల రామ్మోహన్, పి.ఎం.లంకగ్రామ సర్పంచ్,ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు.



## పాక్షిక సూర్యగ్రహణం ఆదిత్యాలయం మూసివేత

**అరసవిల్లి, అక్టోబరు 25 ప్రభాతవార్త:** ఆరోగ్య ప్రధాత ప్రత్యక్ష దైవం అరసవిల్లి శ్రీసూర్యనారాయణస్వామి ఆలయాన్ని పాక్షిక సూర్య గ్రహణం సందర్భంగా మూసి వేశారు. మంగళవారం సాయంత్రం పాక్షిక సూర్యగ్రహణం ఏర్పడుతున్నందున మంగళవారం ఉదయం ఆదిత్యునికి నిత్యార్చన, నివేదన అనంతరం తొమ్మిది గంటలకు ఆదిత్యాలయాన్ని మూసి వేశామని ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ తెలిపారు. గ్రహణానంతరం సంప్రోక్షణ, అభిషేకం, నిత్యార్చన, పూజాధికాలు ముగిసిన తర్వాత అనగా మరుచటి రోజు బుధవారం ఉదయం 6.30 గంటలకు ఆలయాన్ని తెరిచి ఉంచి భక్తులకు స్వామి వారి సర్వదర్శనానికి అనుమతిస్తున్నామని ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ ఆదిత్యాలయ ఇఓ వి.హరి, సూర్యప్రకాష్‌లు తెలిపారు.

## నేటి నుంచి రైళ్ల వేగ నిర్ధారణ పరీక్షలు



**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 25 ప్రభాతవార్త:** జర్మనీదశపు అత్యాధునిక యాంత్రిక, సాంకేతిక పరిజ్ఞానంతో రైల్వే శాఖ రూపొందించిన ఎల్‌హెచ్‌బి బోగీలతోఏర్పాటు చేసిన ప్రత్యేక రైళ్లతో తెలుగు రాష్ట్రాలలోని వివిధ మార్గాలలో దక్షిణ మధ్యా రైల్వే వేగ నిర్ధారణ పరీక్షలను నిర్వహిస్తోంది. రైల్వే జోన్ పరిధిలోని సికింద్రాబాద్, విజయవాడ, గుంతకలుల డివిజన్లలో ఇప్పటికే గంటకు 130 కిలో మీటర్ల వేగంతో రైళ్లను ప్రతిష్టాత్మకంగా నడుపుతున్న విషయం విధితమే. సికింద్రాబాద్ డివిజన్ పరిధిలో, సికింద్రాబాద్-బల్హార్షా-విజయవాడ, విజయవాడ డివిజన్‌పరిధిలో విజయవాడ- గూడూరు, విజయవాడ-సికింద్రాబాద్‌లమధ్య 130 కిలోమీటర్ల వేగ నిర్ధారణ పరీక్షలను విజయవంతంగా నిర్వహించారు. కాగా ఈనెల 26న సికింద్రాబాద్- గుంతకల్లు, 27న గుంతకల్లు- రేణిగుంట, 28న రేణిగుంట-గుంతకల్లు, 29న గుంతకల్లు-సికింద్రాబాద్‌లమధ్య ఇప్పటికే నిర్ణయించిన షెడ్యూల్ మేరకు, ఆయా నిర్ణీతవేళల్లో రైలుకమ్మీల, వెంతనల పటిష్టత, విద్యుద్దీకరణ సామర్థ్యాలను పరీక్షించి రాబోయే రోజుల్లో పెరగనున్న రైళ్లకు అనుగుణంగా ఈ మార్గాలలో ఎల్‌హెచ్‌బిబోగీలతో తిరిగే సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లతోపాటు, ముఖ్యమైన మరికొన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లను గంటకు 130 కిలోమీటర్ల వేగంతో నడుపుతున్నామన్నారు.

### సీమ మీదుగా అహ్మదాబాద్-తిరుచిరాపల్లి మధ్య ప్రత్యేక రైళ్లు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాయలసీమ జిల్లాల మీదుగా, ప్రముఖ వాణిజ్య , వ్యాపార నగరాలైన అహ్మదాబాద్-అహ్మదాబాద్‌ల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. అహ్మదాబాద్ నుంచి తిరుచిరాపల్లి వెళ్లే నెంబర్ 09419 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 27 నుంచి నవంబర్ 03, 10, 17, 24 తేదీల్లో గురువారం ఉదయం 9:30 గుంటలకు అహ్మదాబాద్ నుంచి బయలుదేరి, శనివారాల్లో తెల్లవారు జామున 3:45 గంటలకు తిరుచిరాపల్లి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుచిరాపల్లి నుంచి అహ్మదాబాద్ వెళ్లే నెంబర్ 09420 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు ఈ నెల 30, నవంబర్ 06, 13, 20, 27 తేదీల్లో ప్రతి ఆదివారం తెల్లవారు జామున 5:45 గంటలకు తిరుచిరాపల్లి నుంచి బయల్దేరి, సోమవారం రాత్రి 9:15 గటలకు అహ్మదాబాద్ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లుబరోడా, సూరత్, వాపి, వసాయిరోడ్, కళ్యాణ్, పూణే, షోలాపూర్, గుల్బర్గా, వాడీ, రాయచూరు, మంత్రాలయం, గుంతకల్లు, తాడిపత్రి, కడప, రేణిగుంట, ఆర్కోణం,పెరంబూరు, చెన్నై ఎగ్మోర్, తాంబరం,చెంగల్పట్టు,విల్లుపురం, కడలూరు, చిదంబరం,సర్గజీ,మైలాదుత్రాయి, కుంభకోణం, పాపనాశనం, తంజావూరురైల్వేస్టేషన్లలో నిలుస్తాయి.

## రూరల్ పోలీసులపై లొద్దపుట్టి గ్రామస్తుల దాడి

**ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా), అక్టోబరు 25 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధి లొద్దపుట్టి గ్రామంలో పోలీసులపై దాడి చేసిన సంఘటన చోటు చేసుకుంది. దీపావళి రోజు ఈ సంఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరం.వివరాల్లోకి వెళితే లొద్దపుట్టి గ్రామం నీలాద్రిపేటకు చెందిన దుర్గాశి పుష్ప అనే ఆమె ఇంటి పక్కన జగన్నాధపురం గ్రామస్తులు పాత గొడవలు నేపథ్యంలో ఘర్షణకు దిగారు. ఈ విషయమై రూరల్‌పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. పుష్ప కుమార్తె గర్భవతి కావడంతో ఆమెపై దాడి చేసి గాయపర్చిన ఎందుకు నిలువరించలేకపోయారని వీధికి చెందిన పెద్దలు మేరుగు నవీన్, కారంగి బాలరాజులపై గ్రామస్తులు సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి గైర్హాజరు కావడంతో పాటు ఆలస్యంగా రావడంతో గ్రామపెద్దలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో అక్కడి ఘర్షణ వాతావరణం చెలరేగడంతో రూరల్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. రూరల్ ఎస్సై కె.రామకృష్ణ, హెచ్‌సి బి.రామారావు సంఘటనా స్థలానికి వెళ్లారు. ఇదే సమయంలో హెచ్‌సి రామారావు గ్రామస్తుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడంతో ఒక్కసారిగా గ్రామస్తులు మండిపడ్డారు. దీంతో రామారావుపై దాడికి దిగారు. అక్కడే ఉన్న ఎస్సై రామకృష్ణ తేరుకుని చెల్లాచెదురు చేసే లోపు ఎస్సైపై కూడా దాడికిపాల్పడ్డారు. దీంతో దాడికి పాల్పడిన ఆశి వీరాస్వామి అనే వ్యక్తిని పోలీసు వాహనంలోకి ఎక్కించి తీసుకు వెళ్తుండగా కార్తీక వనభోజనాలునిమిత్తం అక్కడే ఉన్న మహిళలు జీపు మందు బైఠాయించారు.విషయం తెలుసుకున్న సిఐ డి.వి.వి.సతీష్‌కుమార్, టౌన్ ఎస్సై కె.గోవిందరావు, ఇతర పోలీస్‌సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అధిగమించి అదుపులోకి తీసుకు వచ్చారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తిని విడిచిపెట్టారు. దీంతో శాంతియుత వాతావరణం నెలకొంది. ఈ విషయమై రూరల్ ఎస్సై కె.రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ చిన్న సంఘటన జరిగిందని దాన్ని పెద్దగా ఊహించుకోవద్దని రెండు వర్గాలు గొడవ పడడంతో బైండోవర్ కేసులు నమోదు చేశామని తెలిపారు.


రూరల్ ఎస్సై రామకృష్ణ, హెచ్‌సి రామారావులపై దాడి చేస్తున్న లొద్దపుట్టి గ్రామస్తులు



## శిలగాం రోడ్డులో వానరాల మృత్యువాత

**కవిటి (శ్రీకాకుళం), అక్టోబర్ 25 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా కవిటి మండలం శిలగాంకు వెళ్లే రోడ్డులో జగనన్న కాలనీ సమీపంలో సుమారు 60 వరకు కోతుల మృతదేహాలు సంచలనం రేకెత్తించాయి. మృతదేహాల చుట్టూ మరికొన్ని కోతులు గుమి గూడడంతో చాలా వరకు స్థానికులు వెళ్లలేక పోయారు. తర్వాత కోతులను గుర్తించి ఒడిశా రాష్ట్రానికి చెందిన వ్యక్తులు ఇక్కడ పడివేసి ఉంటారని భావిస్తున్నారు. అక్కడ ఉన్న అపస్మారకస్థితిలో ఉన్న కోతులకు స్థానికులు ఆహారమందించారు. విద్యుదాఘాతానికి గురయ్యాయా లేక ఎవరైనా విష ప్రయోగం చేశారా అన్న విషయం తెలియాల్సి ఉంది. అటవీశాఖ సిబ్బంది కోతుల మృతదేహాలను పరిశీలిస్తున్నారు.

## 10 మంది జిసిసి ఉద్యోగుల సస్పెన్షన్ రూ.2.89 కోట్ల అవకతవకలు విచారణ చేస్తున్నాం : డిఎం యూస్టస్

**రాజవొమ్మంగి, అక్టోబరు 25,ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజుజిల్లా రంపచోడవరం డివిజన్ అడ్డతీగల జిసిసి బ్రాంచ్ కార్యాలయం పరిధిలో జరిగిన రూ.2.89 కోట్లు అవకతవకలపై 10 మంది జిసిసి ఉద్యోగులను సస్పెన్షన్ చేస్తూ జిసిసి ఎం.డి ఆదేశాలు జారీచేసారని రంపచోడవరం జిసిసి డివిజనల్ మేనేజర్ యూస్టస్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా తెలిపారు. అడ్డతీగల బ్రాంచ్ పరిధిలో గ్యాస్, పెట్రోల్, మండల లెవిల్ సివిల్ సప్లయిస్ గోడౌన్, అటవీఫలసాయంకొనుగోలు, నిత్యావసర వస్తువులు అమ్మకాలుపై గత ఏడాది డిసెంబరు నెలలో విశాఖపట్టణ ప్రధాన కార్యాలయ జనరల్ మేనేజర్ విచారణ జరిపారు. ఈవిచారణలో సుమారు రూ.49 లక్షలు నగదు వ్యత్యాసం కన్పించినట్లుగా గుర్తించారు. అప్పుడు 51 ఎంక్వయిరీని 2022 ఫిబ్రవరి నెల నుండి జులై నెలాఖరు వరకూ ఐదుగురు బృందంగా విచారణ చేసారు. అప్పుడు లెక్కల్లో రూ.2కోట్లు వ్యత్యాసం కన్పించడంపై ఆసొమ్ములుపై 10 మందిని సస్పెన్షన్ చేయడం జరిగింది. ఈవిషయంపై యూస్టస్ మాట్లాడుతూ సస్పెన్షన్‌కు గురైన ఉద్యోగులు వారి వద్ద ఉన్న ఆధారాలుతో యండి వారికి తెలిపితే లెక్కలు సరిపోతే తిరిగి ఉద్యోగం ఇవ్వడం జరుగుతుందన్నారు. డిపార్టుమెంట్ విచారణ కూడా చేస్తామన్నారు. డబ్బులు అవకతవకలు నిరూపణ అయితే రికవరీ, క్రమశిక్షణ చర్యలు, చట్టపరంగా చర్యలను తీసుకుంటామని యూస్టస్ వెల్లడించారు.

### కేతుగ్రస్త పాక్షిక సూర్యగ్రహణం

# ఆలయాలు మూసివేత

### గ్రహణానంతరం సంప్రోక్షణ, సంప్రదాయక క్రతువుల అనంతరం తెరుచుకున్న ఆలయాలు

### శ్రీకాళహస్తిలో గ్రహణ సమయంలో తెరచివున్న శ్రీజ్ఞాన ప్రసునాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వరుని ఆలయం

**విజయవాడ,అక్టోబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో మంగళవారం సాయంత్రం కేతుగ్రస్త పాక్షిక సూర్యగ్రహణం ఏర్పడింది.ఈ సందర్భంగా తెలుగురాష్ట్రాలో ప్రముఖ ఆలయాలన్ని మూసివేసారు. వాటితో పాటుగా అన్ని గుళ్ళు మూసివేసారు. గ్రహణం విడిచిన తరువాత ఆలయ సంప్రోక్షణ, ఆలయశుద్ధి కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు అనుమతినిచ్చారు.తిరుమల తిరుపతి శ్రీవెంకటేశ్వరాలయం,ద్వారక తిరుమల వెంకటేశ్వరాలయం,ఆం ధ్రా,తెలంగాణాల్లోని తిరుమలగిరి గ్రామాల్లో వెంకటేశ్వరస్వామి ఆలయం, విజయవాడ శ్రీకనకదుర్గమ్మ ఆలయం,శ్రీశైలం మల్లన్న, భద్రాచలం రామయ్య ఆలయాలను గ్రహణం సందర్భంగా మూసివేసి,అనంతరం సంప్రోక్షణ చేసి,భక్తులను ఆలయాల్లోకి అనుమతించారు. ఆంధ్రాలోని వేదాద్రి,సింహచలం,తెలంగాణలోని యాదాద్రిల్లో ప్రసిద్ధ శ్రీనరసింహస్వామివారి ఆలయాలను మూసివేసారు.గ్రహణనంతరం ఈ ఆలయాల్లో సంప్రదాయ క్రతువులు నిర్వహించారు. ఆయా ఆలయాల్లో గ్రహణం విడిచిన తరువాత ఆలయశుద్ధి, నిత్య, శాంతి కల్యాణాలు, శాంతి హోమాలు నిర్వహించారు.

అయితే గ్రహణ సమయంలో తెలుగురాష్ట్రాల్లో ఒకేఒక ప్రసిద్ధ పుణ్య క్షేత్రం శ్రీకాళహస్తిలోని స్వామివారి ఆలయం తెరచి ఉంచారు.అనేక క్రతువులు చేసారు.ఆలయం తెరచి ఉండటంతో పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.ఈ ఆలయంలో వాయులింగేశ్వర స్వామి వారి గ్రహణ కాలంలో అభిషేకాలు నిర్వహించారు.శ్రీజ్ఞాన ప్రసునాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వరునిగా ఇక్కడ శివుడు ప్రసిద్దుడు, ఆయన గ్రహకాలాభిషేకాలు అందుకున్నారు.

# నేటి నుంచి కార్తీకమాసం ప్రారంభం

## శివకేశవులకు ప్రీతిపాత్రం

**శ్రీకాళహస్తి, అక్టోబరు 25 ప్రభాతవార్త:** కార్తీకమాసం..తెలుగు సంవత్సరంలో ఎనిమిదవ నెల పౌర్ణమిరోజున కృత్తికా నక్షత్రం అనగా చంద్రుడు కృత్తికా నక్షత్రంతో కలసినరోజు కావున ఈనెల 26 నుంచి కార్తీకమాసం ప్రారంభం అవుతుంది. శివుడు, మరియు విష్ణువు లిద్దరి పూజకోసం చాలాపవిత్రమైనది. ఈ కార్తీకమాసం స్నానాలకు మరియు వివిధ వ్రతములకు శుభప్రదమైనది. కార్తీక మాసం గురించి స్కంధ పురాణంలో ఈవిధంగా పేర్కొనబడింది.

న కార్తీకసమో మాసో న కృతేన సమం యుగమ్,
న వేదసదృశం శాస్త్రం నతీర్థం గంగయా సమమ్.

కార్తీక మాసానికి సమానమైన మాసమేదీ లేదు. సత్యయుగంతో సమానమైన యుగమేదీ లేదు. వేదములతో సమానమైన శాస్త్రమేదీ లేదు. గంగానది వంటి పవిత్ర నదేదీ లేదు. ఈమాసంలో భక్తులు ధార్మికత అలవరచుకుని ఏకభుక్తం, లేక నిరాహారాది వ్రతాలు చేస్తారు. రాత్రులలో దేవాలయాలందు లేదా తులసి మొక్క వద్ద దీపాలు వెలిగిస్తారు. స్వయంగా దీపదానాలు చేయనివారు ఆరిన దీపాలను వెలిగించుట వలన, గాలి మొదలైన వాటి వలన దీపాలు ఆరిపోకుండా చేసి దీపారాధన ఫలితాన్ని పొందవచ్చును.

**శివకేశవులకి కార్తీకమాసం ప్రీతిపాత్రం:** కార్తీకమాసం శివకేశవులకి ప్రీతిపాత్రం ఈమసంలో దేశంలో నలుమూలలా ఉన్న ఆలయాల్లో రుద్రాభిషేకాలు, లక్షబిల్వార్చనలు, రుద్రపూజలు విశేషంగా జరుపుతారు. విశేషార్చనలు జరిపే భక్తులకు సదాశివుడు అనుగ్రహించి వారి అభీష్టాలను నెరవేర్చుతాడని నమ్మకం. అందుకే స్వామికి అశుతోషుడు' అన్న పేరు వచ్చింది.' అభిషేక ప్రియ శివః' శివునికి అలంకారాలతో రాజోపచారాలతో, నైవేద్యములతో పనిలేదు. మనస్సులో భక్తినుంచుకుని శివుడిని ధ్యానిస్తూ చేసే అభిషేకంతో శివుడు ప్రీతిపాత్రుడవుతాడు. శివాభిషేకం అన్ని దోషాలను పోగొట్టి సకల శుభాలను కలిగిస్తుంది. ఈమాసంలో శివార్చన చేసే వారికి గ్రహదోషాలు, ఈతిబాధలు ఉండవు. శివునిని బిల్వపత్రాలు(శ్రీవృక్ష పత్రములు)తో పూజించిన స్వర్గంలో లక్ష సంవత్సరాలు జీవించవచ్చును ప్రతీతి. ప్రదోషకాలంలో పరమేశ్వరుడు, ఏకకాలంలో రెండు రూపాలని ప్రదర్శిస్తూ ఎడమభాగాన పార్వతీ, కుడిభాగాన పరమేశ్వర రూపంగా అర్ధ నారీశ్వరునిగా దర్శన మిచ్చే సమయమే ప్రదోషకాలంగా చెప్పబడుతుంది. తులసీ దళాలతో శ్రీమహా విష్ణువుని కార్తీకమాసంలో పూజిస్తే ముక్తిదాయకం. ఈమాసంలో విష్ణువు దామోదర నామంతో పిలవబడుతాడు.' కార్తీక దామోదర ప్రీత్యర్థం' అని ఈ మాసాన వ్రత దీక్ష ఆచరించాలి. తులసి చెంత హరిపూజ పుణ్యప్రదం. సత్యనారాయణవ్రతం, విష్ణుసహస్రనామపారాయణం చేయడంశ్రేష్టం. శివానుగ్రహానికి, విష్ణువు అనుగ్రహానికి ఈమాసం ఎంతో మంచిది. ఈమాసం మొదటి నుంచి సూర్యోదయానికి పూర్వమే నదీస్నానం అత్యంత ఫలప్రదం.కార్తీకనదీస్నాన విషయంలో ఆరోగ్య సూత్రం కూడా ఇమిడిఉంది. నదీజలాలు కొండలలోను, కోనలలోను, చెట్టుపుట్టలను తాకుతూప్రవహిస్తాయి. అలా ప్రవహించడం ద్వారా ఎన్నో వనమూలికల రసం నదీ జలాల్లో కలుస్తుంది. ఈమాసంలో గృహిణులు, యువతులు వేకువనే స్నానం చేసి తులసికోట ముందు దీపారాధన చేసి గౌరీదేవిని పూజిస్తే ఈశ్వరానుగ్రహంతో సౌభాగ్యాన్ని, సకల శుభాలను పొందుతారు. కార్తీకమాసం మొదలు నుంచే ఆకాశదీపం' ప్రా రంభమవుతుంది. ఉభయ సంధ్యలలో గృహమునందు, పూజా మందిరంలోను, తులసి సన్నిధిలోను, ఆలయాల్లోను దీపారాధన, ఇహ, పరసౌఖ్యాలను కల గజేస్తుంది. ఈమాసం దీపారాధనకి ప్రశస్త్యం. దీపరాధనమందు ఆవునెయ్యి ఉత్తమం. మంచి నూనె మద్యమం. ఏకాదశి అత్యంత విశేషమైనది. ఉత్థానైకా దశి కార్తీకశుద్ధ ద్వాదశి కార్తీక పౌర్ణమి వంటి రోజులు ఎంతో ప్రసిద్ధి. శ్రీకాళహస్తీశ్వరాయలంలో భక్తులు దీపాలు వెలిగించేందుకు అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.



# సూర్యగ్రహణం: స్వయంభువుకు శాంతి అభిషేకం


సూర్యగ్రహణం సందర్భంగా శాంతిఅభిషేకాలకు హాజరైన భక్తజనం

## అభిషేకాల్లో పాల్గొన్న మంత్రి దంపతులు

**శ్రీకాళహస్తి,అక్టోబరు 25 ప్రభాతవార్త:** సూర్యగ్రహణం సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఓ వైపు భక్తులు మరోవైపు విఐపిల తాకిడి పెరిగింది. రాష్ట్రంలోని అన్ని ఆలయాలను మూసివేస్తే శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వయంభువుకు' శాంతి అభిషేకాలు' నిర్వహించటం ఆనవాయితి.ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం ఆలయంలో స్వామి అమ్మవార్లకు శాస్త్రోక్తంగా శాంతి అభిషేకాలు నిర్వహించారు.ఈ అభిషేకాల్లో రాష్ట్ర మంత్రి పెదిరెడ్డి రామచంద్రారెడ్డి,స్థానికశాసనసభ్యుడు మధుసూధనరెడ్డి, తిరుపతి జిల్లా ఎస్పి పరమేశ్వరరెడ్డిలు కుటుంబస మేతంగా పాల్గొన్నారు.

**విభిన్న సంప్రదాయం:** గ్రహణాల సందర్భంగా దేవాలయాలను మూసివేయటం గ్రహణం వీడిన తరువాత శుద్ధి చేయటం,పూజలు నిర్వహించటం ఆనవాయితి.అయితే శ్రీకాళహస్తీశ్వరాలయంలో భిన్నరీతిలో ఆచార వ్యవహారాలుంటాయి.మంగళవారం సాయంత్రం గ్రహణకాలంలో వీధులన్ని నిర్మానుష్యమయ్యాయి. అయితే శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులు,విఐపిలతో కిట కిట లాడింది. దాంతో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. అధికా రులు ముందుగానే భక్తుల రద్దీని పరిగణలోకి తీసుకొని ఏర్పాట్లు చేపట్టారు. అంతరాలయం దర్శనాలను రద్దు చేసారు.సాధారణంగా మంగళవారం ఆలయానికి భక్తులతాకిడి పరిమితంగా ఉంటుంది. మధ్యాహ్నం రాహుకాల సమయంలో మాత్రం రద్దీ ఉంటుంది.అలాంటిది మంగళవారం గ్రహణం సందర్భంగా భక్తులు పోటేత్తారు.

**అర్చకులతో చర్చలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆచార వ్యవహారాలకు సంబంధించి గ్రహణ కాల పూజలకు సంబంధించి ఆలయ అర్చకులు డాక్టర్‌స్వామినాధన్ గురుకుల్, పౌరోహితులు అర్ధగిరి స్వామి ఉపప్రధానార్చకులు సంబంధం, కరుణాకర్ గురుకుల్‌తో చర్చించామని వివరించారు. ఇక్కడి సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు సంబంధించి సుదీర్ఘంగా చర్చించిన మీదట మంగళవారం సాయంత్రం గ్రహణ కాలంలో శాంతి అభిషేకాలు నిర్వహించినట్లు ఇఓ సాగర్‌బాబు వివరించారు.

**గ్రహణ కాల శాంతాభిషేకం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే గ్రహణ కాలాభిషేకంను శాంతి అభిషేకంగా నిర్వహించిన్నట్లు అందుకు సంబంధించిన వివరాలను ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వివరించారు.సాధారణంగా గ్రహణం సందర్భంగా ఆలయాలను మూసివేసి గ్రహణం వీడిన తరువాత ఆలయాన్ని తీసి శుద్ధి కార్యక్రమాలు నిర్వహించి తరువాత దర్శనాలకు అనుమతించటం జరుగుతుందన్నారు. అయితే శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం సాయంత్రం 5గంటల 11 నిముషాల నుంచి 6.40గంటల వరకు గ్రహణంలో స్వామి అమ్మవార్లను శాంతిపజేయుటకు అభిషేకాలను నిర్వహించినట్లు తెలిపారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఐదుకాలాల్లో అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సాయంత్రం నిర్వహించే నాల్గవ కాలాభిషేకం సందర్భంగా శాంతి అభిషేకంగా నిర్వహించారు.కాగా నాల్గవ కాలాభిషేకంను సాయంత్రం 7గంటలకు నిర్వహించారు. శాంతి అభిషేకానికి భక్తులు తండోప తండాలుగా కదలి వచ్చారు. అయితే వచ్చిన భక్తులు అసంతృప్తి చెందకుండా చక్కటి ఏర్పాట్లును ఆలయ ఇఓ వికెసాగర్‌బాబు ఉదయం నుంచి ఆలయంలోనే తిష్టవేసి పర్యవేక్షించారు.

**NLU DELHI**

# నేషనల్ లా యూనివర్సిటీ ఢిల్లీ

(ఢిల్లీ యొక్క 2008 చట్టం నం.1 చే 2008లో స్థాపించబడిన లా విశ్వవిద్యాలయం)
సెక్టార్ 14, ద్వారక, న్యూఢిల్లీ-110078
వెబ్‌సైట్ : https://nationallawuniversitydelhi.in, https://www.nludelhi.ac.in
హెల్ప్ డెస్క్ సంప్రదించు నం: 011-40787555, Email: ailetsupport@nludelhi.ac.in

## ప్రవేశానికి ప్రకటన 2023-24

| | | |
|---|---|---|
| దరఖాస్తులు దాఖలుకు చివరి తేది (ఆన్‌లైన్) | : | మంగళవారం, నవంబరు 15, 2022 |
| అడ్మిట్ కార్డు జారీ (ఆన్‌లైన్) | : | మంగళవారం, నవంబరు 22, 2022 |
| అఖిల భారత లా ప్రవేశ పరీక్షకు తేది | : | ఆదివారం, డిసెంబరు 11, 2022 (ఉ॥ 11.00 - మ॥ 12.30 గం.) |

**B.A. LL.B. (HONS.) (ఐదు-సంవత్సరాల ప్రోగ్రాం)**

**అర్హత:** XII స్టాండర్డ్‌లో 45% మార్కులు (SC/ST/PwD వారైతే 40%) లేదా తత్సమాన పరీక్ష. 2023లో XII స్టాండర్డ్ వార్షిక పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు అర్హులు.

**LL.M. (ఒక సంవత్సర ప్రోగ్రాం)**

**అర్హత:** LL.Bలో 50% మార్కులు (SC/ST/PwD వారైతే 45%) లేదా తత్సమాన లా డిగ్రీ. 2023లో LL.B. ఫైనల్ సంవత్సర వార్షిక పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు అర్హులు.

**Ph.D ప్రోగ్రాం**

**అర్హత:** 55% మార్కులతో LL.M. లేదా తత్సమాన లా డిగ్రీ. (SC/ST/PwD వారైతే 50%)

పరీక్ష నగరాలు: బెంగళూరు, బిలాస్‌పూర్, భోపాల్, ఛండీఘర్, చెన్నై, కొచ్చిన్, కటక్, డెహ్రాడూన్, ఢిల్లీ, గాంధీనగర్, ఘజియాబాద్, గ్రేటర్ నోయిడా, గురుగ్రామ్, గౌహతి, గోవా, హైదరాబాద్, ఇంఫాల్, జబల్పూర్, జైపూర్, జమ్ము, జోధ్‌పూర్, కాన్పూర్, కోల్‌కతా, కోట, లక్నో, మదురై, మంగళూర్, ముంబాయి, నాగపూర్, పాట్నా, పూణె, రాయ్‌పూర్, రాజ్‌కోట్, రాంచీ, తిరువనంతపురం, తిరుపతి, సిమ్లా, సిలిగురి, సిల్చార్, వారణాసి మరియు విశాఖపట్నం.

ఏ నగరంలో అయినా అభ్యర్థుల సంఖ్య 100కు తక్కువగా ఉంటే, ఆ నగరంలో పరీక్షా కేంద్రం నిర్వహించబడదు. అభ్యర్థులకు వారి దరఖాస్తు ఫారంలో సూచించిన 2వ/3వ నగర ప్రాధాన్యత ప్రకారం కేంద్రం కేటాయింపు ఉంటుంది.

ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు రుసుము రూ.3,500/- (మూడు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే) చెల్లింపుపై ఆన్‌లైన్ దరఖాస్తు చేయవలెను. SC/ST మరియు PwD లు అయినవారికి దరఖాస్తు రుసుము రూ.1500/- (ఒక వెయ్యి ఐదు వందల రూపాయలు మాత్రమే). దారిద్ర్యరేఖకు దిగువ ఉన్న (BPL) దరఖాస్తుదారులు SC/ST కేటగిరి వారికి దరఖాస్తు రుసుము నుండి మినహాయింపు ఉంది.

కేటగిరీ ప్రకారం రిజర్వేషన్, సీట్ మేట్రిక్స్ మరియు ఆన్‌లైన్ దరఖాస్తు ఫారాలకు సంబంధించిన ఇతర వివరాలు, అడ్మిట్ కార్డులు, అర్హతా ప్రమాణాలు, పరీక్షా నమూనా విధానం వగైరాలకు దయచేసి https://nationallawuniversitydelhi.in. ను దర్శించండి.

ప్రొఫెసర్. (DR). హర్‌ప్రీత్ కౌర్
రిజిస్ట్రార్

వార్త

ప్రజాభిప్రాయం రూపొందే విధానంపై పర్యవేక్షణ చేసే పూర్తి అధికారం రాజ్యానికి ఉన్నది.

-జోసఫ్ గోబెల్స్

# రిషి సునాక్‌కే పట్టం


భారతదేశాన్ని రెండు శతాబ్దాలపాటు పాలించిన బ్రిటన్‌ను నేడు భారత సంతతికి చెందిన వ్యక్తి పరిపాలించబోతున్నారు. ఒక్క భారత్‌నే కాదు ఒకనాడు రవి అస్తమించని సామ్రాజ్యాన్ని ఏలిన యునైటెడ్ కింగ్‌డమ్‌కు భారతీయుడు ప్రధాని కాబోతుండడం ప్రపంచంలోని భారతీయులందరూ గర్వించదగ్గ పరిణామమే. ఒకటిన్నర నెల క్రితం జరిగిన ఎన్నికల్లో తృటిలో తప్పిపోయిన అవకాశాన్ని దక్కించుకొని విజయం సాధించిన ప్రతిష్టాకరమైన బ్రిటిష్ ప్రధానమంత్రి పీఠాన్ని భారతీయ సంతతికిచెందిన రిషి సునాక్ అధిష్టించబోతున్నారు. మంగళవారం రిషి సునాక్ బ్రిటన్ రాజు చార్లెస్‌ను కలిశారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా కింగ్ చార్లెస్ సునాక్‌ను ఆహ్వానించారు. వాస్తవంగా మొన్నటి ఎన్నికల్లో సునాక్‌కే అవకాశం లభిస్తుందని అంచనాలు వెలువడినా ఆయనకు నలభై మూడుశాతం, ఆయనపోటీ చేసిన లిజ్‌ట్రస్‌కు యాభైఏడుశాతం వచ్చాయి. ఆ ఎన్నికల్లో ఇద్దరూ సర్వశక్తులు ఒడ్డిపోరాడారు. అయితే ఏ దశలోనూ తాను నమ్ముకున్న, నమ్మిన సిద్ధాంతాలను ఆచరణ యోగ్యంకాని హామీలు రిషిసునాక్ ఇవ్వడానికి ఏమాత్రం ఇష్టపడలేదు. అందువల్ల తనకు నష్టం జరగబోతుందని, విజయానికి దూరమయ్యే అవకాశాలున్నాయని స్పష్టంగా తెలిసినా రాజీపడకుండా తాను నమ్మిన సిద్ధాంతాలకే కట్టుబడి ఉన్నారు. ఓటమిపాలైన తర్వాత కూడా ఏమాత్రం నిరాశ పడలేదు. మాటల్లో తొందరపడలేదు. గెలిచినవారిపై విమర్శనాస్త్రాలను సంధించలేదు. మౌనంగా ఉండిపోయారు. దాదాపు ఈ ఒకటిన్నర నెలపాటు ప్రభుత్వ విధానాలపైన కానీ, ఆప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై కానీ పెదవి విప్పలేదనే చెప్పొచ్చు. మౌనంగానే ఉండిపోయారు. రిషిసునాక్ అంచనాల ప్రకారమే ఆచరణ సాధ్యంకాని హామీలు అమలు చేయడంతో బ్రిటిష్ ఆర్థిక వ్యవస్థ ఒక్కసారిగా కూలిపోయింది. ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు పెల్లుబుకాయి. ఆర్థిక సంక్షోభాన్ని ఎలా ఎదుర్కోవాలనేది అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. ఆర్థికమంత్రి రాజీనామా తర్వాత పరిస్థితి మరింత దిగజారింది. చివరకు ప్రధానమంత్రి లిజ్‌ట్రస్ కూడా రాజీనామా చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. పొరపాట్లకు, తప్పులకు క్షమించమని ప్రధానిగా తన చివరి ఆవేదనాపూరితమైన ప్రసంగంలో బ్రిటిష్ ప్రజలను అభ్యర్థించి రాజీనామా చేసి హుందాగా పదవి నుంచి తప్పుకోబోతున్నట్లు ప్రకటించారు. దీంతో మళ్లీఎన్నికలు అనివార్యం అయ్యాయి. మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ మరో నాయకురాలు పెన్నిమోర్డంట్‌తోపాటు రిషి సునాక్‌కు కూడా పోటీకి రంగం సిద్ధం చేసుకున్నారు. ఈసారి త్రిముఖ పోటీ తప్పదని భావిస్తున్న సమయంలో జాన్సన్, పెన్నిమోర్డంట్ చివరి నిముషంలో పోటీ నుంచి తప్పుకోవడంతో రిషి సునాక్ ఎన్నిక లాంఛనప్రాయమైంది. సునాక్‌కు ఆదరణ అంతకంతకుపెరగడం, గతంలో ఆయనను వ్యతిరేకించి లిజ్‌ట్రస్‌కు మద్దతుతెలిపినవారు సైతం సునాక్‌పక్షంలో చేరడంతో పరిస్థితి రోజురోజుకు ఆయనకు అనుకూలంగా మారిపోయింది. సోమవారం నామినేషన్‌ల గడువు ముగిసే సమయానికి సునాక్ ఒక్కరేమిగలడంతో ఆయనఎన్నిక ఏకగ్రీవమైంది. బ్రిటన్ చరిత్రలో చిన్న వయసులో ప్రధానమంత్రిపదవి అలంకరించిన మొదటివ్యక్తిగా కూడా చరిత్ర సృష్టించారు. ఆయన ఏ పదవిలో ఉన్నా తాను హిందువునని చెప్పుకోవడానికి ఏమాత్రం వెనుకాడేవారు కాదు. బ్రిటిష్ పార్లమెంట్‌లో ఎంపీగా ఆయన భగవద్గీత పైనే ప్రమాణం చేశారు. ప్రపంచంలో ఎన్నోదేశాల్లోభారత సంతతికి చెందినవారు వివిధ ఉన్నతపదవుల్లో బాధ్యతలు నిర్వహించినా, ప్రస్తుతంనిర్వహిస్తున్నా ఇంతటి ప్రతిష్టాకరమైన బ్రిటిష్ ప్రధానమంత్రి పదవి అధిష్టించిన తొలి భారతీయుడిగా రిషిసునాక్ సుస్థిరస్థానం సంపాదించుకున్నారని చెప్పొచ్చు. రిషిసునాక్ 1980మే 12న ఇంగ్లాండ్‌లోని సౌథాంప్టన్‌లో జన్మించారు. ఆయన పూర్వీకులు పంజాబ్‌కు చెందినవారు. తూర్పుఆఫ్రికాకు వలసవెళ్లి అక్కడి నుంచి పిల్లలతోసహా యుకెకు వచ్చిస్థిర పడ్డారు. భారతీయ రెస్టారెంట్‌లో వెయిటర్‌గా జీవితం ప్రారంభించి అంచలంచెలుగా ఈ స్థాయికి ఎదిగారు. ఆక్స్‌ఫర్డ్, స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయాల్లో ఎంబిఎ చేసిన రిషితొలుత కొన్నిసంస్థల్లో చిన్నచిన్న ఉద్యోగాలుచేశారు. కాలిఫోర్నియాలో చదువుతున్న రోజుల్లో ఇన్ఫోసిస్‌సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి కుమార్తె అక్షితను వివాహం చేసుకున్నారు. చదువుకునే రోజుల్లోనే కన్జర్వేటివ్‌పార్టీలో కొంతకాలం ఇంటెన్షిప్ చేశారు. 2014లో రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. 2015లో మొట్టమొదటి సారిగా యార్క్‌షైర్‌లోనిరిచ్‌మెంట్‌నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత సహాయ మంత్రిగా ఎదిగి ఆర్థికమంత్రిగా కీలక స్థానాన్ని అందుకున్నారు. 'యుకె గొప్ప దేశమైనా తీవ్రమైన ఆర్థికసంక్షోభాన్ని ఎదుర్కొంటుంది. అందుకే కన్జర్వేటివ్ పార్టీ నాయకుడిగా తదుపరి ప్రధాని అభ్యర్థిగా నిలబడాలని అనుకుంటున్నా. కరోనా కష్టంలో మంత్రిగా ఆర్థికరంగాన్ని నిలబెట్టేలా పనిచేశానని, ఇప్పుడు ఉన్న ఇబ్బందులు ఇంకా క్లిష్టమైనవి, సరైనదిశలో అడుగులు వేస్తేనే దానిని నుంచి బయటపడే అవకాశాలున్నాయి, ఇచ్చిన హామీలను నెరవేరుస్తాను, ప్రభుత్వంలో ప్రతిస్థాయిలోను నైతిక నిష్ట, వృత్తి, నైపుణ్యం, జవాబుదారీతనం ఉండేందుకు తన శక్తిమేరకు శ్రమిస్తా, సమస్యలు తీర్చే అవకాశం ఇవ్వండని' కోరారు. ఆయన అభ్యర్థనకు ఆమోద ముద్ర లభించినట్టయింది. ఆయనపై అంతటి విశ్వాసం కలగడానికి, అంతకుముందు ఆయననిర్వహించినపదవుల్లో చూపినసామర్థ్యం, నైపుణ్యం, నిజాయితీలే కారణాలుగా చెప్పొచ్చు. ఏదిఏమైనా బ్రిటిష్ పాలనాపగ్గాలను అందుకున్న తొలిభారత సంతతి వ్యక్తిగా రిషి సునాక్ అరుదైన ఘనతను సాధించారనే దాంట్లో సందేహంలేదు.

రాజులకు చోటులేని ప్రజాస్వామ్యంలో నియంతలకన్నా ఎక్కువ ప్రమాదకరమైన అధికారాన్ని చెలాయిస్తూ పీడించే పాలకులు నేడు తయారయ్యారు.



ముస్సోలిని

ప్రభుత్వ పదవిని చేపట్టిన ప్రతి వ్యక్తి తనను తాను ప్రజల ఆస్తిగా భావించుకోవాలి.



థామస్ జఫర్సన్

## ప్రజావాక్కు



### ముఖ్యమంత్రికి తగదు!

అవనిగడ్డలో జరిగిన ఓ ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి అన్యాపదేశంగా పవన్ కళ్యాణ్ మూడు వివాహాలు చేసుకోమని సమాజానికి చెబుతున్నాడని వ్యాఖ్యానించడం పూర్తిగా అబద్ధం. అసలు పవన్ కళ్యాణ్ అలా చెప్పలేదు. ఏపరిస్థితుల్లో మూడు వివాహాలు చేసుకోవలసి వచ్చింది వివరించారు. తప్పితే ముఖ్యమంత్రి చెప్పినట్లు ఎక్కడా అనలేదు. ఒక అధికారికకార్యక్రమంలో ముఖ్యమంత్రి తన స్థాయిని మరిచి ఇలాఅసత్యపు, కించపరిచే వ్యాఖ్యలు చేయడం తగదు. ఇలా అసత్యాలు చెప్పుకుంటూ ప్రజలను తప్పుదారి పట్టించే కుయుక్తులు వలన ముందు ముందు నిజం చెప్పినా ప్రజలు నమ్మరు. అధికార కార్యక్రమాలలో ఇలా చౌకబారు, అబద్ధపు ప్రచారాలు చేయడం ఓ దుష్ట సంప్రదాయానికి తెరలేపడమే!

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్‌లను ఏర్పాటు చేయాలి

చాలావరకు బ్లడ్ బ్యాంకులు ప్రైవేట్ ఆధీనంలో ఉన్నాయి. రక్తం అవసరమైన రోగులు ప్రైవేట్ బ్లడ్ బ్యాంక్‌ను సంప్రదిస్తే విపరీతంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. రోగి తరపున ఎవరైనా రక్తదానం చేసినా విపరీతంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. ప్రైవేట్ బ్లడ్ బ్యాంక్‌లు కేవలం లాభార్జన కోసం పని చేస్తున్నాయి. ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రతి నియోజకవర్గంలో ఒక బ్లడ్‌బ్యాంక్ ఏర్పాటు చేస్తే చాలా వరకు ప్రైవేట్ బ్లడ్ బ్యాంక్‌ల దోపిడీ అరికట్టవచ్చు. కొన్ని ప్రైవేట్ బ్లడ్ బ్యాంక్‌లు ప్రాణాపాయస్థితిలో ఉన్నవారికి వెంటనే బ్లడ్ ఎక్కించాల్సి వస్తుందనే పరిస్థితిని తమకు అనుకూలంగా మార్చుకొని అధిక ధరలను వసూలు చేస్తున్నారు.

-సాలీనా రామారావు, శ్రీకాకుళం జిల్లా

### మహిళా కమిషనా లేక వైకాపా కమిషనా?

రాజకీయ పార్టీల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలు సర్వసాధారణం. అయినా తగదునమ్మా అంటూ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ జనసేన నేతకు ఏదో మహిళలను కించపరిచారంటూ నోటీసు ఇవ్వడంహాస్యాస్పదంగా ఉంది. నిజానికి పవన్ కళ్యాణ్ మూడు వివాహాలు ఏ పరిస్థితుల్లో చేసుకోవల్సి వచ్చిందో వివరణ ఇచ్చినా వైకాపా నేతలు ముఖ్యమంత్రి నుంచి కార్యకర్తల వరకు చాలా అసభ్యంగా, వ్యంగ్యంగా వ్యాఖ్యలు చేయడం, సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టడం కొనసాగుతోంది. గతంలో కూడా ప్రతిపక్ష నేతకు ఇలాగే నోటీసు ఇచ్చి అభాసులపాలయ్యారు. పదవులు శాశ్వతం కాదు. ఇంగితం ముఖ్యం.

-జి.భారతి, ఏలూరు, ఏలూరుజిల్లా

### సిపిఎస్‌పై మీనమేషాలు సరికాదు

ఎన్నికల ప్రచారంలో అధికారం చేపట్టిన వారంరోజుల్లో కంట్రిబ్యూటరీ పెన్షన్‌స్కీమ్ (సిపిఎస్)రద్దు చేస్తామన్న జగన్‌మోహన్ రెడ్డి పాలనా పగ్గాలు చేపట్టి నూటఎనభై వారాలు గడిచినా, సంబంధిత ఉద్యోగులుఆందోళన చేపట్టినా స్పందించడం లేదు. సరైన అవగాహనలేక హామీఇచ్చామని, అంతకంటే ఉద్యోగులకు మేలు చేసే జిపిఎస్ అమలుచేస్తామని మంత్రులు సలహాదారులుప్రకటించడం, ఎదురుదాడికి దిగడంవారిని మానసిక ఆందోళనకు గురిచేస్తోంది. ఎటువంటి హామీలు ఇవ్వకపోయినా రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, పంజాబ్ రాష్ట్రాలు సిపిఎస్‌రద్దు చేశాయి. ఇచ్చిన హామీ, ఉద్యోగుల ఆందోళనలు, నాలుగు రాష్ట్రాల్లో రద్దు చేయడం వంటివి పరిగణనలోకి తీసుకొని ఆంధ్రప్రదేశ్‌లో కూడా మీనమేషాలు లెక్కించకుండా సిపిఎస్‌రద్దు చేయాలి.

- యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

### జనసేన బిజెపిని వీడాలి!

రాష్ట్రంలో జనసేనతో కలిసి వెళతామని బిజెపి నేతలు చెబుతున్నా, వాస్తవానికి వారు చెలిమి చేస్తున్నది వేరే పక్షంతో. జనసేనప్రజాపోరాటంలో బిజెపి పాత్ర తప్పితే ఏ సందర్భంలోనూ కలిసి పోరాటం చేయలేదు. కనీసం జనసేనకు సంఘీభావం కూడా ప్రకటించలేదు. గతంలో తెలుగుదేశం పార్టీ మిత్రపక్షంగా ఉన్నాబిజెపి కుతంత్రంగానే వ్యవహరించింది. జాతీయస్థాయిలో కూడా అనేక పార్టీలకు బిజెపితో చేదు అనుభవాన్నే మిగిల్చాయి. ఈ పరిణామాలన్నింటినీ బేరీజు చేసుకొని, తన ఉనికి, మనుగడ కోసం జనసేన బిజెపితో వెంటనే తెగతెంపులు చేసుకుని ప్రజాస్వామ్య, లౌకిక శక్తులతో చేయి కలపాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### వంటగ్యాస్ సిలిండర్లు పక్కదారి

భోజన హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, మిఠాయి దుకాణాల నుంచి తోపుడు బండ్ల వరకు వ్యాపార వినియోగానికి యధేచ్ఛగా గృహవినియోగ గ్యాస్ సిలిండర్లను వినియోగిస్తున్నారు. ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న సిలిండర్లను పక్కదారి పట్టించి వాణిజ్యఅవసరాలకు వాడుతున్నా పట్టించుకునే నాథుడే లేదు. గృహ, వాణిజ్య గ్యాస్‌సిలిండర్ల తేడా రూ.వందల్లో ఉండడంతో పెద్ద హోటళ్ల నుంచి చిరువ్యాపారుల వరకు గృహ వినియోగగ్యాస్ సిలిండర్లే వినియోగిస్తున్నారు. పలు కళ్యాణ మండపాలు, ఫంక్షన్‌హాళ్లలో సైతం సాధారణ సిలిండర్లు వాడుతున్నారు. కొన్ని హోటళ్లలో పేరుకు ఒకటి రెండు వాణిజ్య సిలిండర్లు కనిపించేట్లు పెట్టి ఈ సిలిండర్లనే వాడుతున్నారు. అక్రమ వాడ కాన్ని నియంత్రించాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# నాణ్యమైన చదువులకు నైపుణ్యాలే కీలకం

**ఎన్ని అర్హతలు, అనుభవాలు గడించినా కొత్త విషయాలను నేర్చుకోవాలనే తపన లేకపోతే మొదలు పెట్టిన చోటే ప్రయాణం నిలిచిపోతుంది. ఈ నైపుణ్యం ఉన్నవాళ్లు మాత్రమేఅడ్డంకులను అధిగమించి అవకాశాలను సృష్టించుకోగలుగుతారు. ప్రభుత్వాలు విద్యను, ఉపాధి రంగాలను వ్యాపారీకరణ చేస్తున్నందున ఉద్యోగార్థులు ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ రంగాల్లో ఉద్యోగాన్ని సాధించాలంటే ఆకడమిక్ అర్హత, వృత్తి విద్యనైపుణ్యాలతోపాటు అదనంగా మారుతున్న అవసరాలకు అనుగుణంగా సాంకేతికనైపుణ్యాలు, యంత్రాలకు కూడా అసాధ్యమైన సాఫ్ట్‌స్కిల్స్‌ను వృద్ధి చేసుకొని ఈ పోటీ ప్రపంచంలో నిలదొక్కుకునేలా ప్రభుత్వాలు శిక్షణలు, నైపుణ్యాలను అందిస్తూ నిరుద్యోగులకు అండగా నిలబడాలి.**

మేకిరి దామోదర్


ఆకాశమే హద్దుగా ప్రపంచ శాస్త్రసాంకేతిక నైపుణ్యాల అస్త్రాలతో అభివృద్ధిలో దూసుకుపోతుంది. డిజిటలీకరణ, యాంత్రీకరణ, కృత్రిమ మేధ విజృంభణలతో పాలనలో, ఉద్యోగ విపణిలో మార్పులు శరవేగంతో మునుముందుకు దూసుకుపోతున్నాయి. ఈ పరిణామ క్రమంలో పాతకాలపు విధానాలకు, కొన్ని కొలువులకు క్రమేణా నూకలు చెల్లిపోతున్నాయి. అంతకంటే వేగంగా మానవుల వ్యక్తిగత సృజనాత్మకత, వినూత్నతకు గుణాత్మక నైపుణ్యాలుజోడిస్తూ నవీన ఉపాధి, ఉద్యోగ అవకాశాలు నేడు యువతరం చెంతకుచేరి, సమాజం అభివృద్ధికివారి జీవనోపాధికి ఆర్థిక ప్రగతికి తోడ్పడుతున్నాయి. ఇలాంటి అత్యున్నత నైపుణ్యాలు కలిగి ఉండటాన్ని సగటు భారతీయ విద్యార్థులు, యువత ఉద్యోగ, ఉపాధి, జీవనోపాధి వేటలో వెనుకబడిపోతున్నారు. మనదేశంలో స్థూలంగా 40రకాల విభిన్న సామర్థ్యరంగాల్లో ఐదువేల రకాల ఉద్యోగాలు ఉన్నాయి. కాని దేశవ్యాప్తంగా 93శాతం విద్యార్థులకు, యువతకు తెలిసినవి వృత్తిపరమైన ప్రత్యామ్నాయాలు కేవలం ఏడేనని (ఇంజినీరింగ్, మెడిసిన్, లాంటివి) ఒక సర్వేలో తేలింది. మనదేశంలో ప్రాథమికవిద్య నుండి విశ్వవిద్యాలయ విద్య వరకు మరోవైపువృత్తి విద్యాకోర్సుల్లో నైపుణ్యాల కొరతకు తోడుపాలకుల అంతర్జాతీయస్థాయి నైపుణ్యాల కల్పనలో చిత్తశుద్ధి లోపించడం వలన విద్యార్థులు, నిరుద్యోగుల పాలిట శాపంగా మారింది. వృత్తి విద్యపై నిర్లక్ష్యంతోపాటు పరిశ్రమలతో అనుసంధానంలో మంద గమనం వలన విద్యార్థుల్లో నైపుణ్యాలు, అభివృద్ధిలో తగినకృషి జరగకపోవడం చూస్తున్నాం. మరోవైపు విద్యాలయాల్లో విద్యార్థులకు ఆధునిక సౌకర్యాల కల్పన, ల్యాబ్‌లు, కంప్యూటర్లు ఉన్న సంఖ్య సుమారు 40శాతం మాత్రమే. పాఠ్యప్రణాళిక, బోధన పద్ధతులలో పాత మూస విధానాలే కొనసాగుతున్నాయని ప్రపంచ ఆర్థిక నివేదిక, అలాగే నిరుటి జాతీయ సాధన సర్వేలు తెలిపాయి. మనదేశ విద్యాప్రమాణాలు, నైపుణ్యాల మీద జాతిజనుల విశ్వాసాలు క్రమేణా సన్నగిల్లుతున్నాయి. ప్రాథమిక, ఉన్నత, ఇంటర్, డిగ్రీ విశ్వవిద్యాలయాల్లో, కేంద్రీయ విద్యాలయాల్లో ఐఐటీలు, ట్రిబుల్ ఐటీలు, ఎన్ఐటీలు మొదలగు వాటిల్లో బోధన, బోధనేతర, వృత్తి విద్యాబోధనలు, పరిశోధనలో ఖాళీలు కొనసాగుతున్నాయి. ఇలాంటివేళ అంతర్జాతీయ నైపుణ్యాలు ఆశించడం విశ్వగురువు స్థాయిని పొందాలనుకోవడం అత్యాశేనని గమనించండి. మనదేశంలోని యువ మానవ వనరులకు నైపుణ్యాలు చేకూరేలా శిక్షణా కేంద్రాలను తీర్చిదిద్దాలి. పాఠశాలస్థాయి నుంచి అన్ని రకాలుగా అత్యున్నత విశ్వవిద్యాలయ, శాస్త్ర సాంకేతిక విద్యాలయాల వరకు పనిపోకడలు సంస్కరించబడాలి. నైపుణ్య శిక్షణలతోనిండిన యువభారతావనిని తయారు చేయాలి. దీనిని పాలకులు చిత్తశుద్ధితో అమలుచేయాలి. పర్యవేక్షణ, పారదర్శకత, నాణ్యతలకు ప్రాధాన్యతలను కల్పిస్తూ ముందుకుసాగాలి. రాబోవు 10ఏళ్లలో డిగ్రీ, పిజి, ఇంజినీరింగ్ వృత్తి విద్య పూర్తిచేసిన తర్వాత వెంటనే ఉద్యోగాలను సంపాదించాలనుకునేవారికి అసలు ఉద్యోగ నియామక సంస్థలు ఏయే నైపుణ్యాలు ఉన్నవారికోసం అన్వేషిస్తున్నాయి అనేది గ్రహించాలి. ఇలాంటి అంశంపై ఫోర్బ్స్ తాజా అధ్యయనం ప్రకారం ఆటోమేషన్ విస్తృతమవుతున్న ప్రస్తుతస్థితిలో ఉద్యోగాలు పొందడం కోసం సాంకేతిక నైపుణ్యాలతోపాటు మారుతున్న అవసరాలకు అనుగుణంగా యంత్రాలకు అసాధ్యమైన సాఫ్ట్‌స్కిల్స్‌ను నేర్చుకోవాలి. ఆ కీలక నైపుణ్యాలు మార్పునకు అనుకూలత చేస్తున్న సంస్థల్లో ఎప్పటికప్పుడు వస్తున్న మార్పులను స్వాగతించే వారిలో ముందు ఉండగలగాలి. తమను తాము మార్పుకు గురవుతున్న పరిస్థితులను మెరుగుపరచుకునే వారిలో ప్రాధాన్యత ఎప్పటికీ చేయిదాటిపోదు. అంటే స్వీకరించే స్వభావం, విశాల దృక్పథం, కుతూహలం, కొత్త విషయాలపై ఆసక్తి గలవారు రాబోవు అడ్డంకులను దూర దృష్టితో ఛేదించగలరని ఉద్యోగాలు ఇచ్చే సంస్థలు భావిస్తున్నాయి. సమయపాలన కార్యాలయం నుండైనా ఇంటి నుంచైనా (ఆన్‌లైన్ ఆఫ్ లైన్)లోనైనా సొంతంగానైనా సొంత అంకుర సంస్థల్లోనైనా సమయపాలన ఎంతో అవసరం. విద్యార్థులోనైనా వృత్తి ఉద్యోగ జీవితాల్లోనైనా దీనిని పాటించేవారికి అదనపు పనిగంటలు అవసరం ఉండదు. ఎందుకంటే నిర్ణీత గడువులోనే మొత్తం పనులను పూర్తి చేయగల నైపుణ్యం వీరికి మెండుగా ఉంటుంది. ప్రాధాన్యతల ఆధారంగా పనిని విభజించుకొని విజయవంతంగా పూర్తి చేస్తారు. వీరు మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు. ఎప్పటి పనిని అప్పుడే చేయడంలో స్పష్టమైన అవగాహనతో వ్యక్తిగత, ఉద్యోగ వృత్తిజీవితాల్లో సఫలీకృతం కాగలరని నియామక సంస్థలు విశ్వసిస్తున్నాయి. ఉద్యోగి రోజువారీ విధుల్లో భాగంగా వివిధ రకాల సాంకేతిక ఉపకరణాలు సాఫ్ట్‌వేర్ యాప్‌లను సురక్షితంగా నమ్మకంగా ఉపయోగించే నేర్పు, సామర్థ్యాల్ని పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి. వీరు సులువుగా భావవ్యక్తీకరణ చేస్తూ కొత్త సాంకేతికతను అందిపుచ్చుకొని సమర్థతో వేగంగా కచ్చితంగా పనులు చేయగలరని నియామక సంస్థలు భావిస్తున్నాయి. నియామక సంస్థలు ఇచ్చేపనులు బాధ్యతలు ప్రాజెక్టుల్లో భాగంగా బృందంలో గాని, సభ్యులు ఒకరికి ఒకరు కాని సహకరించుకుంటూ వేర్వేరు చోట్ల ఉంటూ కూడా ఒకే ప్రాజెక్టును నిర్ణీత గడువులోగా విజయవంతంగా నైపుణ్యాలు ప్రదర్శించాల్సి ఉంటుంది. కావున ఇలాంటి వేళ బృందాల్లో సహకార నైపుణ్యాలు అవసరం ఎంతో ఉంది. ఇలాంటి వారికి అవకాశాలు వస్తున్నాయి. ఓ సంస్థలోని ఉన్నత ఉద్యోగులకు మాత్రమే ఈ లక్షణాలు ఉంటే సరిపోదు. ఇది ప్రతి ఉద్యోగికి అవసరమైన నైపుణ్యం, బృందంలోనైనా భిన్న సంస్కృతుల వ్యక్తులు ఉన్నచోటనైనా ఇముడాలంటే విభిన్నంగా ఆలోచిస్తూ బహుళజాతి సంస్థల్లో ఒక ప్రాజెక్టును బృందం లేదా వివిధ విభాగాల్లోనైనా నిర్ణీత గడువులోపు ఆశించిన లక్ష్యాన్ని చేరేలా ప్రోత్సహించుకుంటూపోవడంలో నాయకత్వ లక్షణాలు, నైపుణ్యాలు గలవారి అవసరం ఆయా సంస్థలకు ఎంతోఉంది. కావున ఇలాంటి వారిని ఉద్యోగ నియామక సంస్థలు ఆకర్షిస్తున్నాయి. సృజనాత్మకత ఉద్యోగులు రోజువారీ పనులను యంత్రాల సహాయంతో సులభంగా వేగంగా చేయవచ్చు. కానీ సృజనాత్మకంగా ఆలోచించగలగడం ఒకమనిషికి మాత్రమే సాధ్యమవుతుంది. సమస్యలను విభిన్నంగా పరిష్కరించడం, మూస ధోరణికి భిన్నంగా ఆలోచించగలగడం లాంటివి ఈ సృజనాత్మక నైపుణ్యాల కిందకు వస్తాయి. ఇలా ఆలోచించగలిగే వారు ఏ రంగంలో ఉన్నా ఎంత మందిలో ఉన్నా తమప్రత్యేకతను, గుర్తింపును సొంతం చేసుకోగలుగుతారు. సృజనాత్మకంగా ఆలోచించే వారి ప్రతిభ కూడా సరిహద్దులు దాటి విస్తరిస్తుంది. కాబట్టి ఇలాంటి వాళ్లను ఉద్యోగనియామక సంస్థలు ఆశిస్తున్నాయి. వీటితోపాటు 'డేటా లిట్రసీ' ఏ ఉద్యోగసంస్థ అయినా సమాచారాన్ని తమ విలువైన ఆస్తిగా భావిస్తాయి. అలాంటి సమాచారాన్ని సేకరించి జాగ్రత్తగా భద్రపరిచి అవసరానికి సమర్థంగా వినియోగించాలి. ఈ నైపుణ్యాలు ఉన్న ఉద్యోగులను నియమించుకోవడానికి సంస్థలు ఆసక్తి చూపిస్తాయి. గోప్యతను పాటిస్తూ సమాచారాన్ని భద్రంగా నిక్షిప్తం చేయడం ముఖ్యమైన నైపుణ్యం. ఈ సామర్థ్యం ఉన్నవాళ్లు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించగలరని నమ్ముతున్నారు. ఈ దృక్పథంలో విజయానికి చేరువ చేసేదే. విమర్శనాత్మక నైపుణ్య దృక్పథం, సామర్థ్యం ఉన్నవాళ్లు వివిధ సంస్థలను, పరిస్థితులను వ్యక్తిగత అభిప్రాయాలు, పక్షపాతాల ఆధారంగా కాకుండా వాస్తవాల ఆధారంగా విశ్వసించగలరు. ఈ నైపుణ్యం ఉంటే ప్రశ్నించి నిజాన్ని వెలికి తీయగలిగే నేర్పు అలవడుతుంది. వివిధకోణాల్లో పరిశీలించి, విశ్లేషించి సమస్యలకు పరిష్కారాలకు కనుగొనగలుగు తారు. క్లిష్ట పరిస్థితులు ఎదురైనా నేర్పుగా బయటపడే మార్గాల గురించి ఆలోచించగలరని ఉద్యోగ సంస్థలు భావిస్తున్నాయి. నిరంతరం అభ్యాసనం, కుతూహలం వయస్సు, పనిచేసే రంగాలతో నిమిత్తం లేకుండా ప్రతిఒక్కరికి ఉండాల్సిందే. నేర్చుకోవాల్సిన తపన ఉంటే మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఎవరిని వారు తీర్చిదిద్దుకోగలుగుతారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ఉద్యోగాలను పదోన్నతులను సొంతం చేసుకోగలుగుతారు. ఎన్నిఅర్హతలు, అనుభవాలు గడించినా కొత్త విషయాలను నేర్చుకోవాలనే తపన లేకపోతే మొదలు పెట్టిన చోటే ప్రయాణం నిలిచిపోతుంది. ఈ నైపుణ్యం ఉన్నవాళ్లు మాత్రమేఅడ్డంకులను అధిగమించి అవకాశాలను సృష్టించుకోగలుగుతారు. ప్రభుత్వాలు విద్యను, ఉపాధి రంగాలను వ్యాపారీకరణ చేస్తున్నందున ఉద్యోగార్థులు ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ రంగాల్లో ఉద్యోగాన్ని సాధించాలంటే ఆకడమిక్ అర్హత, వృత్తి విద్యనైపుణ్యాలతోపాటు అదనంగా మారుతున్న అవసరాలకు అనుగుణంగా సాంకేతికనైపుణ్యాలు, యంత్రాలకు కూడా అసాధ్యమైన సాఫ్ట్‌స్కిల్స్‌ను వృద్ధి చేసుకొని ఈ పోటీ ప్రపంచంలో నిల దొక్కు కునేలా ప్రభుత్వాలు శిక్షణలు, నైపుణ్యాలను అందిస్తూ నిరుద్యోగులకు అండగా నిలబడాలి. ●



# గృహహింస నిరోధక చట్టంపై అవగాహన అవసరం

రామకిష్టయ్య సంగన భట్ల

భారతదేశంలో స్త్రీలపైన హింస రోజురోజుకీ పెరుగుతూనే ఉంది. ప్రభుత్వం ఎన్ని చట్టాలు చేసినా, న్యాయవ్యవస్థ బాధితులకు అండగా నిలబడుతున్నా, హింసకు గురయ్యే వారి సంఖ్య మాత్రం ఏమాత్రం తగ్గుముఖం పట్టడం లేదు. గృహహింస చట్టం చాలావరకు బాధితులకు న్యాయం చేకూరుస్తుంది. ఇది ఒక సివిల్ చట్టం. నేరం చేసిన వాళ్లను దండించడం కాకుండా బాధితులకు ఉపశమనం కల్పించే చట్టం. వేధింపులకు గురవుతున్న మహిళలకు రక్షణ కవచంగా ప్రభుత్వం మహిళలకు (43/2005 చట్టం)రక్షణ చట్టానికి 2005లో పార్లమెంట్ ఆమోదం తెలిపింది. గృహహింస నుండి మహిళల రక్షణచట్టం, 26 అక్టోబరు 2006 నుండి అమల్లోకి వచ్చింది. భార్యను వేధించే భర్తపైనే గృహహింస కేసు పెట్టడం కాదు, భర్తను వేధించే భార్యపై కూడా కేసు పెట్టవచ్చని సుప్రీంకోర్టు ఇటీవల తీర్పు ఇచ్చింది. ఒక వ్యక్తి శారీరక, మానసిక, ఆరోగ్యానికి హాని కలిగించే లేదా గాయపరిచే ప్రమాదానికి గురి చేసే ఎలాంటి చర్య అయినా గృహ హింస కిందకే వస్తుంది. అవతలి వ్యక్తి శారీరక, మానసిక, ఆర్థిక, లైంగిక, దాడుల్లో దేనికి గురి చేసినా అది గృహహింస కిందకే వస్తుంది. ఇలాంటి హింసకు గురవుతున్న వారు ముఖ్యంగా మహిళలకు చట్టం చాలా రక్షణ కల్పిస్తుంది. పురుషులకు కూడా ఈ చట్టం వర్తిస్తుందని చాలా మందికి తెలియనే తెలియదు. గృహ హింసకి గురైన మహిళ స్థానిక మహిళా కోర్టు, మహిళా పోలీసు స్టేషన్ లేదా ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వద్ద తనపై జరిగిన హింస గురించి వివరిస్తూ కేసు ఫైల్ చేయవచ్చు. నిందితులపై కేవలం క్రిమినల్ కేసులు మాత్రమే కాదు. సివిల్‌కేసుపెట్టే అవకాశం కూడా ఉంటుంది. గృహ హింస బాధితులు కేసు ఫైల్ చేయగానే ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎంక్వైరీ ప్రారంభిస్తారు. ఫిర్యాదు చేసిన వ్యక్తి దగ్గర సమాచారం సేకరించి ఆ తర్వాత జరిగిన సంఘటనల గురించి సాక్షులను ప్రశ్నించి రిపోర్ట్ తయారు చేస్తారు. ఈ రిపోర్ట్‌నే ఇన్సిడెంట్ రిపోర్ట్ అంటారు. గృహ హింస బారిన పడిన మహిళలకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం 2005లో గృహహింస నిరోధక



చట్టం తీసుకొచ్చింది. అంతేకాదు సెక్షన్ 498ఎ, 406,323, 354ల ప్రకారం గృహహింస కేసులో నిందితులకు శిక్షపడుతుంది. ఈ నిందితుల్లో ఆడవారు ఉంటే వారిపై కూడా ఈ చట్టం ద్వారా శిక్ష అమలు చేసే వీలుంటుంది. కేవలం వివాహం అయిన మహిళకే కాకుండా లివ్‌ఇన్ రిలేషన్ షిప్‌లో ఉండేవారికి కూడా గృహ హింస చట్టం రక్షణ కల్పిస్తోంది. పెళ్లయిన లేదా లివ్ ఇన్ రిలేషన్ షిప్‌లో ఉన్న స్త్రీని ఇల్లు వదిలి వెళ్లిపోవాలని హింసించడం కూడా గృహ హింస కిందకే వస్తుంది. ఈ చట్టం కింద ఎల్‌జిబిటీలకు కూడా రక్షణ ఉంటుంది. గృహ హింస జరిగిందని నిర్ధారించేందుకు దాన్ని ప్రత్యక్షంగా చూసిన వ్యక్తి వాంగ్మూలం, డాక్యుమెంటరీ ప్రూఫ్, ఆడియో, వీడియో ప్రూఫ్ వంటివి సాక్ష్యాలుగా పనికొస్తాయి. గృహ హింస చట్టం అనేది కేవలం వరకట్నం కోసమే కాకుండా ఎలాంటి సందర్భాల్లో అయినా ఎందుకోసమైనా ఒక వ్యక్తి తన కుటుంబంలోని మరో వ్యక్తి ముఖ్యంగా స్త్రీలను హింసిస్తే వారికి వర్తించేచట్టం. మానసికంగా, శారీరకంగా ఆర్థికంగా, సామాజికంగా ఎలా హింసించినా అది గృహ హింస కిందకే వస్తుంది. ఒక స్త్రీ వరకట్నం తీసుకురావాలని డిమాండ్ చేస్తూ అది తీసుకురానప్పుడు హింసిస్తే దానికి 498 ఎ కింద కేసు నమోదు చేస్తారు. న్యాయస్థానాన్ని ఆశ్రయించడానికంటే ముందు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ కార్యాలయంలో గృహహింస చట్టం కింద దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. అక్కడ దరఖాస్తు చేసుకున్న కేసులు న్యాయస్థానం వరకు వెళ్లకుండా కౌన్సిలింగ్‌లోనే పరిష్కారం అయ్యే అవకాశం ఉంది. మహిళలకు కొన్ని ప్రత్యేక హక్కులు ఉన్నాయి. 18ఏళ్లు నిండని బాలికను ప్రేమ పేరుతో తీసుకుని వెళ్లి వివాహం చేసుకుంటే సెక్షన్ 366 ప్రకారం యువకునికి 10 ఏళ్ల జైలు శిక్ష విధించవచ్చు. ఏ స్త్రీ అయినా భర్త బతికి ఉండగా మరో వ్యక్తిని వివాహం చేసుకోవడానికి వీల్లేదు. అలా వివాహం చేసుకుంటే నేరం. ముస్లిం మహిళల విషయంలో ఈ నిబంధన చెల్లదు. వివాహమైన ఏ మతానికి చెందిన మహిళ అయినా భర్తతోకాక మరో వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకోరాదు. మగవారిపై కూడా గృహ హింసజరగొచ్చు. అలాంటప్పుడు వారు వెంటనే ఈవిషయాన్ని స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసి ఎఫ్ఐఆర్ కాపీ తీసుకోవాల్సి ఉంటుంది. దీనికోసం మెడికల్ డాక్యుమెంట్స్ వంటి ఆధారాలు కూడా సమర్పించాల్సి ఉంటుంది. ●

# బిజెపి, బిఆర్ఎస్‌ల మధ్య కప్పదాట్లు ఎవరికి లాభం?

శ్రీనివాస్ గుండోజు

'రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండరు' ఈ స్టేట్మెంట్‌ను మొదలు ఎవరు కనిపెట్టారో తెలియదుకానీ, ఈ స్టేట్మెంట్‌ను ఆసరాగా చేసుకొని తమ కప్పదాట్లను సమర్థించుకుంటూ ఊసరవెల్లి సైతం సిగ్గుపడేలా రంగు మారుస్తూ, విలువలకు, సిద్ధాంతాలకు తిలోదకాలు ఇస్తూ తమ స్వార్థం కోసం షర్ట్ మార్చినంత తేలికగా పార్టీలు మార్చేస్తున్నారు నేటి రాజకీయ నాయకులు. గత కొంతకాలంగా తెలంగాణ రాష్ట్రంలోని బిజెపి టిఆర్ఎస్ (నేటి బిఆర్ఎస్)ల నాయకుల కప్పదాట్లను గమనిస్తే ఒక పార్టీ నాయకుని నాయకత్వం, సిద్ధాంతాలు నచ్చి ఆ పార్టీకి ఆకర్షితులై పార్టీ మారినవాళ్లు లేరనే విషయం సుస్పష్టంగా అర్థమవుతుంది. అయినా రాజకీయాల్లో విలువలను వెతుక్కోవడం, విలువల గురించి, సిద్ధాంతాల గురించి చర్చించుకోవడం మూర్ఖత్వమే అవుతుంది. ఇక గత కొంతకాలంగా బిజెపి, బిఆర్ఎస్‌ల మధ్య చోటు చేసుకుంటున్న రాజకీయ నాయకుల కప్పదాట్లు ఎవరికి లాభం? అనే విషయాన్ని చర్చిద్దాం. ఏదైనా ఒక పార్టీ నాయకుని నాయకత్వం, సిద్ధాంతాలు నచ్చి, ఆ పార్టీకి ఆకర్షితులై పార్టీ మారితే ఆ నాయకుడి చేరికను ప్రజలు సమర్థించే అవకాశాలున్నాయి. అలా కాకుండా వేల కోట్ల కాంట్రాక్టు కోసం మరేదో స్వార్థపూరిత స్వలాభం కోసంప్రజల విశ్వాసాన్ని తాకట్టుపెట్టి పార్టీ మారితే ఆ నాయకులకు ప్రజామోదం లభించకపోగా ప్రజల్లో ఆ నాయకునిపై విశ్వాసం సన్నగిల్లి రాజకీయ భవిష్యత్ అంధకారంలోకి వెళ్లే ప్రమాదం ఉంది. ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యాలుగా పలు మార్లు పార్టీలు మారి ఫేడ్ అవుట్‌అయి ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా ఉంటూ అంధకారంలోకి వెళ్లిపోయిన పలువురు సీనియర్ నేతలను మనం చూశాం. లెక్కకు మించి కప్పదాట్ల మూలంగా రాజకీయ నేతలకు అప్పటికప్పుడు ఒరిగే లబ్ధి కన్నా దీర్ఘకాలంగా జరిగే నష్టమే ఎక్కువ అని చరిత్ర తెలుపుతోంది. ఇక ఒక పార్టీని బలహీనపర్చడం కోసం ఆ పార్టీనుండి నేతల వలసలను ప్రోత్సహించి ప్రత్యర్థి పార్టీ మనుగడలో లేకుండా చేయడం అనే వ్యూహం కెసిఆర్ అపర చాణక్యతతో తెలంగాణలో విజయవంతంగా అమలైంది. ఈ వ్యూహంతో టిడిపిని రాష్ట్రంలో ఖాళీ చేసేసి, 19 మంది శాసనసభ్యులు కలిగిన రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష హోదా ఉన్న కాంగ్రెస్ పార్టీని బలహీనపరిచి నామరూపాలు లేకుండా చేశారు గులాబీ దళపతి. అయితే నాయకులలైతే నయాన్నో భయాన్నో తమ పార్టీలో చేర్చుకోగలిగారు కానీ ఆయా పార్టీల ఓటు బ్యాంకును నామరూపాలు లేకుండా చేయలేక పోయారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకును మాత్రం నశింపచేయలేకపోయారనే చెప్పాలి. ఇందుకు కాంగ్రెస్ గళాన్ని భుజాన వేసుకొని ప్రజల్లో తిరిగే నాయకులకు లభించే ప్రజాదరణే ప్రత్యక్ష సాక్ష్యాలుగా చెప్పవచ్చు. అయితే కెసిఆర్ అమలు చేసిన వలసల వ్యూహానికి సమాధానం ఇచ్చే స్థితిలో కాంగ్రెస్‌పార్టీ లేకపోడంతో వార్ వన్ సైడ్‌గా మారింది. ఈ వార్ వన్‌సైడ్ కావడంతో తెలంగాణలో కాంగ్రెస్‌కు ప్రత్యర్థిహోదా సైతం పోవడం. ఈ పరిస్థితులు బిజెపి గమనించి రాష్ట్రంలో కెసిఆర్ నాయకత్వానికి సవాలుగా మారే విధంగా వ్యూహాత్మకంగా తమబలాన్ని నానాటికీ పెంచుకోవడం జరుగుతూ వస్తోంది. ఈ క్రమంలోనే నేటి బిఆర్ఎస్, బిజెపి మధ్య ఆధిపత్య పోరు మొదలై నాడు కెసిఆర్ మాత్రమే అమలు చేసిన వలసల వ్యూహాన్ని నేడు బిజెపి అమిత్ షా నేతృత్వంలో గులాబీ పార్టీ నుండి బిజెపిలోకి వలసలు మొదలు పెట్టి గులాబీ దళపతికి చుక్కలు చూపుతూ వస్తోంది. ఇందుకు ప్రతిగా కెసిఆర్ నేతృత్వంలో సైతం వలసల వ్యూహాన్ని అమలు చేసి బిజెపి నుండి గులాబీ పార్టీలోకి చేరికలు జరుపుతూ కమలానికి సైతం కంటిపై కనుకులేకుండా చేయడం జరుగుతోంది. అయితే ఎప్పుడైనా వలసలు అనేవి ఏకపక్షంగా జరిగినప్పుడే చేరికలతో ఆ పార్టీకి ప్రజల్లో లాభం, విశ్వాసం పెరిగి ప్రత్యర్థి పార్టీ బలహీనపడుతుంది. అలా కాకుండా బిజెపి నుండి బిఆర్ఎస్‌కు, బిఆర్ఎస్ నుండి బిజెపికి పోటాపోటీ వలసలు జరుగుతున్నప్పుడు ఆ రెండు పార్టీలపై ఆ రెండు పార్టీల మధ్య కప్పదాట్లు దాటిన నాయకులపై సిద్ధాంతాలకు తిలోదకాలు ఇస్తున్న పార్టీలు నాయకులుగా ప్రజల్లో చులకన భావం ఏర్పడి ప్రజల చూపు మూడో ప్రత్యామ్నాయంవైపు సాగే అవకాశాలు లేకపోలేదని బిజెపి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గమనించాల్సిన అవసరం ఉంది. మునుగోడు ఉప ఎన్నికల జరుగుతున్న ప్రస్తుత తరుణంలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీల మధ్య చోటు చేసుకుంటున్న నాయకులు పోటాపోటీ కప్పదాట్లతో ఆ రెండు పార్టీలపై ప్రజల్లో చులకన భావం ఏర్పడి ఓటర్ చూపు కాంగ్రెస్ వైపు కొనసాగే అవకాశాలను కొట్టిపారేయలేం. అదే జరిగితే రేవంత్ నాయకత్వాన్ని బలహీనపరచాలనే కాంగ్రెస్‌లోని ఓ వర్గానికి చెందిన నాయకులకు చుక్కెదురు కావడం తథ్యం. అంతే కాకుండా బిజెపి, బిఆర్ఎస్‌లు కలిసి టిపిసిసిగా రేవంత్ రెడ్డి సమర్థతకు బహుమానంగా మునుగోడును అప్పగించినట్లే అవుతుంది. మొత్తం మీద బిజెపి, బిఆర్ఎస్‌ల మధ్య చోటు చేసుకుం టున్న మితిమీరిన కప్పదాట్లతో ఆ ఇరుపార్టీలకు లాభం కంటే నష్టమే అధికమని చెప్పవచ్చు. ●



# గుంటూరు వార్త



గోరంట్ల నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ పనులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

## క్రీడాకారులను ప్రోత్సహించేందుకే జగనన్న క్రీడా సంబరాలు

**గుంటూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధి:** క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్నజగనన్నక్రీడా సంబరాలు2022 పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడాసంబరాలు 2022 లోకబడ్డీ, వాలీబాల్, బా ్యడ్మింటన్ (సింగిల్స్, డబుల్స్) పురుషులు,మహిళలకు, మెన్స్ క్రికెట్ పోటీలకు నియోజకవర్గ స్థాయిలోజట్లను ఎంపిక చేసిజిల్లాస్థాయిలో పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ, స్థానాల్లోనిలిచిన నియోజకవర్గ జట్లను రాష్ట్రస్థాయి పోటీలకు పంపటం జరుగుతుందన్నారు. గ్రామస్థాయి నుంచి క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో క్రీడాసంబరాలు 2022 ను నిర్వహించటం జరుగుతుందన్నారు. విజేతలైన జట్లకు రూ.50లక్షల వరకు నగదు బహుమతులు అందించనున్నామన్నారు.. కార్యక్రమంలో స్టెప్ సిఇఒ వెంకట నారాయణ, జిల్లా క్రీడా పాధికారిక సంస్థ చీఫ్ కోచ్‌మహేష్, జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ సుమయాఖాన్, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి, డిసిహెచ్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ హనుమంతరావు , యూత్ సర్వీసెస్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, స్టెప్ మేనేజర్ రాధిక పాల్గొన్నారు.

## లాలాపేట సీఐపై సస్పెన్షన్ వేటు

గుంటూరు క్రైం, అక్టోబరు 25, ప్రభాతవార్త: గుంటూరు లాలాపేట పోలీసు స్టేషన్ సీఐ ప్రభాకర్‌పై అధికారులు సస్పెన్షన్ వేటు విధించారు. విధులు పట్ల నిర ్లక్ష్యంగా వ్యవహరించారని అతనిపై క్రమశిక్షణ చర్యలు చేపట్టారు. ఇటీవల స్టేషన్ పరిధి ఏటుకూరు రోడ్డులో రమేష్ అనే రౌడీ షీటర్ హత్యకు గురైనాడు. రౌడీషీటర్ల కదలికలపై నిఘా కొరవడటం వల్లనే ఈ సంఘటన జరిగిందని ఉన్నతాధికారులు భావించారు. ఈ నేపథ్యంలో సీఐతో పాటుగా ఎస్‌బీ ఏఎస్సై చంద్రశేఖర్‌పై కూడా క్రమశిక్షణ చర్యలకు అధికారులు ఉపక్రమించారు. ఇరువురిని విధుల నుంచి తప్పిస్తూ ఉన్నతాధికారులు సోమవారం ఆదేశాలు జారీ చేశారు. ఈ సంఘటన పోలీసు వర్గాలను ఉలికిపాటుకు గురిచేసింది.

## గృహసముదాయాల్లో మౌలిక వసతులు పూర్తిచేయాలి

**గుంటూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధి:** పట్టణ ప్రాంతాల్లోనిర్మించిన జగనన్న నగర్ (టిడ్కో) గృహ సముదాయాల్లో మౌలిక సౌకర్యాలపనులు త్వరితగతిన పూర్తిచేసిడిసెంబర్ నాటికి లబ్దిదారులకుపంపిణీ చేసేలాచర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని అడవితక్కెళ్లపాడులోని జగనన్న నగర్ గృహసముదాయాల్లోజరుగుతున్న మౌలిక సౌకర్యాలపనుల పురోగతిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.. పనుల పురోగతిపై టిడ్కో నగరపాలక సంస్థ , విద్యుత్ శాఖాధికారులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడారు.. సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జగనన్ననగర్ వసతి గృహ సముదాయాల్లో డ్రెయిన్లు, రోడ్లు, విద్యుత్ సౌకర్యం, మంచినీరు ఇతర మౌలిక సదుపాయాల పనులు సంబంధితశాఖాల అధికారులు సమన్వయంగా పూర్తిచేయాలన్నారు. డిసెంబర్ నాటికి లబ్దిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు..కార్యక్రమంలోఏపి టిడ్కో ఎస్‌ఇ ఎం.సిహెచ్ కోటేశ్వరరావు, ఇఇ ప్రసాదరావు, డిప్యూటీ ఇఇ మధు, ఎఇ ఆర్‌వేణుగోపాల్, సిఎల్టీసీ సుదాకర్, ఎస్ పిపి ప్రదీప్, నగరపాలక సంస్థడిప్యూటీ కమీషనర్ శ్రీనివాసరావు, ఎస్ ్ఇ వీరభాస్కర్, ఇఇ శాంతిరాజు, డిప్యూటీ ఇఇ అనీఫ్, ఎఇ రాము, పబ్లిక్ హెల్త్ ఇఇ శ్యామ్, విద్యుత్ శాఖ ఇఇ శ్రీనివాసరావు,ఎఇ కెవి సుబ్బారావు, డిఇఇ డి.రాజమోహన్‌రావు, ఎడిఇలుపాల్గొన్నారు.



అడవితక్కెళ్లపాడులోని జగనన్న నగర్ గృహసముదాయాల్లో మౌలిక వసతుల కల్పన పురోగతిపై అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

## జిల్లాలో మాతృమరణాల నివారణకు చర్యలు

**గుంటూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధి:** జిల్లాలో మాతృమరణాలు నివారించేందుకు గర్భిణీ మహిళలు ముఖ్యంగా రక్తహీనత ఉన్న గర్భిణీల ఆరోగ్యంపై సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు క్షేత్రస్థాయిలో వైద్యసిబ ్బందితో నిరంతరం పర్యవేక్షిస్తూ మెరుగైన వైద్యసేవలుఅందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారులను ఆదేశించారు.. మంగళవారం కలెక్టరేట్‌లోని విసి సమావేశమందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి మాతృ మరణాలసమీక్షా కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలోగత మూడు నెలల కాలంలో మందపాడు, కాకుమాను, దుగ్గిరాల, వెనిగండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో జరిగిన మాతృమరణాలపై సంబంధిత వైద్య అధికారులతోజిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి పూర్తిస్థాయిలో సమీక్షించి భవిష్యత్‌లోఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై వైద్యఅధికారులతో చర్చించారు.. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పరిరక్షించేందుకు, వారు సుఖంగా ప్రసవించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలను ప్రవేశ పెట్టిందని, వాటిని క్షేత్రస్థాయిలోసక్రమంగా అములచేస్తేనే ప్రభుత్వం లక్ష్యం నెరవేరుతుందన్నారు. గర్భిణీలు, స్త్రీలు ప్రసవాల కోసం వెళ్లినపుడు వారు నివసించే ప్రాంతంలోని వైద్య అధికారులు అక్కడ ఉన్న వైద్యఅధికారులకు సమాచారం అందించటం తోపాటు వారు రెగ్యులర్‌గా అక్కడ వైద్యసేవలు పొందేలా సమన్వయం చేసుకోవాలన్నారు. మాతృమరణాలపై కారణాలను విశ్లేషించి భవిష్యత్‌లోఇదేతరహాగామరణాలు జరగకుండా మెరుగు పరుచుకోవాల్సి వైద్యసేవలపై నిపుణులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖపై జరిగిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడారు.. ఫ్యామిలీ డాక్టర్ విధానం కార్యక్రమం ప్రభుత్వం జారీ చేసిన మార్గదృకాల ప్రకారం సక్రమంగా నిర్వహించాలన్నారు. క్షేత్రస్థాయిలో ఉన్నచిన్న చిన్న సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. సమావేశంలోజిల్లా వ్యై ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ సుమయాఖాన్, జిజిహెచ్‌సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి, డిసిహెచ్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ హనుమంతరావు, ఎన్సీడి పీఓ డాక్టర్ శ్రావణ్‌కుమార్, డిఇఒ డాక్టర్ కెవిసుబ్బారావు, 104 జిల్లా అధికారి రాఘవ, జిల్లా మలేరియా అధికారి సుబ్బరాయం, డిఎస్ఒ డాక్టర్ లక్ష్మానాయక్, డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ అన్నపూర్ణ, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ జయరామకృష్ణ, జిజిహెచ్ వైద్యులు డాక్టర్ జయంతి, సంధ్య,సుమ, సౌజన్య, సుధీర్‌బాబు పాల్గొన్నారు.



## వర్షాలకు తగ్గిన పత్తి దిగుబడి

### క్వింటాకు రూ14వేలు ఇవ్వాలి: ఆదర్శ రైతు షేక్ ఖాదర్‌వలి

చిలకలూరిపేట,అక్టోబరు25,ప్రభాతవార్త: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ప్రత్తి దిగుబడి బాగా తగ్గిపోయిందని, కాయలన్ని రాలిపోయాయని ఎకరాకు 10నుంచి 15 క్వింటాళ్లు రావలసిన ప్రత్తి 3నుంచి 5 క్వింటాళ్ళు మాత్రమే వచ్చే పరిస్దితి ఉందని వేలూరు గ్రామానికి చెందిన ఆదర్శ రైతు షేక్ ఖాదర్‌వలి అన్నారు. ఒక్కొక్క ఎకరాకు రూ60వేలు పెట్టుబడి పెట్టినట్లు తెలిపారు. తాను గత 40 సంవత్సరాలుగా పొలం కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తూ అనేకమార్లు ఆదర్శ రైతుగా అవార్డు పొందటం జరిగిందన్నారు. ఈ సంవత్సరం అధిక వర్షానికి దిగుబడి పూర్తిగా తగ్గినందున ప్రభుత్వం ఆ పండిన మూడునుంచి 5క్వింటాళ్లకు క్వింటా ఒక్కింటికి రూ14వేలు వంతున మార్క్‌ఫెడ్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయించే విధంగా చర్యలు తీసుకోవలసినదిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజినికి విజ్ఞప్తి చేసారు. ఉమ్మడి గుంటూరు ప్రకాశం జిల్లాలో 75శాతం మంది కౌలు రైతులు ఉన్నారని, ప్రభుత ్వం ఆ రేటుకు పండించిన పంటను కొనకపోతే కౌలు రైతులు జీవితంలో కోలుకోలేని స్దితిలోకి వెళతారని ఆదర్శ రైతు ఖాదర్‌వలి ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో ప్రతి గ్రామం తిరుగుతూ రైతులందరికి చేదోడు వాదోడుగా ఉంటూ పంటను పండించే విధానంలో మెళుకువలు చెప్పే తనకే ఈ సంవత్సరం పూర్తి స్దాయిలో నష్టపోయే స్దితిలో ఉన్నానని ఈ సందర్బంగా వివరించారు. 1991-92 సంవత్సరంలలో పంటను రికార్డు స్దాయిలో పండించినందుకు జిల్లా స్దాయిలో ఉత్తమ రైతు అవార్డును అందుకున్నానన్నారు. 1994లో కందిపంటను అత్యధికంగా పండించి ప్రదమ బహుమతిని గెలుచుకున్నామన్నారు. 1996లో వ్యవసాయ విజ్ఞాన ప్రశ్నావళి పోటీలలో గెలుపొంది అప్పటి హోంమంత్రి ధర్మారావు చేతులమీదుగా బహుమతి పొందానని తెలిపారు. 1997నుంచి 2002 వరకు వరుసగా 5 సంవత్సరాలపాటు జిల్లా ఉత్తమ రైతుగా అవార్డులు ప్రశంసాపత్రాలు అందుకున్న ఆదర్శరైతు షేక్ ఖాదర్‌వలి ఈ సంవత్సరం తాను పండించిన పంటవలన జరిగిన నష్టాన్ని ప్రభుత్వం ఆదుకోవలసినదిగా కోరారు. జిల్లాలోని రైతులందరి పరిస్దితి ఈ విధంగానే ఉందని, స్దానిక మంత్రి విడదల రజిని ముఖ్యమంత్రితో మాట్లాడి నియోజకవర్గ పరిధిలోని రైతులకు నష్టపరిహారం ప్రభుత్వం నుంచి నష్టపరిహారం ఇపి ్పంచవలసినదిగా ఖాదర్‌వలి కోరారు.



## అదుపుతప్పిన స్కూల్ బస్సు

**9 మంది విద్యార్థులకు గాయాలు**

**అధికారుల నిర్లక్ష్యంపై ప్రజలు ఆందోళన**

**మాచర్ల, అక్టోబరు 25 ప్రభాతవార్త:** అసలే సింగిల్ రోడ్డు.. తరచూ ఈ మార్గంలో ప్రమాదాలు సర్వ సాధరణమే.. చర్యలు తీసుకోవాలని కోరినా పట్టించుకునే అధికారే కరువయ్యారు.. ఎప్పుడు ఎటువంటి వార్త వినాల్సి వస్తుందోనని మండల ప్రజలు భయపడుతూనే ఉన్నారు.. మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణ నష్టం జరగనప్పటికీ మండల ప్రజల్లో భయం మరింత రెట్టింపయింది.. ఇది రెంటచింతల - గోలి రహదారి పరిస్థితి.. స్వల్ప గాయాలతో బయటపడ్డ విద్యార్థులుమండల కేంద్రమైన రెంటచింతల నుంచి గోలి వరకు రోడ్డు ప్రమాదభరితంగా మారింది. సింగిల్ రోడ్డు కావడంతో రోడ్డు ప్రమాదాలు షరా మూములుగా మారాయి. కాగా గోలి నుంచి రెంటచింతలలోని రామకృష్ణ గురుకులం పాఠశాలకు స్కూల్ బస్సులో దాదాపు 30 మంది దాకా వెళ్తున్నారు. రోజు మాదిరిగానే మంగళవారం కూడా వీరు పాఠశాలకు వెళ్లారు. 29 మంది విద్యార్థులకు తిరుగు పయనమైన స్కూల్ బస్సు మిట్టగుడిపాడు వద్ద రాగానే ఎదురుగా గొర్రెలు రావడంతో డ్రైవర్ బస్సును కాస్త మార్జిన్ పక్కకు తీశారు. అయితే వర్షాలు దెబ్బకు మార్జిన్ తడిసిపోయి ఉండడంతో ఒక్కసారిగా కుంగిపోయి బస్సు పక్కనే ఉన ్న పొలంలో పడింది. ఈ సంఘటనలో 9 మంది విద్యార్థులకు గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న రెంటచింతల ఎస్ఐ సమీర్‌బాషా సంఘటనా ప్రదేశానికి చేరుకొని గాయపడిన వారిని మెరుగైన చికిత్స నిమిత్తం గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేశారు. ప్రాణనష్టం జరగకపో వడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఇప్పటికైనా అధికారులు ఈ రహదారికి మరమ్మత్తులు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.





## 30న జిల్లా టెబుల్ టెన్నిస్ జట్టు ఎంపిక

**గుంటూరు స్పోర్ట్స్, అక్టోబర్ 25, ప్రభాతవార్త : ది** గుంటూరు జిల్లా టెబుల్ టెని ్నస్ సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 10నుంచి 13వరకు స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలోని ఇండోర్ స్టేడియంలో జరగబోవు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెబుల్ టెన్నిస్ పోటీల్లో పాల్గొనే గుంటూరు జిల్లా జట్టు ఎంపిక ఈనెల 30న ఉదయం 9గంటల నుండి జరుగుతాయని సంఘం అధ్యక్షులు నడింపల్లి వెంకట గురుదత్ తెలిపారు.10 నుంచి 19సంవత్సరాల వరకు వివిధ కేటగిరిల్లో ఎంపికజరుగుతుందని,ఆసక్తిగల క్రీడాకారులు హాజరుకావలసిందిగా నిర్వాహకులు కోరుతున్నారు.మరిన్ని వివరాలకు కె.ఎస్.ఎన్.రాజు లేదా నరసింహారావు లను 9848298333లలో సంప్రదించవచ్చున్నారు.

## జాతీయస్థాయి మారథాన్‌లో ఎస్ఆర్ఎం విద్యార్థుల ప్రతిభ

### --ప్రధమ స్థానంలో నిలిచి రూ.2లక్షలు నగదు బహుమతి కైవసం

**మంగళగిరి, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** పూనే నగరంలో ఈనెల 14నుంచి మొదలైన జాతీయ స్థాయి వోయిస్ టెక్నాలజీ ఇన్నోవేషన్ మారథాన్-2022 పోటీల్లో ఆంధ్రప్రదేశ్ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ విద్యార్థులు విశాల్,అకాంక్షలు విశేషమైన ప్రతిభను కనబరిచి విన్నర్ ్సగా నిలిచారు.రూ.2లక్షల నగదు బహుమతి తోపాటు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను అందుకున్నారు.ఇంజనీరింగ్ విద్యార్థుల్లో దాగి ఉన్న సాంకేతికపరమైన సృజనాత్మకతను వెలికి తీసేందుకు వోడా ఫోన్ ఇండియా, వోయిస్,కనెక్టింగ్ డ్రీమ్స్ ఫౌండేషన్లు సంయుక్తంగా టెక్నాలజీ మారథాన్-2022 పోటీలను నిర్వహించాయి.దేశం నలుమూలల నుండి 560టీమ్‌లు పోటీల్లో పాల్గొన్నాయి.ఏపి ఎస్ఆర్ఎం వర్సిటీ తరుపు కంప్యూటర్స్ సైన్ ్స ఇంజనీరింగ్ మూడో సంవత్సరం విద్యార్థులు విశాల్ కుమార్ సింగ్,అకాంక్ష పాటిల్‌లు పోటీలకు హాజరయ్యారు.మూడు దశల్లో జరిగిన ప్రాజెక్టు ప్రెజెంటేషన్,క్వశ్చన్స్ అండ్ అన్సర్స్,రివ్యూస్ పోటీల్లో వీరిద్దరూ అద్భుతమైన ప్రతిభను కనబరిచి ప్రధమ స్థానాన్ని కైవశం చేసుకున్నారు.నిర్వాహకులు వీరికి రూ.2లక్షల నగదు,జ్ఞాపికలను అందజేశారు.విజేతలైన విశాల్,అకాంక్షలను మంగళవారం యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ పి.సత్యనారాయణన్,వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్ కె. అరోరా,రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్‌కుమార్‌లు అభినందించారు.





## అగ్నిప్రమాదంపై విచారణ చేపట్టిన పోలీసులు

**గుంటూరు క్రైం, అక్టోబరు 25, ప్రభాతవార్త:** స్థానిక ఏటుకూరు రోడ్డులోని ప్లాస్టిక్ వ్యర్థాల గిడ్డంగిలో మంగళవారం అగ్నిప్రమాదం జరిగింది. ఒక్క సారిగా మంటలు ఎగిసి పడటంతో ఆర్పడానికి అగ్నిమాపకశాఖ సిబ్బంది నానాతంటాలు పడ్డారు. విషయం తెలిసిన వెంటనే అగ్నిమాపకశాఖ అధికారులు, సిబ్బంది నాలుగు శకటాలతో అక్కడకు చేరుకున్నారు. ప్రమాదంలో రూ.లక్షల్లో ఆస్తినష్టం జరిగినట్లు సమాచారం. సంఘటనపై లాలాపేట పోలీసులు విచారణ చేపట్టారు. విద్యుదాఘాతం వల్ల జరిగిందా? లేక కావాలనిచేశారా? అనే కోణంలో విచారణ చేపట్టినట్లు తెలిసింది. పెద్ద ఎత్తున పొగలు రావడంతో ఏమైనదో తెలియక స్థానికులు ఆందోళణ చెందారు. దీపావళి టపాసుల దుకాణం కాదని తెసుకుని అధికారులతో పాటుగా స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

## 31న విజ్ఞాన్‌వర్సిటీకి నోబెల్ గ్రహీత రాక

**పొన్నూరు,అక్టోబరు 25 ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీకు ఈ నెల 31 న నోబెల్ బహుమతి గ్రహీత డాక్టర్ సర్ రిచర్డ్ జే.రాబర్ట్స్ రానున్నారని వర్సిటీ వైస్ చాన్సలర్ కార్యాలయం మంగళవారం తెలిపింది.డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ,బయోఇన్ఫర్మాటిక్స్,స్కూల్ ఆఫ్ బయోటెక్నాలజీ అండ్ ఫార్మాసూటికల్స్ సైన్సెస్ విభాగాల ఆద్వర్యంలో మూడురోజుల పాటు జరగనున్న ఫ్రాంటీర్స్ ఇన్ న్యూట్రిషన్,మెడికల్ జీనోమిక్స్ అండ్ డ్రగ్ డిస్కవరీ (ఇన్‌బిక్స్22) అనే అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌కు నోబెల్ బహుమతి గ్రహీత డాక్టర్ సర్ రిచర్డ్ జే.రాబర్ట్స్ ముఖ్య అతిధిగా హాజరవుతారని వీసీ కార్యాలయం తెలిపింది.ఈయనతో పాటు బెంగుళూరులోని ఐఎస్‌సీ మాజీ డైరెక్టర్,బైరాక్ చైర్మన్,పద్మభూషణ్ అవార్డు గ్రహీతీ ప్రొఫెసర్ జీ.పద్మనాభన్ కూడా ముఖ్య అతిధిగా రానున్నారని పేర్కొంది.అంతేకాకుండా ఈ కార్యక్రమానికి గౌరవ అతిధులుగా యూఎస్‌ఏ కొలంబస్‌లోని ఓహియో స్టేట్ యూనివర్సిటీ ప్రొపెసర్ డీ.పీ.ఎస్.వర్మ,హైదరాబాద్ లోని సీడీఎఫ్‌డీ డైరెక్టర్ డాక్టర్ కె.తంగరాజ్,మలేసియాలోని యూనివర్సిటీ మలేసియోకేలాంతన్ డైరెక్టర్ ప్రొఫెసర్ అవెంగ్ ఏహ్‌రాక్,ఫిలిప్పైన్స్‌లోని ఐఆర్ఆర్ఐ రీసెర్చ్ యూనిట్ లీడర్ డాక్టర్ శ్రీనివాసులు,యూఎస్‌ఏలోని జీనోమిక్స్ ప్రసిడెంట్,సీఈవో డాక్టర్ రత్నగిరి పోలవరపు,యూఎస్‌ఏ లోని జాన్స్ హోప్‌కిన్స్ యూనివర్సిటీ డాక్టర్ చంద్రశేఖరన్,అస్సాంలోని నార్త్ ఈస్ట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ జీ.నరహరిశాస్త్రి,న్యూడిల్లీలోని ఎన్ఐపీజీఆర్ సైంటిస్ట్ డాక్టర్ గీంతాంజలీయాదవ్,బెనారస్ హిందూ యూనివర్సిటీ డాక్టర్ చందన బసు వస్తారని వెల్లడించింది.ఇన్‌బిక్స్ 22 అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌కు సంబంధించిన బ్రౌచర్‌ను విజ్ఞాన్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు,ఆయా విభాగాల డీన్లు,అధిపతులు మంగళవారం ఆవిష్కరించారు.



విజ్ఞాన్ యూనివర్సిటీలో బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

## యార్డుకు 16వేలకు పైగా మిర్చిబస్తాల రాక

**గుంటూరు,అక్టోబర్ 25,ప్రభాతవార్త :** గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 16,110 బస్తాల మిర్చి మంగళవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 17,181 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 9,177 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.11,500నుంచి 26,000వరకు,ఐదవ నంబర్ రకం రూ.20,500 వరకు,341 నంబర్ రకం రూ.19,000 నుంచి 21,500 వరకు, తేజ రకం రూ.10,500నుంచి రూ.23,500వరకు, బాడిగ రూ.14,000 నుంచి 27,800వరకు,తాలురకం రూ.5,000 నుంచి రూ.13,500 వరకు ధరపలికింది.

# మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలి

**తాడేపల్లి, అక్టోబరు 25, ప్రభాతవార్త:** గాన కోకిల పార్వతి మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని బాపట్ల పార్లమెంట్ సభ్యుడు నందిగం సురేష్ అన్నారు. సంగీత దర్శకుడు కోటి న్యాయనిర్ణేతగా జి తెలుగు సరిగమపలో ప్రథమస్థానం పొందిన గాన కోకిల పార్వతి మంగళవారం ఎంపి నందిగం సురేష్ దంపతులను ఉద్దండరాయనిపాలెంలోని ఆయన నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ పార్వతి మరిన్ని కార్యక్రమాల్లో పాల్గొని ప్రజల మన్ననలు పొందాలన్నారు. ఈ సందర్భంగా పార్వతిని నందిగం సురేష్ దంపతులు దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్య క్రమంలో ప్రియదర్శిని ఈవెంట్ మేనేజర్ విక్రమ్ శివ పాల్గొన్నారు.



గాన కోకిల పార్వతిని శాలువాతో సత్కరిస్తున్న ఎంపి నందిగం సురేష్

# పంటను ఈ క్రాప్ బుకింగ్‌లో నమోదు చేయించుకోవాలి

**చెరుకుపల్లి, అక్టోబరు 25, ప్రభాతవార్త:** ప్రతి ఒక్క రైతు తమ భూమిని ఈ క్రాప్ బుకింగ్ నమోదు చేయించుకోవాలని ఆర్‌డిఓ జె పార్ధసారధి అన్నారు. మంగళవారం మండలంలోని పొన్నపల్లి, నడింపల్లి, కనగాల, గుళ్ళపల్లి గ్రామాల పరిధిలోని పలు ప్రాంతాలోని పంట పొలాలను ఆయన పరిశీలించి సంబంధిత రైతులతో మాట్లాడారు. ప్రభుత్వం యొక్క ఈ క్రాప్ బుకింగ్ నమోదు ప్రక్రియను సద్వినియోగం చేసుకుంటు న్నారా లేదా, సంబంధిత రెవెన్యూ అధికారులు సహకరిస్తున్నారాలేదా అని రైతులను అడిగి తెలుసుకుని ఆయా రైతుల ఈ క్రాప్ బుకింగ్‌ను పరిశీలించారు. అనంతరం రెవెన్యూ సిబ్బందికి, రైతులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం నుంచి రైతులకు అందిస్తున్న ప్రతిపథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు తగిన రీతిలో అవగాహన కల్పించి ప్రభుత్వ ఫలాలను రైతులకు రెవెన్యూ సిబ్బంది అందేలా చూడాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ ప్రశాంతి, డిటి నిరంజన్, విఆర్‌ఓలు, రమేష్‌రెడ్డి, స్వాతి, విఆర్‌ఎలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు సామూహిక ఎలుకల మందుపంపిణీ

**కొల్లూరు, అక్టోబరు 25, ప్రభాతవార్త:** సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం రైతుభరోసా కేంద్రాలలో ప్రారంభించబడుతుందని మండల ఎఓ వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని రైతులందరూ తమ పరిధిలోని రైతు భరోసా కేంద్రాల్లో ఎలుకల నివారణ మందును బుధవారం పంపిణీ చేస్తారన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**నిజాంపట్నం, అక్టోబరు 25, ప్రభాతవార్త:** వ్యాధులు ప్రభల కుండా ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని కూచినపూడి పిహెచ్‌సి డాక్టర్ ఉషారాణి తెలిపారు. మంగళ వారం అడవులదీవి సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన ఫ్యామిలీ ఫిజిసియన్ కార్యక్రమం లో భాగంగా పలువురికి వైద్యపరీక్ష లు నిర్వహించారు. ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యక్తిగత పరిశు భ్రతకు ఎంత ప్రాధాన్యత విస్తావో అలాగే పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. విష జ్వరాలు ప్రభల కుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. పాఠశాలలను, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ మురళి, ఎఎన్‌ఎం, ఎంఎల్‌హెపి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



అడవులదీవి సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన ఫిమిలీ ఫిజీసియన్ కార్యక్రమంలో వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ ఉషారాణి

# పారిశ్రామిక వేత్త వేములపల్లి పుట్టినరోజు వేడుకలు

**కొల్లూరు, అక్టోబరు 25, ప్రభాతవార్త:** ప్రముఖ పారిశ్రామికవేత్త ఎల్ఐడిఐపిఎల్ అదినేత వేములపల్లి రవికిరణ్ పుట్టినరోజు వేడుకలను మండలంలోని జువ్వలపాలెంలోని ఆయన నివాస గృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జువ్వలపాలెం గ్రామంలో సుమారు 1000 మంది బిసి, ఎస్‌సి, ఎస్‌టి మహిళలకు దుస్తులను, ఉన్నతపాఠశాలలో చదువుతున్న 100 మంది విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. దోనేపూడి పిఎసిఎస్‌కు రూ.55వేల విలువైన కంప్యూటర్‌ను అందజేశారు. పరిసర గ్రామాల ప్రజలు పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొని రవికిరణ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కనగాల మధుసూధనప్రసాద్, నాదెళ్ల నరేంద్రబాబు, వేములపల్లి సత్యశ్రీనివాసరావు, వేములపల్లి రాఘవేంద్ర, వేములపల్లి రత్నగోపాలరావు, వేములపల్లి శ్రీనివాసరావు, కొత్తపల్లి శ్రీధర్, తదతరులు పాల్గొన్నారు.



# కృష్ణా నదిలో నీటి కుక్కల హల్‌చల్

తాడేపల్లి, అక్టోబరు 25, ప్రభాతవార్త: మండలంలోని సీతానగరం పుష్కరఘాట్ సమీపంలో కృష్ణానదిలో నీటి కుక్కలు మంగళవారం ప్రత్యక్షమయ్యాయి. వీటిని చూడటానికి స్థానికులు ఆసక్తి చూపుతున్నారు. నీటి ప్రవాహం తక్కువగా ఉన్నపుడు మాత్రమే ఇలా వస్తుంటాయని భారీగా ఉన్నపుడు కనిపించవని స్థానికులు చెబుతున్నారు. నీటిలో వేగంగా దూసుకెళ్ళే నీటి కుక్కలు శబ్దాలను గ్రహిస్తాయని, ఏదైనా వినిపిస్తే వెంటనే నీటిలో మునిగి గంటల తరబడి బయటకు రావని స్థానికులు తెలుపుతున్నారు.

# పివిసి మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశం

**గుంటూరు, అక్టోబర్ 25, ప్రభాత వార్త:** పల్నాడుజిల్లా పిడుగురాళ్లలో పివిసి పైపుల మాన్యుఫ్యాక్చర్స్ అసియేసియేషన్ ఆధ్వర్యంలో దీపావళి సందర్భంగా ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఇక్కడి పివిపి పైపుల వ్యాపారం విశ్లేషణలు సమీక్షించారు. ఇక్కడి ఉగాది పైప్స్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమలో అసోసియేషన్ అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు బాదం గాంధీ, రామకృష్ణారెడ్డి తదితరులు ఘనంగా సత్కరించారు. అధినేత గుర్రం శ్రీనివాసరావు, గుదె వెంకటేశ్వర్లు , గుర్రం హనుమంతరావు, అరుణ, హనుమంతరావు మాస్టర్, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బైరా కోటమ్మకు మర్రి రాజశేఖర్ నివాళి

**చిలకలూరిపేట, అక్టోబరు25, ప్రభాతవార్త:**

వైసిపి సీనియర్ నాయకుడు బైరా వెంకటకోటి తల్లి కోటమ్మ మంగళవారం మృతి చెందారు. కాగా ఆమె భౌతిక కాయానికి చిలకలూరిపేట మాజీ శాసనసభ్యుడు, కృష్ణ, యన్‌టిఆర్ జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ పూల మాలవేసి నివాళులు అర్పించారు. బైరా వెంకటకోటిని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. రాజశేఖర్‌తో పాటు పార్టీ నాయకులు ఇమ్మడి జానకీపతి, గేరా లింకన్, గ్రంధి ఆంజనేయులు, హిదయతుల్లా, సాతులూరి కోటి, గోపతోటి జాన్, పేర్ల శరత్‌చంద్, రావూరి దాసు, సయ్యద్ జమీర్, షేక్ హమద్, షేక్ నాగూర్, షేక్ మహబుల్లా తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

# కార్తీకమాసం సందర్భంగా తీరంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు

**బాపట్లరూరల్, అక్టోబర్25, ప్రభాతవార్త:** రానున్న కార్తీక మాసం సందర్భంగా సముద్రతీరానికి వచ్చే భక్తులకు, పర్యాటకులకు ఎటువంటిం అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం కార్తీకమాసంలో తీరంలో తీసుకోవల్సిన జాగ్రత్తల పై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ కార్తీమాసాన్ని పురస్కరించుకుని సూర్యలంక సముద్రతీరానికి జిల్లా నుంచే కాక చుట్టుపక్కల జిల్లాల నుంచి కూడా భక్తులు, పర్యాటకులు సూర్యలంక, ఓడరేవు ప్రాంతాల్లో పుణ్య స్నానాలు అచరించడా నికి అధికసంఖ్య లో వస్తుంటారన్నారు .తీరానికి వచ్చేటువంటి భక్తులకు, పర్యాటకులకు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. సముద్రతీరం లో ప్రతి 50 మీటర్లను ఒక సెక్టారుగా విభజించుకుని రోప్, లైఫ్ జాకెట్‌లు ధరించిన పోలీసు సిబ్బంది మరియు, గజ ఈతగాళ్ళను ఏర్పాటు చేయాలన్నారు. నిర్ధిష్ట లోతును గుర్తించ అప్రదేశం దాటి లోపలికి ఎవ్వరూ వెల్లకుండా సముద్రంలో గజ ఈతగాళ్ళను ఏర్పాటు చేయాలన్నారు. నిర్ధిష్ట లోతులో బోట్ల ద్వారా పోలీసు అధికారులు నిరంతరం పర్యవక్షిస్తూ ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు ప్రజలు హ్యాండ్ మైక్‌ల ద్వారా హెచ్చరిస్తూ ఉండాలన్నారు. ప్రమాద సూచిక బోర్డులను కూడా ఏర్పాటు చేయాలన్నారు. సూర్యలంకలో 10 మంది గజ ఈతగాళ్ళను ప్రస్తుతం వినియోగిస్తూన్నామని వార సంఖ్యను మరింతగా పెంచాలన్నారు. పబ్లిక్, అడ్రస్ సిస్టమ్‌ద్వారా ప్రజలకు అర్ధమయ్యే విధంగా సూచనలు చేయాలన్నారు. సీసి కేమెరానలు ఏర్పాటు చేయాలన్నారు. కంట్రోలు రూమ్‌లను ఏర్పాటు చేసుకుని నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఉండాలని ఆయన తెలిపారు. ఎప్పటికప్పుడుసమాచారాన్ని ఆధికారులకు చేరవేయాలని ఆయన తెలిపారు. పార్కింగ్ సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. బాపట్ల జిల్లా మొత్తం తూర్పువైపున బంగాళఖాతానికి అనుకుని విస్తరించి ఉందన్నారు. సూర్యలంక, ఓడరేవు మా త్రమే కాకుండా ఇంకా అనేక చోట్ల భక్తులు, పవిత్రస్తానాలు అచరిస్తారన్నారు. ముఖ్యమైన ప్రదేశాల్లో బందోబస్తు చేయడమే కాకుండా మిగిలిన ప్రాంతాల్లో కూడా పికెట్‌లను నిర్వహించాలన్నారు. కార్తీకమాసం భక్తులకు ఎటువంటి అవాచనీయ సంఘటనలు జరుగకుండా సంబందిత అధికారులు వారి పరిదిలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి. మహేష్, బాపట్ల డిఎస్పీ ఎ, శ్రీనివాసరావు, చీరాల డిఎస్పీ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



# సిఎంను విమర్శించే స్థాయి 'వేగేశన'కు లేదు

**కర్లపాలెం, అక్టోబర్25, ప్రభాతవార్త:** బాపట్ల నియోజవకర్గంలో రాజకీయాలను వ్యాపారం చేసిన ఘనత టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మకే దక్కుతుందని కర్లపాలెం మండల వైసిపి కన్వీనర్ సీతారామిరెడ్డి అన్నారు. మండలంలోని శ్రీ పెద్దింటమ్మ తల్లి దేవాలయంలో మంగళవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో మనుగడలేని



సమావేశంలో మాట్లాడుతున్న మండల పార్టీ అధ్యక్షులు సీతారామిరెడ్డి

టిడిపి పార్టీకి ఎవ్వరూ దిక్కులేకపోతే నిన్ను పేరు కోసం మాత్రమే నిలబెట్టారన్నారు. దానిని పెద్ద హోదాగా చూసుకుని స్థాయికి మించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని, ఆయన కుటుంబాన్ని విమర్శించే స్థాయికి వెల్లావన్నారు. ఇన్‌చార్జ్‌గా వచ్చిన తరువాత ఒక్క ఎన్నిక కూడా చేసింది లేదన్నారు. అటువంటి నీవు సొంతగా పార్టీని స్థాపించి 151 మంది శాసనసభ్యులను గెలిపించుకున్న దేశంలోనే తిరుగులేని ముఖ్యమంత్రిని విమర్శించటం సరైనదికాదన్నారు. నీ దృష్టిలో రాజకీయాలంటే దబ్బుతో కొనటం అనుకుంటున్నావా అని ప్రశ్నించారు. నీ వ్యాపారాల్లో జరుగుతున్న అవక తవకల గురించి అందరికి తెలుసనన్నారు. ఇటివల నీ కంపెనీపై అదికారులు దాడులు చేస్తే బయట పడిన నిజాలు వెంటనే ప్రజలకు వివరించాలన్నారు. వివేకానంద హత్య జరిగింది టిడిపి పాలనలో అప్పుడు అధికారంలో ఉంది చంద్రబాబు నాయుడు అని అన్నారు. హత్య చేసింది తెలుగుదేశం పార్టీ నాయకులు అని అందరికి తెలుసునన్నారు. వివేకానందరెడ్డి హత్య కేసు విచారణ సిబిఐ పరిదిలో ఉందని సిబిఐ ని తప్పుదోవ పట్టించే విధంగా ఎల్లో మీడియా రాస్తున్న రాతలు ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి మీద నిరాదార అరోపణలు చేస్తే బాపట వైసిపి పార్టీ ఉపెక్షించదన్నారు. 2024లో జరిగే ఎన్నికల్లో కూడా ప్రజలు టిడిపి కి, నీకు తగిన బుద్ధి చెబుతారాన్నరు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ హౌస్ కార్యక్రమంద్వారా విద్యార్థులకు విజ్ఞానం

**బాపట్ల, అక్టోబర్25, ప్రభాతవార్త:**

ఓపెన్ హౌస్ వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్డులకు విజ్ఞానం పెంపోందుతుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్కరణ వారోత్సవాల్లో బాగంగా జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయంలోని పెరెడ్‌గ్రౌండ్‌లో మంగళవారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు వినియోగించే అయుధాలు, పరికరాలు, సాధనాలు, సాంకేతిక ఉపకరణాల గురించి విద్యార్థులకు వివరించారు. జిల్లా ఎస్పీ స్వయంగా అయుధాల పనితీరును విద్యార్థులు



ప్రయోగాత్మకంగా చూపించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి ఏడాది అక్టోబర్ 21వ తేది నుంచి 31వ తేది వరకు పోలీసు అమర వీరుల వారోత్సోవాలను నిర్వహించటం జరుగుతుందన్నారు. 1959అక్టోబర్ 21న సిఆర్‌పిఎఫ్ జవానులు, భారత్ చైనా సరిహద్దుల్లో ఉన్న లడక్ అచ్చాయిచిన్ వద్ద చైనా సైనికులను ప్రతిఘటిస్తూ చివరి రక్తపు బొట్టు వరకు పోరాడి దేశం కోసం అశువులు బాసారన్నారు. అ పోలీసు అమరులను స్మరించుకోవడంతోపాటు సమాజంలో పోలీసుల పాత్ర, విధులు, త్యాగాలపై ప్రజల్లో అవగాహన కల్పించెందుకు స్మారకోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పోలీసుల విధులు, పోలీసులు వాడే అయుదాలు, పరికరాలు, బాధ్యతలు, శాంతిభద్రల నిర్వహాన తదితర అంశాలను విద్యార్ధిదశలోనే తెలుసుకోవడానికి ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఇటువంటి కార్యక్రమాల వలన విద్యార్థులు స్పూర్తిదాయకంగా ఉంటుందన్నారు. జిల్లలోని అన్ని పోలీసుస్టేషన ,సర్కిల ,సబ్‌డివిజన్ కార్యాలయాల్లో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించి పోలీసుల పనితీరు, రికార్డుల నిర్వహాన గురించి విద్యార్థులకు వివరించటం జరుగుతుందన్నారు. ఈ వారోత్సవాల్లో బాగంగా ఈ నెల 26 వ తేదిన రక్తదాన శిభిరం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బాపట డిఎస్పీ ఆతిన శ్రీనివాసరావు, చీరాల డిఎస్పీ పి. శ్రీకాంత్, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ ఎ. శ్రీనివాసరావు, పట్టణ ఇన్స్‌పెక్టర్ పి. కృష్ణయ్య, రూరల్ సిఐ వేణుగోపాల్‌రెడ్డి, విద్యార్థులు, తదిరులు పాల్గొన్నారు.

# అగ్నిబాధితులకు ఇండియన్ రెడ్‌క్రాస్ చేయూత

**కర్లపాలెం, అక్టోబర్25, ప్రభాతవార్త:**

అపదలో ఉన్నవారికి రెడ్‌క్రాస సోసైటీ సేవా కార్యక్రమాలు అందించటంలో ముందజంలో ఉంటుందని రెడ్‌క్రాస్ చైర్మన్ పోలీసురావు తెలిపారు. అగ్నిబాదితులకు ఇండియన్‌రెడ్‌క్రాస సోసైటీ కర్లపాలెం అధ్వర్యంలో మంగళ వారం చేయూత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ చైర్మన్ పోలీసురావు మాట్లాడుతూ సోమవారం చింతాయపాలెంలో విద్యుత్ సర్క్యూట్ వలన ఇల్లు కాఇపో యిన నర్రా మస్తాన్ కుటుంబానికి వంటసామాగ్రి నిత్యవసర సరుకులు అందించామన్నారు. బాపట జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస సోసైటీ చైర్మన్ నారాయణభట్టు సహాకారంతో బాధితులకు సహాయాన్ని అందించం జరిగిందన్నారు. విద్యుత్ ప్రమాదాల పట్ల అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వారి నివాసానికి తాత్కాలిక టెంట్ రెడ్‌క్రాస్ అధ్వర్యంలో ఏరా ్పటు చేయడం జరిగిందన్నాఉ. ఈ కార్యక్రమంలో బుర్త తిరుపతయ్య, నల్ల మేకల సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు ఉచితంగా ప్రభుత్వ అధార్‌సేవలు

**బాపట్ల, అక్టోబర్25, ప్రభాతవార్త:** ఈ నెల 21వ తేది నుంచి 31వ తేదీ వరకు విద్యార్థులకు అధార్ సేవలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని డిఎల్‌డివో సువార్త తెలిపారు. బాపట్ల మండలంలోని ఈస్టు బాపట్ల గ్రామ సచివాలయంలోని ఆధార్‌కేంద్రాన్ని మంగళవారం డిఎల్‌డివో సువార్త పరిశీలించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ప్రభుత ్వం అందిస్తున్న అధార్ కార్డు సేవలను గురించి ప్రతిపాఠశాలో ప్రచారంచేసి విద్యార్థులకు అధార్‌కార్డు గురించి ఎటువంటిసమస్యలులేకుండా చూడాలన్నారు. పాఠశాల్లోనే అధార్‌కార్డు క్యాంపు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు ఇబ్బ ందిలేకుండా ఉంటుందన్నారు. దీని కోసం ఉపాధ్యాయులు, గ్రామసచివాలయ ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అధార్ కార్డుతో మోబైల్ లింక్, చిరునామా మార్పిడి అప్టేడ్ చేయించుకున్న వారికి దృవీకరణ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో రేపల్లె డిఎల్‌డివో బాలమ్మ, పంచాయితి కార్యదర్శి పల్నాటి శ్రీరాములు డిజిటల్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, మహిళా పోలీసు సుప్రియ, వాలంటీర్స్తు, తదితరులు పాల్గొన్నారు.

# రామ బాల భక్త సమాజం ఆధ్వర్యంలో ఘనంగా నరకచతుర్ధశి

**బాపట్ల, అక్టోబర్25, ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీ సువర్చాలా సమేత ప్రపత్నా ంజనేయస్వామి దేవాలయం ప్రాంగణంలో దీపావళి పండుగ సందర్భంగా మారుతీ రామ బాలభక్త సమాజం అద్వర్యంలో అధివారం తెల్లవారు జామున నరక చతుర్ధశీ వేడుకల ను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా నిర్వాహకులు నెమలికంటి హానుమంత రావు మాట్లా డు తూ ప్రతి ఏటా దీపావళి పండుగను పుర స్కరిం చుకుని అంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో నరక చతుర్ధశీ కార్యక్రమాన్ని చెపట్టటడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి అధికసంఖ్యలో భక్తులుపాల్గొని నరకాసురిని వదను తిలికించారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ ఏఈ ఉమామహేశ్వ రరావు, సభ్యులు నెమలికంటి హానుమంతరావు, వినుకొండ సత్యంభాబు, రామకృష్ణభార్గవ, దేశరాజు రమణరాజు, కోలనుమోహన్ ,సాయి, శివశేఖర్, రమణవెంకటేశ్వర్లు, ప్రశాంత్, శీలం శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో మొబైల్ ఆధార్ కేంద్రాలు ఏర్పాటు

**కొల్లిపర, అక్టోబరు 25 ప్రభాతవార్త:**

మండలంలోని కొన్ని సచివాలయాల్లో ఆధార్ సేవలు లేక పోవటంతో మొబైల్ ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయటం జరిగిందని ఎంపిడిఓ శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని



తూములూరు, దావులూరు, కొల్లిపర తదితర గ్రామాల్లో ఆధార్ బయోమెట్రిక్ విధానాన్ని ఆయన తనిఖీ చేసారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వం అందరికీ ఆధార్ సేవలు అందుబాటులోకి రావాలనే లక్ష్యంతో గ్రామాల్లో మొబైల్ ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మండలంలో వల్లభాపురం, కొల్లిపర మున్నంగి, అత్తోట గ్రామాల్లో ఆధార్ సేవలు అందిస్తున్నామని ప్రజలు సద్వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి సమతావాణి, పరిపాలనాధికారి చంద్రమోహన్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యగ్రహణాన్ని వీక్షించిన విద్యార్థులు

**కొల్లిపర, అక్టోబరు 25 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని అత్తోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మంగళవారం సూర్య గ్రహణాన్ని సోలార్ పిల్టర్‌లను ఉపయోగించి వీక్షించారు. జిల్లా సైన్స్



అధికారి, ప్రధానోపాధ్యాయుడు రాయపాటి శివనాగేశ్వరరావు సూర్యగ్రహణాన్ని ప్రత్యక్షముగా కంటితో నేరుగా చూడటం వలన కంటి రెటినాపై పడి కంటి చూపు దెబ్బతింటుందనే ఉద్దేశంతో ముందుగానే శాస్త్రియంగా తయారు చేసిన 50 సోలార్ పిల్టర్‌లను తెప్పించి విద్యార్థులకు వాటి గురించి అవగాహన కలిగించారు. అనంతరం విద్యార్థులందరూ సోలార్ పిల్టర్‌ల ద్వారా సూర్యగ్రహణాన్ని వీక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పాఠశాల విద్యార్థులకు వాసవీ క్లబ్ నోట్‌బుక్స్ పంపిణీ

**చిలకలూరిపేటటౌన్, అక్టోబరు25, ప్రభాతవార్త:** వాసవిక్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని కెయల్ మున్సిపల్ ప్రాధమిక పాఠశాలలోని విద్యార్డులకు వాసవిక్లబ్ వ్యవస్థాపకులు కెసి గుప్తా వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకొని నోట్‌బుక్స్, పెన్స్ పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు నాగమల్లేశ్వరరావు, కార్యదర్శి దామిశెట్టి నాగేంద్రం, క్లబ్ సభ్యులు తవ్వా సుధాకర్, శ్రీనివాసరావు, హేమలత, శిఖాకొల్లి సుబ్బారావు, అరవపల్లి సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఊసా సుబ్బారావు, ఉపాధ్యాయులు కె వేదమణి, అంకమ్మరావు తదితరులు పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## విద్యతోనే అభివృద్ధి, మెరుగైన జీవనం సాధ్యం

**పెదకూరపాడు, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** నాణ్యమైన విద్యతోనే అభివృద్ధి, మెరుగైన జీవన విధానం సాధ్యమని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. పెదకూరపాడు మండలం పాటిబండ్ల గ్రామంలో బిషప్ బాలి జూబ్లీ మెమోరియల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌ను ఎమ్మెల్యే శంకరరావు ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావుని గ్రామస్తులు ప్రత్యేక రథంపై ఊరేగింపుతో పాఠశాల వద్దకు తీసుకువచ్చారు. చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే నంబూరు శంకరరావు స్కూల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ పాటిబండ్ల గ్రామం తనకు సొంత ఊరు కంటే ఎక్కువ అని అన్నారు. చిన్నచిన్న గ్రామాల్లో నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం స్కూల్స్ ఏర్పాటు చేస్తున్న క్యాథలిక్ చర్చి వారిని అభినందించారు. పాటిబండ్ల అభివృద్ధికి సుమారు రూ.కోటి నిధులు తెచ్చామని, మరో రూ.80 లక్షలు తెచ్చి గ్రామంలోని సమస్యలు పరిష్కరిస్తామన్నారు. క్యాథలిక్స్ ఆధ్వర్యంలో ఎన్నో గ్రామాల్లో ఇంగ్లీష్ మీడియం స్కూల్స్ ద్వారా నాణ్యమైన విద్య అందుతోందన్నారు. పాటిబండ్లలో స్కూల్ ఏర్పాటు చేయడం సంతోషించాల్సిన విషయమన్నారు. ఇక్కడ చదువుకున్న కరుణాకర్‌రెడ్డి సుమారు రూ.2 కోట్లు పాఠశాల అభివృద్ధికి ఖర్చు చేయడం గర్వించాల్సిన విషయమన్నారు. అందరూ చదువుకోవాలనేది వై.ఎస్.రాజశేఖరరెడ్డి ఆశయమని దాన్ని సిఎం జగన్ మోహన్‌రెడ్డి నెరవేరుస్తున్నారన్నారు. సిఎం జగన్ హయాంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చుకుంటున్నాయన్నారు. చరిత్రలో తొలిసారిగా ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం తీసుకొచ్చిన ఘనత సిఎం జగన్‌మోహన్‌రెడ్డిదేనని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు.

## చిరు వ్యాపారులను ప్రభుత్వం ఆదుకోవాలి

**నరసరావుపేట, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** చిరు వ్యాపారులను ప్రభుత్వం ఆదుకోవాలని అగ్నిప్రమాదం జరిగి సర్వస్వం కోల్పోయినవారు ఉన్నారని సిపిఐ నాయకులు తెలిపారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్రకు నాయకులు మారుతీవరప్రసాద్, కాసా రాంబాబు, వైదన వెంకట్, ఉప్పలపాటి రంగయ్య, సైదా వినతిపత్రం అందజేశారు. దివంగత సిఎం వై.ఎస్.రాజశేఖరరెడ్డి చొరవతో ఎన్నో ఏళ్ళుగా బ్రిడ్జి కింద చిరు వ్యాపారులు బంక్‌లు, తోపుడుబండ్లు పెట్టుకొని జీవనం సాగిస్తున్నారన్నారు. దీపావళి పర్వదినం కావడంతో వ్యాపారులు ఎక్కువ సరుకులను షాపులలో ఉంచారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే అగ్ని ప్రమాదం జరిగిందని వారు సర్వం కోల్పోయారని తెలిపారు. 15 మంది చిరు వ్యాపారులు ఆర్థికంగా దెబ్బతిన్నారని, వారిని ఆదుకోవాలని సిపిఐ నాయకులు తెలిపారు.



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఐ నాయకులు

## అగ్ని ప్రమాద బాధితులకు రూ.30 వేలు తక్షణ ఆర్థిక సహాయం

**నరసరావుపేట, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** అగ్ని ప్రమాద బాధితులకు రూ.30 వేలు ఆర్థిక సహాయం తక్షణమే అందజేయనున్నట్లు ఎమ్మెల్యే గోపిరెడ్డి, జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌లు



అగ్ని ప్రమాదం జరిగిన సంఘటనా స్థలంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి, కలెక్టర్ శివశంకర్

అన్నారు. పట్టణంలోని మార్కెట్ సెంటర్‌లో అగ్ని ప్రమాదం జరిగిన షాపులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దీపావళి పర్వదినం రోజున అగ్ని ప్రమాదం జరగడం దురదృష్టకరమన్నారు. 12 షాపులు పూర్తిగా, నాలుగు తోపుడుబండ్లు పూర్తిగా కాలిపోయాయన్నారు. మానవతా దృక్పథంతో షాపుకు రూ.30 వేలు ఆర్థిక సహాయం చేస్తున్నామన్నారు. అదే విధంగా జరిగిన ప్రమాదంపై విచారణ చేస్తున్నట్లు తెలిపారు. బాధితులకు మూడు తోపుడు బండ్లను ఇప్పటికే అందించామన్నారు. రూ.40 లక్షలు ఆస్థినష్టం జరిగిందని తెలియజేశారు. రాత్రి పూట కావడంతో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ శివశంకర్, ఎమ్మెల్యే గోపిరెడ్డి పేర్కొన్నారు.

## 29న వరల్డ్ స్ట్రోక్ డే సందర్భంగా 5కె రన్

**నరసరావుపేట, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** పక్షవాతంపై అవగాహన, చైతన్యం కొరకు 5కె రన్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే గోపిరెడ్డి, మహాత్మాగాంధీ హాస్పటల్స్ ఛైర్మన్ డాక్టర్ కారసాని



శ్రీనివాసరెడ్డి, ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ ప్రదీప్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డిలు తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 5కె రన్ గోడపత్రికలను ఆవిష్కరించి మాట్లాడారు. స్థానిక స్టేడియం నుండి టౌన్‌హాలు వరకు 5కె రన్ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఎం.పి, ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ ముఖ్యఅతిథులుగా హాజరౌతారని, రెడ్‌క్రాస్, రోటరీ సంస్థ ప్రతినిధులు చేయూతనిస్తారని తెలిపారు. ముందుగా వెయ్యి మందికి టీషర్టులు, నలుగురికి సైకిల్స్ బహుమతిగా అందించడం జరుగుతుందన్నారు. పక్షవాతం వచ్చిన నాలుగు గంటల్లోపు వైద్యశాలకు తీసుకువస్తే నయం చేయవచ్చన్నారు. కాలు, చెయ్యి యథావిధిగా పని చేస్తాయన్నారు. నడక, రన్నింగ్ వంటి వ్యాయామం అవసరమని, ధూమపానం, మద్యపానం వంటి చెడు అలవాట్లు మానుకోవాలన్నారు. 5కె రన్ విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి, డాక్టర్ కారసాని, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ జగన్‌మోహన్‌రెడ్డిలు కోరారు.

## రైతుల ఇంట కానరాని దీపావళి కాంతులు

**యడ్లపాడు, అక్టోబర్ 25, ప్రభాతవార్త :**

రైతుల ఇంట ఘనంగా నిర్వహించే పండుగలు దసరా, దీపావళి. ఈ పండుగలు వచ్చేసరికి ప్రతి రైతు ఇంటికి పంటలు చేరి ఎంతో కొంత ధనం ఇంటికి చేరుతుంది. అయితే గడచిన కొన్ని సంవత్సరాలు ఒక ఎత్తుఅయితే ఈ ఏడాది ఒక రకంగా ఉందంటున్నారు రైతులు. అశాజనకంగా వాతావరణం ఉండినప్పటికి పడుతున్న వర్షాలు నిరుత్సాహాన్ని తీసుకు వచ్చాయని, దీని కారణంగానే దీపావళి అనందాన్ని అశ్వాదించలేకపోతున్నామని, పంటదిగుబడులు సరిఅయిన రీతిలో లేకపోవటం ఒక ప్రక్క తెచ్చిన అప్పులు, కూలీలకు చెల్లించవలస్సిన కూలి ఒకటేమిటి అన్ని ఒక్కసారిగా రావటం ఇబ్బందులు పడుతున్నామని అంటున్నారు. గడచిన కొన్ని సంవత్సరాల కంటే ప్రస్తుత సంవత్సరం పంట అది నుండి అశాజనకంగా ఉందని, ఎన్నడూ లేనివిధంగా పంట ఏపుగా పెరగటంవల్ల సమస్యలు తలెత్తుతున్నాయని, దీనికితోడు పడుతున్న వర్షాలకు మొక్కల క్రిందభాగంలో ఉన్న అరకొర కాయలు నోర్లువిప్పిన కారణంగా వాటిల్లోకి నీరు చేరి కాయలు కుళ్ళిపోతున్నాయని అంటున్నారు. తొలికాపు అధిక వర్షాల కారణంగా నష్టంచవిచూడవల్సి వచ్చిందని, ఇప్పటి వరకు అయిన ఖర్చుల పై అందోళన చెందుతున్నామని, అందిన చోటల్లా అప్పులుచేయటం జరిగిందని, అవి ఏవిధంగా తీర్చాలా అన్నదే సమస్యగా మారిందని అంటున్నారు. ఏపంట చూసినా నష్టంతప్ప లాభం వచ్చే పరిస్తితులు లేవని, ఇన్ని ఇబ్బందులు పెట్టుకొని పండుగ అనందాన్ని ఏవిధంగా అస్వాదించగలమని వాపోతున్నారు.



## లింగంగుంట్ల భూముల సమస్య ఆరు నెలల్లో పరిష్కారం

**నరసరావుపేట, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** లింగంగుంట్ల భూముల సమస్యను ఆరు నెలల్లో పరిష్కరించి రైతులు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్



లింగంగుంట్ల భూముల సమస్యపై మాట్లాడుతున్న కలెక్టర్, ఎమ్మెల్యే, పుష్పగిరిపీఠం ప్రతినిధులు, గ్రామ పెద్దలు

అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో పుష్పగిరి పీఠం ప్రతినిధులు జేసి శ్యామ్‌ప్రసాద్, డిఆర్ఓ వినాయకం, జిల్లా రిజిస్ట్రేషన్‌శాఖ అధికారి ఏ.వి.ఆర్.కె.ప్రసాద్, గ్రామ పెద్దలు సమావేశమయ్యారు. పుష్పగిరి మఠానికి చెందిన 1959 ఎకరాలు గతంలో ఆ గ్రామ ప్రజలు, రైతులు స్థిర నివాసాలను ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. దీంతో మఠం ప్రతినిధులు కోర్టును ఆశ్రయించడం జరిగిందన్నారు. అయితే రిజిస్ట్రేషన్లు లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఈ సమస్యను తన దృష్టికి తెచ్చారన్నారు. 1956 ఇనామ్ చట్ట ప్రకారం రెవిన్యూ భూములుగా మార్పు చేసి పరిష్కరించేందుకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని కలెక్టర్ శివశంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎం.శేషిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్ర, తహశీల్దార్ ఆర్.వి.రమణానాయక్, పంచాయితీరాజ్‌శాఖ అధికారులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ పల్నాడు జిల్లా ప్రభుత్వ వైద్యశాల పరిశీలన

**నరసరావుపేట, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** లింగంగుంట్లలోని డాక్టర్ వైఎస్సార్ పల్నాడు జిల్లా ప్రభుత్వ వైద్యశాలను ఎమ్మెల్యే గోపిరెడ్డి, వైద్యులు, అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈ నెల 26న 200 పడకలతో నూతనంగా పల్నాడుజిల్లా ప్రభుత్వ వైద్యశాలను ప్రారంభిస్తామన్నారు. వైద్యశాలలో అవసరమైన వైద్య పరికరాల గురించి తెలుసుకొని వాటిని సమకూర్చేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం కేవలం ఎన్నికల కోసం హడావుడిగా వైద్యశాలను ప్రారంభించిందన్నారు. కరోనా తర్వాత పరిస్థితులు మారాయని తెలిపారు. వైద్యశాల ఏర్పాటు అత్యవసరమని పేర్కొన్నారు. ఆసుపత్రిలో కావాల్సిన సదుపాయాలపై అందరికీ అవగాహన వచ్చిందన్నారు. సువిశాల ప్రాంగణంలో 200 పడకల ఆసుపత్రిని మంత్రి విడుదల రజనీ, ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని ఎమ్మెల్యే గోపిరెడ్డి తెలియజేశారు. డాక్టర్ కామిరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మండలంలో శ్రీదత్త హాస్పటల్ ఉచిత వైద్య శిబిరం

**రొంపిచర్ల, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** మండలంలోని సంతగుడిపాడు గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. శ్రీదత్త హాస్పటల్స్ ఛైర్మన్ డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్ ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటు చేశారు. బంగారు, వెండి వర్తకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్ శిబిరాన్ని ప్రారంభించారు. డాక్టర్ కృష్ణకాంత్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరానికి గ్రామస్తుల నుండి మంచి స్పందన వచ్చిందన్నారు. శిబిరంలో 238 మందికి వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. గ్రామంతో పాటు పరిసర గ్రామాలకు చెందిన వారు గుండె, బిపి, షుగర్, స్త్రీ సంబంధిత వ్యాధులకు, సాధారణ వ్యాధులకు వైద్య పరీక్షలను చేయించుకున్నట్లు తెలిపారు. ఉచిత వైద్య పరీక్షలతో పాటు అవసరమైన వారికి మందులను అందించామన్నారు. అదే విధంగా ఇసిజి పరీక్షలు ఉచితంగా చేశామని డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్ తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ గజ్జల మహేష్‌రెడ్డి, ఎం.పి.నవీన్‌కుమార్, గ్రంధి మృదుల, నాగలక్ష్మి, శ్రీధర్‌రెడ్డి, గ్రామ పెద్దలు నాగేశ్వరరావు, వాకా రమణారెడ్డి, కొండలు, ఆదిబాబు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కోటప్పకొండ ఆలయం మూసివేత

**నరసరావుపేట, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండపై వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామి ఆలయాన్ని అధికారులు మంగళవారం మూసి వేశారు. సూర్యగ్రహణం సందర్భంగా శ్రీ త్రికోటేశ్వరస్వామి దేవాలయం తలుపులు ఉదయం 9 గంటలకే మూసివేయడం జరిగిందన్నారు. ఆలయ సూపరింటెండెంట్ నాగిరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవాలయాన్ని బుధవారం ఉదయం సంప్రోక్షణ అనంతరం 9 గంటలకు యధావిధిగా తెరవడం జరుగుతుందన్నారు. స్వామివారి దర్శనం, అభిషేక కార్యక్రమాలను నిర్వహిస్తామని దేవాలయ కార్య నిర్వహణాధికారి వేమూరి గోపి తెలియజేశారు.

## నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : టిడిపి

**నరసరావుపేట, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్ధన్‌బాబు మంగళవారం అన్నారు. స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడారు. అధిక వర్షాల కారణంగా పొలాలు దెబ్బతిన్నాయన్నారు. పల్నాడు జిల్లాలోని చిలకలూరిపేట, గురజాల, నియోజకవర్గాలలో దెబ్బతిన్న పొలాలను మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్వయంగా పరిశీలించడం జరిగిందన్నారు. రైతులు తమ ఆర్థిక నష్టాన్ని తెలియజేశారని పేర్కొన్నారు. గత 20 రోజులుగా కురిసిన వర్షాలతో పల్నాడులోని పత్తి, మిర్చి పంటలు ఎక్కువగా దెబ్బతిన్నాయన్నారు. ఇప్పటికే ఎకరాకు రూ.30 వేల వరకు పెట్టుబడి పెట్టారని తెలిపారు. రైతుల వద్ద నుండి ప్రభుత్వం రూ.1300లకు ధాన్యం బస్తా కొనుగోలు చేసి దళారులు రూ.2400లకు అమ్ముతున్నారని తెలిపారు. రైతులను ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గొట్టిపాటి జనార్ధన్‌బాబు డిమాండ్ చేశారు.

## ఎల్ఐసి కార్యాలయంలో మొక్కలు నాటే కార్యక్రమం

**నరసరావుపేట, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** నరసరావుపేట ఎల్ఐసి కార్యాలయ ఆవరణలో మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతన ఎస్‌డిఎం పి.రామకృష్ణ, బ్రాంచ్ మేనేజర్ జాన్‌విక్టర్, ఏజెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్.నబి బాజీ, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే విధంగా సేల్స్ మేనేజర్ పి.మధుసూదన్, వి.లక్ష్మణరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గులాబి, మందారు మొక్కలను నాటారు. మొక్కలను నాటడంతో పాటు వాటి సంరక్షణ చేపట్టాలని వక్తలు ఈ సందర్భంగా కోరారు.



## ఉచిత వైద్యశిబిరం

**నరసరావుపేట, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** నెల్లూరి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఉచిత మెడికల్ క్యాంప్‌ను ఈ నెల 29న నిర్వహిస్తున్నట్లు హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ నెల్లూరి రమేష్, డాక్టర్ బెల్లం అనూషలు మంగళవారం తెలిపారు. నెల్లూరి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఆధ్వర్యంలో ప్రపంచ పక్షవాత దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఉచిత మెడికల్ క్యాంప్‌ను ఎంఎఎం గ్రూప్ విద్యాసంస్థల అధినేత మేదరమెట్ల శేషగిరిరావు ప్రారంభిస్తారని తెలిపారు. ఉచిత మెడికల్ క్యాంప్‌లో ఉచిత ఓపి, కన్సల్టేషన్, అన్ని టెస్ట్‌లపై 50 శాతం రాయితీ కల్పించడం జరుగుతుందన్నారు. మెదడు, నరములు సంబంధిత సమస్యలు ఉన్నవారు, పక్షవాతంతో బాధ పడుతున్నవారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. తమ వైద్యశాలలో జనరల్ మెడిసిన్, న్యూరాలజీ, స్కిన్, కాస్మోటాలజీ వంటి వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయని, వినియోగించుకోవాలని ఛైర్మన్ డాక్టర్ నెల్లూరి రమేష్ పల్నాడు ప్రాంత ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## సమస్యలు పరిష్కరించేందుకే గడప-గడపకు మన ప్రభుత్వం

### ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

**వినుకొండ, అక్టోబర్25, ప్రభాతవార్త:** శావల్యాపురం మండలం కొత్తలూరు సచివాలయం పరిధిలోని కొత్తలూరు, తుమ్మలకుంట గ్రామాల్లో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మంగళవారం పర్యటించారు. గ్రామాల్లోని ప్రతి ఇంటింటికి వెళ్లి



ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను తెలియజేశారు. కుల,మత,పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందిస్తుంటే ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నాయని అన్నారు. సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకే గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తక్షణమే పరిష్కరించడం జరుగుతుందని పేర్కొన్నారు. వైకాపా మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ బాధ్యతతో మెలగాలి

**పెదకూరపాడు, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ బాధ్యత యుతంగా మెలగాలని క్రమశిక్షణ అలవర్చుకోవాలని పెదకూరపాడు ఎస్.ఐ. కృష్ణారావు కోరారు. మంగళ వారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెదకూరపాడు నందు విద్యార్థులకు సమాజంలో పోలీస్ పాత్ర అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై ఏకాగ్రత చూపాలని, చెడు అలవాట్లకు బానిసలు కాకుండా బాధ్యతాయుతంగా మెలగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆంజనేయరావు, రాయపూడి సాంబశివరావు, పోలీస్ కానిస్టేబుల్ మురళి, కరిముల్లా, మహిళా కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్.ఐ. కృష్ణారావు

## విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు నిరంతర పర్యవేక్షణ కలిగి ఉండాలి

**పెదకూరపాడు, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** విద్యార్థుల పట్ల తల్లిదండ్రులకు నిరంతర పర్యవేక్షణ ఉండాలని 75 తాళ్ళూరు జెడ్‌పి పాఠశాల హెచ్‌ఎం అంకాళ్ళ శాంత భూలక్ష్మి అన్నారు. మంగళవారం పేరెంట్స్ కమిటీ సమావేశం ఛైర్మన్ గుత్తికొండ శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో



నూతనంగా ఇద్దరు ఆయాలను, వాచ్‌మెన్‌ను కమిటీ నియమించగా వారి పేర్ల నమోదుకు ఉన్నతాధికారులకు పంపడానికి ఆమోదం తెలిపారు. ఫోన్ ఉన్న విద్యార్థులకు బైజుస్ కంటెస్ట్ యాప్ ఇస్తున్నామని, బలవంతంగా ఫోన్ కొనిఇవ్వమని చెప్పలేదని హెచ్‌ఎం తెలిపారు. నాడు - నేడు పనులు ఇసుక కొరత కారణంగా నెల రోజులుగా జరగడం లేదని ఇసుక త్వరగా వచ్చే విధంగా చూడాలని కమిటీ సభ్యులు చర్చించారు. వాచ్‌మెన్‌కు వేతనం ప్రభుత్వం త్వరగా కేటాయించాలని, అప్పటివరకు ఎలా ఇవ్వాలో చర్చించారు. ఆర్టీసీ బస్సు సౌకర్యం లేని తమ్మవరం విద్యార్థులకు ప్రభుత్వం ప్రకటించిన రవాణాఛార్జీలు అందే విధంగా చూడాలని చర్చించారు. సమావేశంలో వైస్ ఛైర్మన్ జైనాబీ, రామ్మోహన్‌రావు, మారుతీదేవి, శ్రీను, మీరావలి, జేదాసు, ఉపాధ్యాయులు మురృకృష్ణ, సిఆర్‌పి శివ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీయస్ నూతన కార్యవర్గం ఎన్నిక

**అచ్చంపేట, అక్టోబర్ 25 ప్రభాతవార్త :**

అచ్చంపేట మండల ఎమ్మార్పీయస్ ఎంఎస్‌పి నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమం జరిగింది. ఎన్నిక కార్యక్రమంలో ఎమ్మార్పీయస్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ హాజరై ఎన్నిక నిర్వహించారు. మండల ఇన్‌ఛార్జిగా సందెపోగు నాగేశ్వరరావు మాదిగ, కార్యదర్శిగా దుద్దుల రమేష్ మాదిగ, ఉపాధ్యక్షులుగా వేమవరపు మాణిక్యరావు మాదిగ, కోశాధికారిగా మందా దేవరాజు మాదిగ, ప్రధాన కార్యదర్శిగా కడెం మేరిబాబు మాదిగ, అదనపు ఉపాధ్యక్షులుగా కంభంపాటి ఆనంద్‌కుమార్ మాదిగలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గానికి బెంగుళూరులో నవంబర్ 30 న శిక్షణా కార్యక్రమాలు ఉంటాయని రాష్ట్ర అధ్యక్షులు సురేష్ మాదిగ తెలిపారు.

## మండలంలో పలు ఆలయాలు మూసివేత


**అచ్చంపేట, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన అచ్చంపేటతో పాటు పలు గ్రామాల్లోని ఆలయాలను మంగళవారం మూసివేశారు. సూర్యగ్రహం కావడంతో ఆలయాలను మూసివేసినట్లు ఆలయ అర్చకులు తెలియజేశారు. తిరిగి బుధవారం ఉదయం 9 గంటలకు సంప్రోక్షణ అనంతరం తెరవడం జరుగుతుందన్నారు. సూర్యగ్రహనం కావడంతో పెద్దగా జనసంచారం లేదు. ప్రజలు వారి వారి ప్రయాణాలను వాయిదా వేసుకొని ఇళ్ళకే పరిమితమయ్యారు.

## అగ్నిప్రమాద బాధితులకు రూ.10 వేలు ఆర్థిక సహాయం

**నరసరావుపేట టౌన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** స్థానిక మార్కెట్ సెంటర్‌లో అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన వారిని మంగళవారం టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పరామర్శించారు. రూ.10 వేలను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ దీపావళి పర్వదినం రోజున ఈ సంఘటన జరగడం దురదృష్టకరమన్నారు. ప్రమాదంలో నష్టపోయినవారందరూ చిరు వ్యాపారులని తెలిపారు. వారిని ఆదుకునేందుకే వ్యక్తిగతంగా తాను రూ.10 వేలు ఇవ్వడం జరిగిందన్నారు. బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్‌ను కలిసి నష్టం వివరాలను తెలియజేశామన్నారు. వారికి ముద్ర లోన్లు మంజూరు చేయాలని కోరారు. వ్యాపారులు ధైర్యంగా ఉండాలని ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు కోరారు.

## ఆన్‌లైన్ మోసాలపై ఆశా వర్కర్లకు అవగాహన సదస్సు

**నాదెండ్ల, అక్టోబరు25, ప్రభాతవార్త:** మండలంలోని నాదెండ్ల గ్రామంలోని పిహెచ్‌సి సెంటర్లో మంగళవారం ఆశావర్కర్లకు ఆన్‌లైన్ మోసాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఫైనాన్సియల్ లిటరసి కౌన్సిలర్ టి రామయ్య మాట్లాడుతూ నేడు ప్రస్తుత సమాజంలో ఆన్‌లైన్ యాప్స్‌ద్వారా, మెసేజిలద్వారా, ఫోన్‌కాల్ చేసి అనేక సైబర్ మోసాలు జరుగుతున్నాయని వాటినుంచి అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. అపరిచిత వ్యక్తులు ఎవరైనా ఫోన్‌చేసి బ్యాంకు వివరాలు అడిగితే అసలు చెప్పవద్దని, ముఖ్యంగా ఓటిపిలు అసలు చెప్పకూడదని ఆయన వివరించారు. మండలంలోని కొంతమంది వ్యక్తులు ఆన్‌లైన్ మోసాలకు బలయ్యారని వారి గురించి సమావేశంలో వివరించారు. కావున ఇకనుంచి ఎవరూ ఏలాంటి మోసాలకు గురి కావద్దని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రారంభమైన కార్తీక మాసం

**యడ్లపాడు, అక్టోబర్ 25, ప్రభాతవార్త :**
పరమశివునికి అత్యంత ప్రీతికరమైన కార్తీకమాసంలో ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శించుకుంటే సకల శుభప్రదంగా ఉంటుందని అదేవదేవుని భక్తులునమ్ముతారు. అందుకే ఈ నెల రోజుల్లో భారత దేశంలో ఉన్న అనేక ప్రాంతాలలోని భక్తులు పెద్ద ఎత్తున తరలివెళుతుంటారు. జ్యోతిర్లింగాలు వాటి ప్రాముఖ్యత, మహాత్యము, అవి ఏ ప్రాంతంలో ఉన్నాయనే విషయం గురించి క్లుప్తంగా తెలుసుకుందాము. అంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో ఉన్న శ్రీశైల మల్లిఖార్జున జ్యోతిర్లింగ మును భక్తి శ్రద్దలతో దర్శించి, పూజించిన వారు కామితములను బడయుదురు. మహా పాపముల నుండి విముక్తులగుదురు. జనన, మరణాది దు:ఖముల నుండి విముక్తి పొందుదురు. కుమారస్వామిపై గల పుత్ర వాత్సల్యమునకు ప్రతీకగా ఈ క్షేత్రం నిలిచెను. ఉత్తరాంచల్ లోని గౌరికుండ్ వద్ద ఉన్నశ్రీ కేదారేశ్వర జ్యోతిర్లింగం ను దర్శించిన వారికి కోరికలు సిద్దించును. అచ్చటి రేత: కుండములోని ఉదకమును పుచ్చుకొనిన పునర్జన్మ ఉండదంటారు.నరనారాయణుల తపశ్చర్యకు మెచ్చి వారిని అనుగ్రహించినట్లు చెబుతారు. ఉత్తర ప్రదేశ్‌లోని వారణాశిలోని శ్రీ కాశీ విశ్వేశ్వర జ్యోతిర్లింగంను పూజించిన వారు మహాపాతకుముల పోగట్టు కొందురు. కర్మబంధ నిర్ముక్తులై కైవల్యము పొందు తారంటారు. ప్రకృతి పురుషులను సృష్టించి, కాశీ నగరాన్ని నెలకొల్పారని చెబుతారు. బీహార్‌లోని దేవఘర్‌లోని శ్రీవైద్యనాధేశ్వర జ్యోతిర్లంగమును పూజిస్తే వారికి దురితములన్నియు పటాపంచలగడమే కాక అనంత మగు ఫలము కలుగుతుందంటారు. రావణాసురుని శివభక్తికి ప్రతీకగా నిలు స్తుందంటారు. మధ్యప్రదేశ్‌లోని తూర్పు నిమార్ జిల్లా ఇండోర్ వద్ద ఉన్న ఓంకారేశ్వర జ్యోతిర్లింగంను పూజించిన వారికి సకలాభీష్టములు తీరగలవటంటారు. మధ్యప్రదేశ్ లోని ఉజ్జయిని వద్ద ఉన్న శ్రీ మహాకాళేశ్వర జ్యోతిర్లింగమును దర్శించి పూజించినవారి కోరికలు సిద్దించడమే కాక దు:ఖములు కలుగవంటారు. వేద ప్రియుని పుత్రులను కాపాడుటకు దూషణాసురుని సంహరించెనంటారు. గుజరాత్ లోని జునాఘడ్ వద్ద ప్రభాస్ పట్టల్‌లో ఉన్న శ్రీసోమనాధేశ్వర జ్యోతిర్లింగంను దర్శించి, పూజించిన వారికి దీర్ఘరోగములు నిర్మూలనమగును. సోముని క్షయవ్యాధిని పోగొట్టెనని తెలుపుతారు. గుజరాత్‌లోని ద్వారక వద్ద వనంలో ఉన్న శ్రీ నాగేశ్వర జ్యోతిర్లింగంను దర్శించి, పూజించిన వారికి కోరికలు సిద్దించడమే కాక మహాపాతకములు నశించునంటారు. సుప్రియని తదితర భాగవతులను కాపాడుటకు దారు కాసురుని సంహరించారని చెబుతారు.



మహారాష్ట్ర లోని నాసిక్ వద్ద ఉన్న శ్రీత్రయ ంబకేశ్వర జ్యోతిర్లింగమును దర్శించిన వారికి కామితములనబడుయుదురు. గౌతమ మహర్షి గంగను ప్రసాదించి గోహత్యను పోగొట్టెనంటారు. మహారాష్ట్రలోని పూనాదగ్గర ఉన్న శ్రీ భీమ శంకర జ్యోతిర్లింగమును పూజించిన వారికి సర్వవిధ సంకటములు తొలగను, కోరికలు సిద్దించును. భీమాసురుని సంహరించి సుదక్షిణున్ని కాపాడెను. మహారాష్ట్రలోని ఎల్లోరా వద్ద ఉన్న శ్రీఘుశ్మేశ్వర జ్యోతిర్లింగంను భక్తి శ్రద్దలతో పూజించిన వారు ఇహపర భోగములను అనుభవింతురు. మోక్షమును పొందెదరు. ఘుశ్మ భక్తికి అమె కుమారుని పునర్జీవితుని కావించెను. చివరిదితమిళనాడు కన్యా కుమారి వద్ద ఉన్న శ్రీ రామేశ్వర జోతిర్లింగంను పూజిస్తే అంత్యకాలమున శివసారూప్యమును పొ ందుతారు. రాముని బ్రహ్మహత్యా దోష మునునివారించెనని చెబుతారు. ఈ ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శించుటకు అవకాశం లేనివారు కనీసం ఒక్క జ్యోతిర్లింగమైనా దర్శించాలని దానిని అరుమాసాలు త్రికరణశుద్దిగా అరాధించిన యోడల జన్మరాహిత్యము కలుగుతుందంటారు. దేశంలోని వివిధ టూరిజం, ట్రాన్స్‌పోర్టు, వెళే ్లందుకు వివిధ ప్యాకేజీలను అందుబాటులో ఉంటాయి.వీటిని అన్‌లైన్ ద్వారా పరిశీలించవచ్చును.

## ప్రాణం తీసిన గొయ్యి

**గుంటూరు క్రైం, అక్టోబరు 25, ప్రభాతవార్తః** రోడ్డుపై ఏర్పడిన గొయ్యి అతని పాలిట మృత్యువుగా మారింది. గుంటూరు నగరం నల్లచెరువు రోడ్డులో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలిశెట్టి శ్రీనివాసరావు(45) మృతి చెందాడు. ట్రాఫిక్ పోలీసుల కథనం ప్రకారం... ఏటుకూరు గ్రామానికి చెందిన ఇతను పిల్లల చదువు నిమిత్తంగుంటూరు పెదపలకలూరు రోడ్డులోని ఒక అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్నాడు. సోమవారం రాత్రి ఏటుకూరు నుంచి ద్విచక్రవాహనంపై ఇంటికి బయలుదేరాడు. నల్లచెరువు 3వ లైనుకు సమీపించిన సమయంలో ప్రధాన రహదారిపై తవ్వి అసంపూర్తిగా పూడి ్చన గొయ్యి ఉంది. విషయం గుర్తించక పోవడంతో ద్విచక్రవాహనం వేగం అదుపుతప్పి కింద పడ్డాడు. సంఘటనలో తలకు తీవ్రగాయమైనది. విషయం గుర్తించిన స్థానికులు అతన్ని చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించగా ఫలితం లేకుండా పోయింది. మృతునికి భార్యతో పాటుగా ఇద్దరు సంతానం ఉన్నారు. నగరపాలకసంస్థ అధికారుల నిర్లక్ష్యమే అతని ప్రాణం తీసిందని బాధిత కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం ఉదయం విషయం తెలిసిన ఏటుకూరు వాసులు అధిక సంఖ్యలో శవాగారం వద్దకు వచ్చి మృతునికి నివాళి అర్పించారు. బాధితుల ఫిర్యాదు మేరకు ట్రాఫిక్ తూర్పు విభాగం సీఐ వీరానాయక్ కేసు నమోదుచేసి దర్యాప్తుచేపట్టారు.

## రాష్ట్ర మహిళా కమీషన్‌పై ప్రజలు నమ్మకం కోల్పోయారు

**చిలకలూరిపేట, అక్టోబరు25, ప్రభాతవార్త:** మూడు పెళ్లిళ్ల వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని రా ష్ట్ర మహిళ కమీషన్ ఛైర్మన్ వాసిరెడ్డి పద్మ జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు నోటీసులు ఇచ్చినందుకు రాష్ట్ర మహిళా కమీషన్ పై ప్రజలు నమ్మకం కోల్పోయారని జనసేన పార్టీకి చెందిన మహిళ నాయకులు విమర్శించారు. మూడున్నర సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో మహిళలపై జరిగిన అఘాయిత్యాలపై ఇంతవరకు మహిళ కమీషన్ ఎటువంటి చర్య తీసుకోలేదని, గోరంట్ల మాధవ్ అసభ్య వీడియో వైరల్



అయినప్పుడు మహిళ కమీషన్ ఏం చేసిందని, మంత్రి అంబటి, మాజీమంత్రి అవంతి అరగంట, గంటల ఆడియో వైరల్ అయినప్పుడు మహిళ కమీషన్ ఎక్కడ ఉన్నారని వారు ప్రశ్నించారు. సుగాలి ప్రీతి తల్లి తన బిడ్డను చంపిన వారికి శిక్షపడేలా చేయమని మహిళ కమీషన్ కార్యాలయం చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా ఆమెకు ఎందుకు న్యాయం చేయలేకపోయారని ప్రశ్నించారు. మంత్రి రోజ రెండు రేప్‌లే కదా జరిగింది, రేపల్లె రైల్వే స్టేషన్‌లో గర్భిణి మహిళపై అఘాయిత్యం జరిగితే హోంమంత్రి తానేటి వనిత మందు కొట్టిన మృగాళ్లకు నువ్వెక్కడ కనపడటమే తప్పు అని అనటం నీకు వినిపించలేదా అని వారు ప్రశ్నించారు. కొడాలి నాని, అప్పలరాజు, పేర్నినాని, అనిల్‌కుమార్, అంబటి. దాడిశెట్టి, గుడివాడ మాధవ్ వీళ్లందరితోపాటు ముఖ్యమంత్రి పదవిలో ఉన్న జగన్‌మోహన్‌రెడ్డి కూడా మూడు పెళ్లిళ్లు గురించి పదేపదే మాట్లాడితే గుర్తుకురాని మహిళల శాంతి భద్రతలు, పవన్ కళ్యాణ్ మాట్లాడితే నోటీసులు పంపిస్తారా అని వారు ప్రశ్నించారు. సాధారణ మహిళల మాన ప్రాణాలను ప్రభుత్వానికి తాకట్టు పెట్టిన మహిళ కమీషన్ ఛైర్మన్‌ను ఆ పదవినుంచి తొలగించాలని జనసేన వీర మహిళలు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు పెంటేల బాలాజి, పెద్దింటి సుమలత, చెమిటిగంటి అమరేశ్వరి, తోట భూలక్ష్మీ, కత్తుల సరోజని, బత్తుల సాయిమంజూష, రామిశెట్టి రవితేజ, అచ్చుకోల బ్రహ్మస్వాములు, కొసన పిచ్చయ్య, నల్లకోటి, అచ్చుకోల అరుణ్, ముక్తా యోబు, బి సుబ్బారావు, పి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని కార్మికుని మృతి

**నాదెండ్ల, అక్టోబరు25, ప్రభాతవార్త:** జాతీయ రహదారిపై మోపెడ్‌పై రోడ్డు దాటుతున్న వ్యక్తిని కడప జిల్లా ఆర్‌డిఒకి చెందిన కారు ఢీ కొట్టటంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. నాదెండ్ల యస్ఐ భాస్కర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని గణపవరం ప్రసన్నవంశీ స్పిన్నింగ్ మిల్ వద్ద ఈ సంఘటన మంగళ వారం ఉదయం జరిగింది. లింగారావుపాలెంకు చెందిన విప ్ర్ల అంకమ్మ ఏలియాస్ దావీద్ (53) గ్రామంలోని ఒక ప్రైవేటు స్పిన్నింగ్ మిల్‌లో పనిచేస్తున్నాడు. మంగళవారం ఉదయం విధులు ముగించుకొని సర్వీస్ రోడ్డునుంచి జాతీయ రహదారిని దాటుతున్నాడు. ఈ క్రమంలో కడప రెవెన్యూ డివిజనల్ అధికారి కారు గుంటూరు వైపునుంచి ఒంగోలు వైపు వెళుతూ మోపెడ్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన అంకమ్మ అక్కడికక్కడే మరణించాడు. కారును స్వాధీనం చేసుకున్నట్లు యస్ఐ భాస్కర్ తెలిపారు. అదేవిధంగా కారు డ్రైవర్ డి పురుషోత్తమనాయుడును అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు యస్ఐ తెలిపారు.

## అదుపుతప్పి లారీ బోల్తా

**యడ్లపాడు, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** మండల కేంద్రం యడ్లపాడు వద్ద అదుపుతప్పి లారీ బోల్తాకొట్టిన సంఘటన మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. స్దానికులు తెలుపుతున్న వివరాల ప్రకారం ఉదయం సమయంలో సర్వీస్ రోడ్డు బాగా రద్దీగా ఉంటుందని, అయితే గుంటూరు వైపు నుండి చిలకలూరిపేట వైపు కరెంటు తీగలలోడుతో వెళుతున్న లారీ అదుపుతప్పి జాతీయ రహదారిపై నుండి రోడ్డుకు ఏర్పాటుచేసిన గ్రీల్స్‌ను ఢీకొని సరీ ్వస్ రోడ్డులో పడిపోవటం జరిగిందని, అసమయంలో వాహనాలు రాకపోవటంతో పెద్ద ప్రమాదమే తప్పిందన్నారు. ప్రమాదానికి గురైన లారీ డ్రైవర్, క్లీనర్ చిన్నపాటి గాయాలతో బయటపడటం జరిగిందన్నారు.

## గుంటూరు బెస్ట్ అథ్లెట్స్ నిహారిక,భానుశ్రీవాస్‌కు రూ.25వేల నగదు అందజేత

**గుంటూరు స్పోర్ట్స్, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో స్థానిక చంద్రమౌళినగర్‌లోని నాద్ వెల ్‌నెస్‌లో జూనియర్ నేషనల్స్‌లో పాల్గొనే బి.నాగనిహారిక, జె.భాను శ్రీనివాస్‌లకు మలినేని లక్ష ్మయ్య ఉమెన్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్, మలినేని పెరుమాళ్ళు, రోటరీక్లబ్ అఫ్ గుంటూరు సెంటినల అధ్యక్షురాలు కందిమళ్ళ స్వప్నలు రూ.25000/- నగదును అందజేశారు. ఈ సందర ్భంగా మలినేని పెరుమాళ్ళు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో క్రీడాకారులకు తమవంత సహాయ సహకారాలు అందిస్తామని, జాతీయ పోటీల్లో ప్రతిభ కనబరిచి మరిన్ని పతకాలు సాధించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు సెంటినల్ అధ్యక్షురాలు కందిమళ్ళ స్వప్న మాట్లాడుతూ ప్రస్తుతం క్రీడాకారులు తగినంత ప్రోత్సాహం లభించడలేదని, స్వచ్ఛంద్ధ సంస్థలు ముందుకొచ్చి ప్రోత్సహిస్తే రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించగలరని తెలిపారు. రోటరీ క్లబ్ ద్వారా ప్రతిభ గల క్రీడాకారులకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. జె.భాను శ్రీనివాస్, బి.నాగ నిహారికలు ఇద్దరు ఇటీవల ఏలూరులో జరిగిన రాష్ట్ర అథె ్లటిక్ పోటీల్లో ఉత్తమక్రీడాకారులుగా రాణించారని, అథ్లెటిక్స్ క్రీడాకారులకు సహాయం అందించినందుకుగాను అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా మలినేని పెరుమాళ్ళుకు, కందిమళ్ళ స ్వప్నలకు కృతజ్ఞతలు తెలిపారు. కార ్యక్రమంలో రోటరీక్లబ్ కోశాధికారి వీరయ్య, సభ్యులు అంకాల సుబ్బారావు, గోపినాథ, అథ్లెటిక్ కోచ్ రవిలు పాల్గొన్నారు.

## ఎగిరే ధిక్కార పతాకం కలేకూరి ప్రసాద్

**గుంటూరు విద్య, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** పిడికెడు ఆత్మగౌరవం కోసం నిరంతరం తన కవిత్వానికి వన్నెతెచ్చిన మహాకవి సామ్రాట్ మన కలేకూరి ప్రసాద్ అని భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షుడు పాగళ్ళ ప్రకాష్ తెలిపారు. మంగళవారం భీమ్ భారత్ కార్యాలయంలో మహాకవి కలేకూరి ప్రసాద్ 60వ జయంతి సభ జరిగింది. ఈ కార్యక్రమానికి భీమ్ భారత్ జిల్లా మహిళా నాయకులు రావినూతల కమలకుమారి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిధిగా పాగళ్ళ ప్రకాష్ మాట్లాడుతూ హిందూ మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా తన కవిత్వాన్ని దళిత ధిక్కారంతో కారంచేడు దళిత పోరాటాలకు తనదైన ముద్రవేసిన దళిత కవి కలేకూరి అని అన్నారు. మానవీయ సమాజం కోసం కలేకూరి పీపుల్స్ వార్, దళితమహాసభ, బహుజన సమాజ్ పార్టీ, రిపబ్లికన్ పార్టీ, మహాజన పార్టీలతో కలసి, నిరంతరం కృషిచేసిన మహాకవి మన కలేకూరి ప్రసాద్ అని పాగళ ్ళ ప్రకాష్ తెలిపారు. అదేవిధంగా ఆత్మగౌరవం అనే ఆయుధాన్ని పాటలుగా, వ్యాసాలను తను రాసిన పాటలన్నీ వరకట ్నం హత్యల మీద రాసిన "కర్మభూమిలో పూసిన ఓ పువ్వా" రైతుల ఆత్మహత్యల మీద రాసిన "భూమికి పచ్చాని, రంగేసినట్టు," అదేవిధంగా కుమిలిపోయినా. నలిగిపోయినా...చుండూరు గుండెల గాయం దళితా..సాగుతున్న సైనిక శపథం, పల్లెపల్లెనా దళిల కోయిలా. బతుకుపాట పడుచుండగా, గుండె గుండెనా పోరు పుట్టగా అని ప్రజాకవి గా అనేక పోరాటాలకు ఆదర్శం అయ్యారని భీమ్ భారత్ అధ్యక్షులు పాగళ్ళ తెలిపారు. అదేవిధంగా కలేకూరి నేను ఎప్పుడూ పుట్టాడో తెలియదు గానీ, వేల ఏళ్ళ క్రితం ఈ గడ్డ మీదనే చంపబడ్డాను అని తన అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు కలేకూరి ప్రసాద్, అంబేడ్కర్, ఫూలే, కాన్షీరామ్ సిద్ధాంతాలను బహుజనులకు చేరువ చేసిన మహాయోధుడు మన కలేకూరి ప్రసాద్ అని పాగళ్ళ ప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముందుగా కవిసామ్రాట్ కలేకూరి ప్రసాద్ చిత్రపటానికి పూలమాలతో ఘననివాళులర్పించారు.

## దాడి ఘటనలో 8 మంది అరెస్ట్

**గుంటూరు క్రైం, అక్టోబరు 25, ప్రభాతవార్తః** మైనర్ బాలికను వివాహం చేసుకునే విషయంపై జరిగిన ఘర్షణకు సంబంధించి 8మందిని సోమవారం ఫిరంగిపురం పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం... ఫిరంగిపురం ప్రకాశం పంతులు కాలనీకి చెందిన బాలికను అదే ప్రాంతానికి చెందిన పేరం మణికంఠ అనే యువకుడు గత కొంతకాలంగా ప్రేమిస్తున్నానంటూ వెంటపడుతున్నాడు. బాలికకు తెలంగాణ రాష్ట్రానికి చెందిన మరొక యువకునితో వివాహం నిశ్చమైనది. ఈ విషయం 23వ తేదీన మణికంఠ కుటుంబ సభ్యులతో పాటుగా బంధువులు బాలిక



ఇంటికి వెళ్లారు. అక్కడ మాటామాటా పెరగడంతో గొడవకు దారితీసింది. ఈ నేపథ్యంలో బాలికతో పాటుగా ఆమె కుటుంబ సభ్యులపై కర్రలు, రాళ్లతో మణికంఠ తరపువాళ్లు దాడి చేశారు. బాలిక తరపు వారు కూడా ప్రతిఘటించారు. సంఘటనలో బాలికతో పాటుగా పలువురికి రక్తగాయాలైనాయి. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు 13 మందిపై కేసు నమోదు చేశారు. తుళ్లూరు డీఎస్పీ పోతురాజు ఆధ్వర్యంలో పోలీసులు విచారణ చేపట్టారు. వారిలో పేరం మణికంఠ, పేరం ఏడుకొండలు, పేరం శ్రీను, శంకరయ్య, వెంకటేశ్వర్లు, శివ రామయ్య, తిరుపతయ్యలను పోలీసులు అరెస్ట్ చేశారు. అలాగే పేరం అంజి, వెంకటమ్మ, గుంటూరు స్తంభాలగరువుకు చెందిన పేరం శ్రీను, పేరం సాంబయ్య, నాగరాజు, శివయ్యలను అరెస్ట్ చేయాల్సి ఉందని సీఐ అల్తాఫ్ హుస్సేన్ తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తేఎంతటివారైనా ఉపేక్షించేదిలేదని వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొంటామని సీఐ విలేకరులకు తెలిపారు. దాడికి ఉపయోగించిన రాళ్లు, కర్రలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వివరించారు.

# అగ్ని ప్రమాద బాధితులకు నిత్యావసర వస్తువులను అందించండి

**విజయవాడ కార్పొరేషన్, అక్టోబరు 25, ప్రభాతవార్త**
అగ్ని ప్రమాద బాధితులకు నిత్యావసర వస్తువులను అందించమని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ అధికారులను ఆదేశించారు. తూర్పు నియోజక వర్గం లోని 19వ డివిజన్ ఫకీర్‌గూడెంలో 23 వ తేదీన ప్రమాదవశాత్తు అర్థరాత్రి 12.30కు అగ్నికి ఆహుతైన 15 ఇళ్ళను ఆయన సోమవారం పరిశీలించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అగ్నిప్రమాదం భాధాకరమన్నారు. నిరాశ్రయులైన భాధితులకు ఆయన పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పి వారిని ఆదుకుంటామని హామీనిచ్చారు., ప్రమాద స్థలానికి పక్క వీధిలో ఉన్న మల్లు అనంతరామయ్య నగరపాలక సంస్థ ప్రాథమిక స్కూలుకు వెళ్ళి పరిశీలించి, నిరాశ్రయులైన భాధితులకు షెల్టర్ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.



## శ్రీ నారాయణ దాస 158వ జయంతి ఉత్సవాలు

**గుంటూరు కల్చరల్, అక్టోబర్ 25, ప్రభాతవార్త :**
స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో అక్టోబర్ 25నుంచి 28ద తేది వరకు శ్రీ మదజ్జాడాధిభట్ల నారాయణ దాస కథాగాన కళాపరిషత్ కర్రా సూర్యనారాయణ దాసు, డాక్టర్ ఉపాధ్యాయుల రాజరాజేశ్వరీ ల ఆధ్వర్యంలో మొదటి రెండు రోజులు పరిషత్ వ్యవస్థాపకులు స్వర్గీయ కర్రా ఈశ్వరరావు శతజయంతి ఉత్సవాలు, చివరి రెండు రోజులు శ్రీ మదజ్జాడాధిభట్ల నారాయణ విరచిత భక్తమార్కండేయ హరికథ మరియు నారాయణదాస గానలహరి జరుగుతాయని ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో రాజరాజేశ్వరీ తెలిపారు. సభా కార్యక్రమంలో సభాధ్యక్షులుగా డాక్టర్ దివి నరసింహదీక్షిత్, జి. శివరామకృష్ణ ప్రసాద్, సింహాద్రి శాస్త్రి, పరమాత్మని దత్తప్రసాద్ పాల్గొన్నారు. సభా కార్యక్రమానికి ముందుగా డాక్టర్ గంటి సావిత్రి నారాయణదాస మరియు నారాయణతీర్థుల వారి కీర్తనలు గానం చేశారు. డి.ఎన్.దీక్షిత్ మాట్లాడుతూ హరికథా పితామహుడు నారాయణదాసు విశిష్టతను సవివరంగా తెలియజేశారు. వీరు అనేకమంది శిష్యులను గురుకుల విద్యార్థులుగా స్వీకరించి హరికథలో ఉద్దండులుగా తీర్చిదిద్దారన్నారు. తొలుత కార్యక్రమాన్ని సిహెచ్ మస్తానయ్య జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు.



## తెదేపా నేతలు వాస్తవాలు తెలుసుకోవాలి

**పెదనందిపాడు, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అన్నపర్రు పంచాయితీ కార్యాలయంలో మంగళవారం వైసిపి నాయకుల ప్రెస్‌మీట్‌లో ఎంపిటిసీ, సర్పంచ్, పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఎంపీటీసీ కల్లూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ గతంలో టిడిపి హయాంలోనే చెరువు పోరంబోకు ఆక్రమించి ఇల్లు నిర్మాణం జరిగింది. అయితే ఆనాటి ఎమ్మెల్యే మాకినేనని పెద్దరత్తయ్య వాళ్ళు అనుచరులతో బీసీలను, ఎస్సీలను 164ఇళ్ళు తొలగించి ఓసి వర్గానికి చెందిన ఏడు కుటుంబాల వారిని మాత్రం అలాగే ఉండనిచ్చారు. అలాగే ఉండనీయడం వల్ల వారు మరుగుదొడ్లు కట్టుకోవడం ఆ మరుగుదొడ్డి వల్ల చెరువు నీరు కలుషితం అవుతుందని గ్రామస్తులు పంచాయితీకి అర్జీపెట్టడం వల్ల పంచాయతీ వారు ఆ మరుగుదొడ్లు తొలగించడం జరిగింది. కానీ మాజీమంత్రి మాకినేని పెద్దరత్తయ్య వారి మాటలు విని మా గ్రామంలోనికి వచ్చి వాస్తవాలు తెలుసుకోకుండా అవాకులు, చవాకులు పెడుతున్నారు. వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని తెదేపా వాళ ్ళ మా గ్రామంలో రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఎంపిటిసి కల్లూరి నాగేశ్వరరావు తెలిపారు. అంతేకాకుండా చెరువు పోరంబోకు 295సర్వే నంబర్లు ఉంటే వీళ్ళంతా 284/4సర్వే నెంబరు వేయించుకొని రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లుగా మాదగ్గర పత్రాలు కూడా ఉన్నాయి చూడండి అంటూ ఎంపిటీసి చూపించడం జరిగింది. కోర్టు ఆదేశాల ప్రకారమే వారికి మేము ముందుగా నోటిసులు ఇవ్వడం జరిగిందని ఆ నోటీసులు తీసుకోకపోవడం వల్ల గోడకి అంటించినా వారి వద్ద నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో పంచాయతీ అధికారులు తొలగించారే తప్ప వారిమీద కక్ష సాధింపు చర్యలు ఏమీ లేవు. గ్రామంలో ప్రజలందరూ సమానమే ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడడం కోసం ఆర్‌డబ్ల్యుఎస్ వారు చెరువు నీటిని టెస్టింగ్‌కు పంపించడం జరిగింది. రిపోర్టు వచ్చిన తర్వాత మాత్రమే వాటిపై చర్యలు తీసుకోవడం జరిగింది. మిగతా బాత్రూమ్‌లు కూడా తొలగించడం జరుగుతుందని ఎక్కడ కూడా వెనకడుగు వేసేది లేదంటూ కల్లూరి నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తంచేశారు. కొలసాని విశ్వనాథ్ అనే వ్యక్తి గత 40సంవత్సరాలుగా ఆధిపత్యం సాగిస్తూ గ్రామాభివృద్ధి జరగకుండా చేశారని, వైసీపీ గవర్నమెంట్ వచ్చిన మూడు సంవత్సరాల్లోనే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని ఇది చూసి తట్టుకోలేక మాపై తెదేపా వాళ్ళు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. ఎస్సీలకు రోడ్డు మార్గాన్ని చూపిస్తే, పాల కేంద్రాన్ని పడగొట్టారంటూ మాపై తప్పుడు కేసులు పెడుతున్నారని తెలిపారు.

## అవగాహన...లో ధన్వంతరీ జయంతి


**గుంటూరు కల్చరల్, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** అవగాహన సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం సంస్థ కార్యాలయంలో ఆయుర్వేద వైద్యపితామహుడు ధన్వంతరీ జయంతి, జాతీయ ఆయుర్వేద దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ధన్వంతరీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయుర్వేద వైద్యవిధానం గురించి ప్రచారకులు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రముఖ



యోగాచార్యుడు ఆయుర్వేద వైద్య ప్రచారకులు అచ్యుత ఇందుశేఖర్ గురూజీ మాట్లాడుతూ భారతీయ సనాతన వైద్యశాస్త్రాల్లో ఆయుర్వేద వైద్యం పూరాతనమైందన్నారు. అతి తక్కువ ఖర్చుతో మన ఇంట్లో ఉండే పసుపు, అల్లం, మిరియాలు, యాలుకలు, జీలకర్ర, నిమ్మకాయలు తదితరాలు ఉపయోగించి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఆయుర్వేదం చెబుతుందన్నారు. ఆయుర్వేద ప్రచారకులు బాపయ్య చౌదరి మాట్లాడుతూ హర్‌దిన్, హర్ ఘర్ ఆయుర్వేద అన్న నినాదాన్ని కేంద్ర ప్రభుత్వం విస్తృతంగా ప్రచారంలోకి తేవటం మంచి విషయమన్నారు. ఆయుర్వేద ప్రధాన్యత గురించి విద్యావేత్త చంద్రయ్య, ఇంజనీర్ ఘనశ్యామాచార్యులు మాట్లాడారు.

## బ్రిటన్ ప్రధానిగా రిషి సునాక్ ఎన్నికపై అవగాహన సంస్థ హర్షం

**గుంటూరు కల్చరల్, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** బ్రిటిష్ ప్రధానిగా భారత సంతతి వ్యక్తి రిషి సునాక్ ఎన్నికకావటం పట్ల అవగాహన సంస్థ సభ్యులు హర్షం వ్యక్తంచేశారు. సంస్థ సభ్యులు సంతోషంగా మిఠాయిలు పంచుకొని భారతీయులందరికీ ఈ ఎన్నిక గర్వకారణమని సంతోషం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా అర్ధశాస్త్ర శాఖోపన్యాసకులు సి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ బ్రిటిషర్లు



భారత్‌ని పాలించడం పాతచరిత్ర భారత సంతతివ్యక్తి బ్రిటీషర్లను పాలించడం కొత్తచరిత్ర అన్నారు .రిషికి 188ఓట్లు ప్రత్యర్ధికి 27ఓట్లు వచ్చాయని 28వ తేదిన ప్రమాణ స్వీకారం చేయనున్నాడ న్నారు. ఇన్ఫోసిస్ నారాయణమూర్తి అల్లుడే రిషి సునాక్ అన్నారు. విద్యావేత్త, విశ్రాంత ప్రిన్సిపల్ ఎస్.రవిబాబు మాట్లాడుతూ రిషీ సునాక్ బ్రిటన్‌ను ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడేస్తా రని, బ్రిటీషర్లు ఆయనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటారని ఆశిద్దామన్నారు. మొత్తం మీద రిషి సునాక్ చరిత్ర సృష్టించాడని "నేనేంటో చూపిస్తానంటూ మొదటి ప్రసంగంలో సవాల్ విసిరి" తన ధైర్యాన్ని చెప్పాడన్నారు. ప్రధానోపాధ్యాయులు ఆర్.వి.సింగరయ్య మాట్లాడుతూ బ్రిటన్ గడ్డపై భారత సంతతికి చెందిన రిషిసునాక్ ప్రధానిగా వెలుగొందడం భారతీయులందరికీ గర ్వకారణమన్నారు. కార్యక్రమంలో మల్లేశ్వరరావు, మురళీకృష్ణ తదితరులు ప్రసంగించారు.

## కాకాని శివాలయంలో కార్తీకమాస ఏర్పాట్లు పూర్తి

**పెదకాకాని, అకోబర్25, ప్రభాతవార్త:** పెదకాకాని మల్లేశ్వరస్వామి వారి దేవస్ధానము నందు బుధవారం నుండి జరుగు కార్తీకమాసమునకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అలయం సహాయ కమీషనర్‌నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి తెలిపారు. దేవస్థానం విచ్చేయు భక్తులకు శ్రీస్వామి వారి దర్శనము తరగ జరుగుటకు ప్రత్యేక క్యూలైనులు, భక్తులకు శ్రీస్వామివారి అన్నవితరణ చేయుటకు తగు చర్యలు తీసుకున్నారు, ఆలయ ప్రాంగణములో కార్తీక దీపాలు వెలిగించి పూజలు చేసుకొనేందుకు ప్రత్యేక ఏర్పాటు చేయటమైనది. భక్తుతకు ఏ విధమైన అసౌకర్యము కలుగకుండ పోలీసుశాఖ, అగ్నిమాపక శాఖపంచాయితీశాఖ, వైద్యశాఖ, తదితరశాఖల సహకారముతో తగు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కార్తీకమాసము నందు భక్తులు అధిక సంఖ్యలో దేవస్థానమునకు విచ్చేసి శ్రీస్వామి వారి అనుగ్రహమునకు ప్రాతులు కావలసినదిగా దేవస్థాన సహాయకమీషనర్ నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి భక్తులకు విజ్ఞప్తి చేసినారు.



# అప్పటి కుర్రాడే ఇప్పుడీ మేజర్

## 21 యేళ్ల తర్వాత మోడీని కలుసుకున్న యువకుడు

**గాంధీనగర్, అక్టోబరు 25:** స్కూలులో అందుకున్న బహుమతులను అపురూపంగా దాచుకుంటాం, ఆ బహుమతిని కలెక్టర్ నుంచో, ఎమ్మెల్యే నుంచోచ ముఖ్యమంత్రి చేతుల మీదుగానో అందుకుంటే ఆ ఆనందమే వేరు. ఆ ఫోటోను ఫ్రేం కటించి జాగ్రత్తగా దాచుకుంటాం. అలాంటి చిన్నప్పటి ఫోటోను పెద్దయ్యాక అందులోని ప్రముఖుడితో కలిసి చూస్తే సైన్యంలో విధులు నిర్వహిస్తున్న ఓ మేజర్‌కు సరిగ్గా ఇలాంటి అనుభవమే ఎదురైంది. అప్పట్లో గుజరాత్ సిఎం, ఇప్పుడు దేశ ప్రధాని నరేంద్ర మోడీతో తన పాత జ్ఞాపకాన్ని పంచుకునే అవకాశం వచ్చింది. ఈ అరుదైన సంఘటనకు ప్రధాని మోడీ కార్గిల్ పర్యటన వేదికగా మారింది. గుజరాత్‌కు చెందిన అమిత్ బాలాచాడిలోని సైనిక్ స్కూలులో చదువుకున్నారు. 2001 సంవత్సరంలో బాలాచాడి స్కూలులో జరిగిన ఓ కార్యక్రమానికి అప్పటి ముఖ్యమంత్రి నరేంద్ర మోడీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా అమిత్ ఓ షీల్డ్ అందుకున్నారు. తర్వాత చదువు పూర్తిచేసుకున్న అమిత్, భారత సైన్యంలో చేరి మేజర్ అయ్యారు. ప్రస్తుతం కార్గిల్‌లో విధులు నిర్వహిస్తున్నారు. దీపావళి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ కార్గిల్‌లో పర్యటిస్తారని తెలియడంతో అమిత్ సంతోషం పట్టలేకపోయారు. వెంటనే తన చిన్ననాటి ఫోటో ఫ్రేంను తెప్పించుకుని, ప్రధానికి ఆ ఫోటో చూపించే క్షణాల కోసం ఆతృతగా ఎదురుచూశారు. ప్రధాని పదవి చేపట్టిన నాటి నుంచి నరేంద్రమోడీ యేటా దీపావళి పండుగను సైనికులతో జరుపుకుంటూ వస్తున్నారు. ఈ యేడాది కార్గిల్‌లో పర్యటించారు. అక్కడి సైనికులతో వేడుకలు జరుపుకుంటుండగా, అమిత్ ఆయన దగ్గరికి వచ్చిన చిన్నప్పటి సంగతిని గుర్తుచేశాడు. అప్పటి ఫోటోను మోడీకి చూపించారు. ఇద్దరూ అప్పటి విశేషాలను గుర్తుకుతెచ్చుకున్నారు. అమిత్‌తో పాటు ప్రధాని కూడా ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. ఆనాటి ఫోటోను పట్టుకుని ప్రధాని మోడీ, మేజర్ అమిత్ మళ్లీ ఫోటో దిగారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 860, మృతులు 1

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,44,938

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్25:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 860 కేసులు నమోదయ్యాయి. ఒక్కరు మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,44,938కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,93,409 మంది కోలుకోగా 22,549మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,980కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.76 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,29,894కి చేరగా,79,79,019మంది వరకు కోలుకున్నారు.1,48,379మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,20,068కి చేరింది.అందులో 67,44,977మంది కోలుకున్నారు.71,356మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,68,035కి చేరింది.అందులో 40,25,410మంది కోలుకున్నారు.40,296మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,90,856కి చేరింది.అందులో 35,49,869మంది కోలుకున్నారు.38,048మంది మరణించారు.

## సీమ మీదుగా అహ్మదాబాద్-తిరుచిరాపల్లి మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 25 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాయలసీమ జిల్లాల మీదుగా, ప్రముఖ వాణిజ్య , వ్యాపార నగరాలైన అహ్మదాబాద్-అహ్మదాబాద్‌ల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. అహ్మదాబాద్ నుంచి తిరుచిరాపల్లి వెళ్లే నెంబర్ 09419 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 27 నుంచి నవంబర్ 03, 10, 17, 24 తేదీల్లో గురువారం ఉదయం 9:30 గుంటలకు అహ్మదాబాద్ నుంచి బయలుదేరి, శనివారాల్లో తెల్లవారుజామున 3:45 గంటలకు తిరుచిరాపల్లి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుచిరాపల్లి నుంచి అహ్మదాబాద్ వెళ్లే నెంబర్ 09420 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు ఈ నెల 30, నవంబర్ 06, 13, 20, 27 తేదీల్లో ప్రతి ఆదివారం తెల్లవారు జామున 5:45 గంటలకు తిరుచిరాపల్లి నుంచి బయల్దేరి, సోమవారం రాత్రి 9:15 గటలకు అహ్మదాబాద్ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు బరోడా, సూరత్, వాపి, వసాయిరోడ్, కళ్యాణ్, పూణే, షోలాపూర్, గుల్బర్గా, వాడీ, రాయచూరు, మంత్రాలయం, గుంతకల్లు, తాడిపత్రి, కడప, రేణిగుంట, ఆర్కోణం, పెరంబూరు, చెన్నై ఎగ్మోర్, తాంబరం, చెంగల్పట్టు, విల్లుపురం, కడలూరు, చిదంబరం, సర్ఖజీ, మైలాదుత్రాయి, కుంభ కోణం, పాపనాశనం, తంజావూరు రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

# అంతరిక్షంలో మనమూ ఘనమే

## - ఒక్క రాకెట్ వెయ్యి కోట్ల రాబడి - ఇక ఇస్రోకు అన్నీ మంచిరోజులే - శ్రీహరికోటకు శుభసూచనలే






**పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి / శ్రీహరికోట**

ఒక్క రాకెట్ వెయ్యి కోట్ల రాబడికి దారి చూపించింది. శ్రీహరికోట నుంచి ఆదివారం తెల్లవారుజామున ప్రయోగించిన ఎల్‌వీఎం3-ఎం2 రాకెట్ ప్రయోగ విజయం ఇస్రోకు డాలర్ల పంట పండిస్తోంది. ఈ రాకెట్ విజయవంతం కావడంతో మన సత్తా ప్రపంచానికి చాటిచెప్పడమే కాకుండా ఎన్నో దేశాల ఉపగ్రహాల ప్రయోగానికి భారత్ వైపు అక్కడి శాస్త్రవేత్తలు దృష్టి సారించేలా చేసింది. రష్యావంటి అగ్రదేశం యూకే ఉపగ్రహాలను ప్రయోగించలేకపోవడం ఇస్రోకు కలిసొచ్చింది. ఇటీవల రష్యా, ఉక్రెయిన్ యుద్ధం మన ఇస్రోకు ఎంతో మేలు చేసింది. వాస్తవానికి యూకేకి చెందిన వన్‌వెబ్ కంపెనీ వారు రష్యా అంతరిక్ష కేంద్రం నుంచి ఉపగ్రహాలను పంపించడానికి సిద్ధమయ్యారు. అయితే ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం, నాటో దేశాలతో ఉక్రెయిన్ కలవడం, ఇది రష్యాకు గిట్టకపోవడం, నాటోలో యునైటెడ్ కింగ్‌డమ్ భాగస్వామి కావడం వంటి కారణాలు భారత్ వైపు యూకే దృష్టి పెట్టేలా చేసింది. ఒక విధంగా చెప్పాలంటే రష్యాతో సంబంధాలు చెడిన కారణంగానే మన ఇస్రో వాణిజ్య భాగస్వామి ఎన్‌ఎస్ఐఎల్ సహకారంతో మన రాకెట్ ద్వారా ఈ ఉపగ్రహాలను ప్రయోగించుకునేలా చేసింది. దీనితో అటు వన్‌వెబ్‌కు, ఇటు ఇండియాకు ఎంతో మేలు సమకూరింది. రెండు రాకెట్ల ప్రయోగాలకు వెయ్యి కోట్ల వరకు వన్‌వెబ్ ఇస్రోకు చెల్లించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం 72 ఉపగ్రహాలను మన రాకెట్ల ద్వారా ప్రయోగించుకునేలా ఒప్పందం కుదిరింది. వన్‌వెబ్ కంపెనీ 648 ఉపగ్రహాలను అంతరిక్షంలోని కక్ష్యకు చేర్చనున్నట్లు ఇదివరకే ప్రకటించి ఉంది. అన్నీ అనుకూలిస్తే ఆ ఉపగ్రహాలన్నింటినీ మన భారీ బాహుబలి రాకెట్ల ద్వారా గగనయానం చేయించవచ్చు. ఇప్పటికే అమెరికాకు చెందిన స్టార్‌లింక్‌తో ఉపగ్రహాల తయారీ ప్రయోగాలలో పోటీపడుతున్న వన్‌వెబ్ వారు మొత్తం రెండువేల శాటిలైట్లను తాము రూపొందించుకున్నట్లు ప్రకటించి ఉన్నారు. వాటిలో మెజారిటీ ఉపగ్రహాలు మన రాకెట్ల ద్వారా ప్రయోగిస్తే లక్షల కోట్ల రూపాయలు ఇస్రో లాభాలు ఆర్జించుకునే అవకాశం ఉంది. వీటికితోడు ఉపగ్రహాలను ప్రయోగించుకునే సామర్థ్యం లేని చిన్న చిన్న దేశాల వారు మన దేశీయ రాకెట్లపై ఆధారపడవచ్చని అంటున్నారు. ఇప్పటికే పీఎస్ఎల్‌వీల ద్వారా మనం ఎన్నో దేశాలకు చెందిన ఉపగ్రహాలు అంతరిక్షంలోకి చేర్చి ఉన్నాం. ప్రస్తుతం ఏకంగా ఆరు టన్నుల బరువు ఉన్న ఉపగ్రహాలను కూడా ఒకే రాకెట్ ద్వారా ప్రయోగించే సామర్థ్యాన్ని ఎల్‌వీఎం3 నిరూపించడంతో భారత్ వాణిజ్యపరంగా మరింత ముందుకు దూసుకుపోతుందని వేరే చెప్పక్కర్లేదు.

అప్పుడు సైకిల్‌పై.. ఇప్పుడు కంటైనర్‌పై 1963లో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ బుడిబుడి అడుగులు వేస్తున్న సమయాన సైకిళ్లు, ఎడ్లబండ్ల మీద ఉపగ్రహాలు, రాకెట్ల పరికరాలను తీసుకెళ్లి ఉన్నారు. 60 ఏళ్ల తర్వాత ప్రస్తుతం అతిపెద్ద బరువైన ఉపగ్రహాలను ఒక భారీ కంటైనర్‌లో ఉష్ణకవచం మధ్యన ఉంచుకొని లాంచ్‌ప్యాడ్‌కు తరలించే స్థాయికి ఇస్రో ఎదిగింది. ఈ దృశ్యాలను ఒకవైపు సైకిల్ మరో వైపు కంటైనర్ ఫొటోలను జత చేసి మన అంతరిక్ష ప్రగతి ఇది అంటూ సామాజిక మాధ్యమాలలో వైరల్ చేస్తున్నారు. నిజంగా ఈ అంతరిక్ష విజ్ఞానం ఇంతింతై వటుడింతై అన్నట్లుగా అభివృద్ధి సాధించింది.

ఇదే సంఘటనను మన సామాజిక మాధ్యమాలు ఇలా ప్రచారం చేస్తుంటే ఎల్‌వీఎం3 రాకెట్ యూకే కమ్యూనికేషన్ ఉపగ్రహాలను ఏకంగా 36 శ్రేణి శాటిలైట్లను ఒకేసారి అంతరిక్షానికి మోసుకెళ్లడం కాకుండా అక్కడ క్షేమంగా ఉపగ్రహాల ట్రాఫిక్ జామ్ కాకుండా విడిచిపెట్టడాన్ని యూకే ప్రసార మాధ్యమాలు విపరీతంగా పొగిడినట్లు సమాచారం. మన అంతరిక్ష శాస్త్రవేత్తల విజ్ఞానాన్ని వారు ఆకాశానికెత్తుతూ పలు కథనాలు ప్రచురించారు. సాహో ఇస్రో. శభాష్ ఎన్ఎస్ఐఎల్.



## భారతీయ మూలాలున్న కుటుంబంలోంచి సునాక్

### ఇన్ఫోసిస్ నారాయణమూర్తి కుమార్తెతో వివాహం

**లండన్, అక్టోబరు25:** 1980, మే 12న ఇంగ్లాండ్‌లోని సౌతాంప్టన్‌లో రిషి సునాక్ జన్మించారు. ప్రస్తుతం ఆయన వయసు 42 ఏళ్లు. ఆయన తండ్రి యశ్‌వీర్ కెన్యాలో పుట్టి పెరిగారు. తల్లి ఉష టాంజానియాలో పుట్టి పెరిగారు. యశ్‌వీర్ వైద్యులు కాగా, ఉష మెడికల్ షాప్ నిర్వహించేవారు. వీరిద్దరి పూర్వీకులు పంజాబ్‌కు చెందినవారు. రిషి.. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో ఫిలాసఫీ, ఎకనామిక్స్ చదివారు. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ నుంచి ఎంబిఎ పూర్తి చేశారు. విద్యార్థిగా ఉన్న సమయంలో సౌతాంప్టన్‌లోని ఓ భారతీయ రెస్టారెంట్‌లో రిషి వెయిటర్‌గా పని చేశారు. వేసవి సెలవుల్లో పాకెట్ మనీ కోసం ఆ పని చేశానని తెలిపారు. అదే ఆయన తొలి ఉద్యోగం. రెస్టారెంట్‌లోని టేబుళ్లను అమర్చడం, వాటిని తుడవడం, బిల్లులను సేకరించడం, రెస్టారెంట్‌ను మూసివేయడం, మరుసటి రోజు అన్నీ సిద్ధం చేయడంలాంటి పనులు చేశానని ఆయన ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఆర్థిక రంగాన్ని కెరీర్‌గా ఎంచుకున్న రిషి..ఆ తర్వాత కొంతకాలం సిలికాన్ వ్యాలీలోనూ పని చేశారు. రిషి సునాక్ సతీమణి అక్షతామూర్తి..ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు ఎన్ఆర్ నారాయణమూర్తి కుమార్తె. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో ఎంబిఎ చదివేరోజుల్లో ఆమెకు రిషితో పరిచయమైంది. ఆ తర్వాత వారిద్దరి మనసులు కలిశాయి. నాలుగేళ్ల పరిచయం తర్వాత కలిసి జీవించాలన్న నిర్ణయం తీసుకున్నారు. పెద్దల అంగీకారంతో 2009లో వారి వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమార్తెలు.

## కొరడా దెబ్బలు తిన్న ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి



**రాయ్‌పుర్, అక్టోబరు 25:** ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేశ్ కొరడా దెబ్బలు తిన్నారు. సిఎంకు కొరడా దెబ్బలా అని ఆశ్చర్యపోకండి. ఇది నిజం. రాష్ట్రంలో జజన్‌గిరి, కుమ్హారి గ్రామాల్లోని ఈ జానపద సంప్రదాయాన్ని సిఎం ప్రతి యేడాది పాటిస్తారు. ఈ సారి కూడా ఈ వేడుకల్లో పాల్గొని దీనికి సంబంధించిన విడియోను ట్విట్టర్‌లో షేర్ చేశారు. దీపావళి మరుసటి రోజు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో గౌరి-గౌర పూజ నిర్వహిస్తారు. దానిలో భాగంగా చెడును తరిమికొట్టేందుకు కొరడా దెబ్బలు కొడతారు. అన్ని విఘ్నాలు తొలగేందుకు రాష్ట్ర ప్రజల కోసం భూపేశ్ ఈ పూజల్లో పాల్గొని, మణికట్టుపై కొరడా దెబ్బలు తిన్నారు.

## పాక్ హైకోర్టులో ఇమ్రాన్‌ఖాన్‌కు చుక్కెదురు

**ఇస్లామాబాద్, అక్టోబరు25:** పాకిస్థాన్ మాజీప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు ఆ దేశ హైకోర్టులోనూ చుక్కెదురైంది. ఖాన్‌పై పాక్ ఎన్నికల సంఘం ఐదేళ్లపాటు రాజకీయ పదవులు చేపట్టకుండా అనర్హత విధించిన విషయం తెలిసిందే. దానిని సవాల్ చేస్తూ ఖాన్ ఇస్లామాబాద్ హైకోర్టును ఆశ్రయించగా, ఆయన పిటిషన్‌ను తిరస్కరించింది. అయితే, పూర్తి డాక్యుమెంట్లతో మూడు రోజుల్లో మరో పిటిషన్ వేసేందుకు ఖాన్‌కు అనుమతి ఇచ్చింది. అనర్హత ప్రస్తుత పార్లమెంట్ కాలానికే వర్తిస్తుందని పేర్కొంది. ఖాన్ ఆ దేశ ప్రధానిగా ఉన్న సమయంలో విదేశీయుల నుంచి స్వీకరించిన బహుమతులను విక్రయించారని, ఆ వివరాలను దాచి పెట్టారని ఆరోపణలున్నాయి. వాటిపై విచారించిన పాక్ ఎన్నికల సంఘం ఖాన్‌పై ఐదేళ్లపాటు అనర్హత విధించింది.

అనర్హత ప్రస్తుత కాలానికే అని ఖాన్ నేతృత్వంలోని పిటిఐ పార్టీ అంటోంది. కానీ, ఇసి ఆదేశాలు ఇచ్చినప్పటి నుంచి ఐదేళ్ల పాటు అని అధికార పార్టీ చెబుతోంది. ఇంకా ఇసి ఆదేశాలు తమకు అందలేదని పిటిఐ పార్టీ తెలిపింది.

# డేటా సైన్స్ నానో టెక్నాలజీలతో విఐటి, ఎపి విశ్వవిద్యాలయం అవగాహన ఒప్పందం

**చెన్నై, అక్టోబరు 25 ప్రభాతవార్త :** విఐటి-ఎపి విశ్వవిద్యాలయం బెంగుళూరుకు చెందిన క్యాంటమ్ కంప్యూటింగ్, మెషీన్ లెర్నింగ్, డేటా సైన్స్, కార్బన్ నానోట్యూబ్‌లు మరియు మిశ్రమాల నానో టెక్నాలజీలతో అవగాహనా ఒప్పందం వర్చువల్ విధానంలో ఇటీవల జరిగింది. మానవులకు మెరుగైన జీవితాన్ని అందించడానికి సామాజిక సవాళ్లను పరిష్కరించడానికి, విద్యావేత్తలు మరియు పరిశ్రమల మధ్య బలమైన సహకారాన్ని అందించడానికి ఈ అవగాహన ఒప్పందం ఉపయోగపడుతుంది. ఈ సందర్భంగా క్వాంటమ్ థియరిటికల్ రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ అరుణ్ నెహ్రావత్ మాట్లాడుతూ లైఫ్ సైన్సెస్, హెల్త్‌కేర్, ట్రాన్స్‌పోర్టేషన్, ఫైనాన్స్, ఇండస్ట్రియల్ మరియు స్పేస్ టెక్నాలజీలో అత్యంత అనుకూలమైన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ మరియు క్వాంటమ్ సిస్టమ్‌ల ప్రాముఖ్యత గురించి వివరించారు. అంతేకాకుండా క్వాంటమ్ కంప్యూటింగ్‌పై పరిశోధనలలో భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కార్బన్ నానోట్యూబ్‌లు మరియు మిశ్రమాల నానో టెక్నాలజీస్ సీఈఓ గదాధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచాన్ని మెరుగైన ప్రదేశంగా మార్చడంలో కార్బన్ నానోట్యూబ్ టెక్నాలజీ ప్రభావం అధికంగా ఉందని తెలిపారు.

అధిక నాణ్యత గల కార్బన్ నానోట్యూబ్‌ల తయారీలో నొవో నానాఒ టెక్నాలజీస్ అగ్రగామిగా ఉందని, స్వచ్ఛమైన నీటిని సేకరించేందుకు కార్బన్ నానోట్యూబ్ ఆధారిత పొరలను అభివృద్ధి చేయడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఈ ఒప్పందం పరిశ్రమతో అకడమిక్ సహకారం సాంకేతిక సమస్యలను పరిష్కరించడంలో మరియు లక్ష్యాలను చాలా వేగంగా సాధించడంలో సహాయపడుతుందని మరియు సాంకేతికతలో పురోగతికి కొత్త మార్గాలను తెరవగలదని ఆయన అన్నారు. విఐటి-ఎపి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.వి.కోటారెడ్డి మాట్లాడుతూ కొత్త సాంకేతికతలను అభివృద్ధి చేయడంలో మరియు సంక్లిష్ట సమస్యలకు సులభమైన పరిష్కారాలను కనుగొనడంలో అకాడమియా-పరిశ్రమల సహకారం యొక్క ప్రాముఖ్యతను ఆయన తెలిపారు.

ఫిజిక్స్, డేటా సైన్స్ మరియు ఇంజనీరింగ్‌లోని ఇతర బ్రాంచ్‌లలో మాస్టర్స్ విద్యార్థులకు కొత్త ఉద్యోగ అవకాశాలను సృష్టించడంలో ఈ సహకారం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఐటి-ఎపి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ ముదిగంటి, స్కూల్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ సైన్సెస్ డీన్ డాక్టర్ సంతను మండల్, హెచ్‌ఓడీలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైట్‌హౌస్‌లో ఘనంగా దీపావళి వేడుకలు

## భారతీయ సంప్రదాయ దుస్తులతో 200 మంది అతిథుల సందడి


**వాషింగ్టన్, అక్టోబరు 25:** దీపావళి పర్వదినాన అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్‌లో దీపావళి వేడుకలు ఘనంగా జరిగాయి. జార్జ్ బుష్ పరిపాలనలో పీపుల్స్ హౌస్ పండుగను



జరుపుకోవడం ప్రారంభించినప్పటికీ వైట్‌హౌస్‌చరిత్రలోనే భారీస్థాయిలో దీపావళి వేడుకలను నిర్వహించారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, ప్రథమ మహిళ డాక్టర్ జిల్ బైడెన్ వైస్ ప్రెసిడెంట్ కమలా హారిస్ సమక్షంలో వైట్ హౌస్‌లో దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జో బైడెన్ తన సతీమణి జిల్ బైడెన్‌తో కలిసి వైట్‌హౌస్‌లో దీపావళి విందు ఏర్పాటు చేశారు. మీకు ఆతిథ్యమివ్వడాన్ని గౌరవంగా భావిస్తాను. వైట్‌హౌస్‌లో ఈ స్థాయిలో నిర్వహిస్తున్న తొలి దీపావళి ఇదే. మా వద్ద గతంలో కంటే ఇప్పుడు చాలా మంది ఆసియా-అమెరికన్లు ఉన్నారు. దీపావళిని అమెరికా సంస్కృతిలో సంతోషకరమైన వేడుకలుగా మార్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. నా కార్యనిర్వాహక వర్గం సమక్షంలో దీపాలను వెలిగించడం గౌరవంగా భావిస్తున్నానని బైడెన్ తెలిపారు. యుఎస్‌లోని భారతీయులు, భారత సంతతికి చెందినవారితో పాటు పలువురు అమెరికన్లు కూడా ఈ దీపాల పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. బాణసంచా పేలుస్తూ, స్వీట్లు పంచుతూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.' ఈ వైట్ హౌస్ అందరిదీ అని, ఇక్కడ అన్ని జాతుల వారు, అధ్యక్షుడి కుటుంబంతో కలిసి వారి వారి పండుగలను నిర్వహించుకోవచ్చన్నారు ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్. 100 కోట్ల మంది ప్రజలతో కలిసి బైడెన్ కార్యవర్గం దీపం వెలిగించి చెడుపై మంచి అజ్ఞానంపై విజ్ఞానం, చీకటిపై వెలుతురు జరిపే పోరాటంలో భాగమైందన్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించారు. అతిథులు చీరలు, లెహంగాలు, షెర్వాణీలు వంటి భారతీయ సంప్రదాయ దుస్తులను ధరించి సందడి చేశారు.

# ప్రభుత్వ ఆదేశాలు ఉన్నా ఢిల్లీలో ఆగని టపాసుల మోత

**న్యూఢిల్లీ, అక్టోబరు 25:** ఈ దీపావళికి టపాసులు తయారు చేసినా, నిల్వ చేసినా, కాల్చినా ఫెనాల్టీతో పాటు జైలు శిక్ష తప్పదని ఢిల్లీ ప్రభుత్వం ఆదేశాలు జారీచేసినప్పటికీ, అక్కడ వాటి మోత మాత్రం ఆగలేదు. దాంతో మంగళవారం ఉదయం అక్కడ వాయు నాణ్యత దారుణంగా పడిపోయింది. గాలి తీవ్రస్థాయిలో కలుషితమైంది. సోమవారం సాయంత్రం నుంచి మొదలైన టపాసుల మోత రాత్రి మరింత ఎక్కువైంది. దాంతో మంగళవారం ఉదయం ఆరు గంటల సమయంలో వాయు నాణ్యత సూచి 323 వద్ద ఉంది. ఈ వివరాలను' ది సిస్టమ్ ఎయిర్ క్వాలిటీ అండ్ వెదర్ ఫోర్‌కాస్టింగ్ అండ్ రిసెర్చ్' వెల్లడించింది. గాలి నాణ్యత పలు ప్రాంతాల్లో వెరీ పూర్ కేటగిరీకి పడిపోయిందని పేర్కొంది. లోధి రోడ్డులో 310, ఆర్కే పురంలో 359, ఒక్లాలో 344గా వాయు నాణ్యత రికార్డయింది. గాలి కాలుష్యం తీవ్రంగానే ఉన్నప్పటికీ, గత నాలుగు సంవత్సరాలతో పోలిస్తే ఈ సూచి మెరుగ్గానే ఉన్నట్లు సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వెల్లడించింది.



గాలి నాణ్యత సూచి సున్నా నుంచి 50 మధ్యలో ఉంటే 'గుడ్' అని, 301 నుంచి 400 మధ్యలో ఉంటే 'వెరీ పూర్' అని అర్థం. ఇక దీపావళి వేళ, దేశ రాజధాని నగరం కాలుష్య కాసారంగా మారుతుంది. చలికాలం సమయంలో కాలుష్య తీవ్రతను తగ్గించేందుకు ప్రభుత్వం ముందస్తుగానే హెచ్చరికలు చేసింది. అయితే వాటితో పెద్దగా ప్రయోజనం లేకపోయింది.

## స్థానిక ప్రజాప్రతినిధులకు విలువైన బహుమతులు పంపిన కర్ణాటక మంత్రి

### రూ.లక్ష నగదు, బంగారం, కిలో వెండి

**బెంగళూర్, అక్టోబరు 25:** దీపావళి సందర్భంగా కర్నాటక పర్యాటకశాఖమంత్రి ఆనంద్‌సింగ్ తన నియోజకవర్గం హోస్పేటలోని స్థానిక రాజకీయ నేతలకు విలువైన బహుమతులు పంపించడం వివాదాస్పదంగా మారింది. నియోజకవర్గంలో కొత్తగా ఎన్నికైన మున్సిపల్ కార్పొరేషన్ సభ్యులు, గ్రామ పంచాయతీ సభ్యులకు ఖరీదైన కానుకల్ని ఆనంద్‌సింగ్ పంపించారు. ఒక్కో సభ్యుడికి రెండు సెట్ల బాక్సులు పంపించారు. మున్సిపల్ కార్పొరేషన్ సభ్యులకు పంపిన బాక్సుల్లో రూ.లక్ష నగదు, 144 గ్రాముల బంగారం, కెజి వెండి, ఒక పట్టు చీర, దోతితోపాటు డ్రైఫ్రూట్స్ ఉన్నాయి. గ్రామ పంచాయతీ సభ్యులకు పంపిన బాక్సుల్లో నగదు కాస్త తక్కువగా ఉంది. బంగారం లేదు. మిగతా కానుకలన్నీ ఉన్నాయి. దీపావళి సందర్భంగా తన ఇంట్లో జరిగే లక్ష్మీ పూజకు హాజరు కావాలని ఆహ్వాన పత్రికలతోపాటు ఈ కానుకలను మంత్రి ఆనంద్‌సింగ్ పంపించారు. త్వరలో కర్నాటక అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నందునే మంత్రి ఈ



కానుకలు పంపారని కొందరు విమర్శిస్తున్నారు. ఆయన మద్దతుదారులు మాత్రం ప్రతిఏటా తన సన్నిహితులకు బహుమతులు పంపడం ఆనవాయితీగా వస్తోందని సమర్థిస్తున్నారు. మంత్రి పంపిన బహుమతుల్ని తీసుకునేందుకు కొందరు మన్సిపల్ సభ్యులు నిరాకరించారు.

## డర్టీ బాంబు ప్రయోగంపై - రష్యా, ఉక్రెయిన్‌ల పరస్పర ఆరోపణలు

**కీవ్, అక్టోబరు 25:** డర్టీ బాంబుపై రష్యా, ఉక్రెయిన్ మధ్య మాటల యుద్ధం జరుగుతోంది. డర్టీ బాంబు ప్రయోగానికి సిద్ధమవుతున్నారంటూ ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నాయి. డర్టీబాంబు ప్రయోగానికి ఉక్రెయిన్ సిద్ధమైందంటూ రష్యా చేసిన ఆరోపణలను ఉక్రెయిన్ ఖండించింది. దీనిపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మాట్లాడ్తూ.. రష్యా అలాంటి ఆరోపణలు చేసిందంటే, ఆ దేశమే అటువంటి దాడికి ఏర్పాట్లు చేసుకుంటుందని అర్థమవుతోందన్నారు. జపోరోజియా అణుప్లాంట్ రేడియేషన్ విపత్తును చూపించి రష్యా ప్రపంచాన్ని భయపెడుతోందని ఆయన ఆరోపించారు. దక్షిణ ఉక్రెయిన్‌లోని అతిపెద్ద ఆనకట్టను పేల్చివేస్తామని రష్యా బెదిరిస్తోందని జెలెన్‌స్కీ అన్నారు. దీనిపై ప్రపంచం కఠినంగా స్పందించాలని ఆయన కోరారు. జెలెన్‌స్కీకి అమెరికా మద్దతు లభించింది. ఉద్రిక్తతలు పెంచేందుకే రష్యా ఇలాంటి వాదనలు చేస్తోందని అమెరికా రక్షణమంత్రి లాయిడ్ ఆస్టిన్ విమర్శించారు. రష్యా రక్షణమంత్రి సెర్గీ షోయిగుతో ఫోన్లో మాట్లాడ్తూ ఉద్రిక్తతలు రెచ్చగొట్టేందుకు అలాంటి వాదనలు ఉపయోగించొద్దు అని ఆస్టిన్ అన్నారు. రష్యా వాదనను యుకె, ఫ్రాన్స్, అమెరికా విదేశాంగమంత్రులు తిరస్కరించారు. రేడియో ధార్మికతతో రెచ్చగొట్టేందుకు ఉక్రెయిన్ సమాయత్తమవుతోందన్నారు.

## రిషి సునాక్ ఎన్నిక కీలకమైన మైలు రాయి: అమెరికా అధ్యక్షుడు జో బైడెన్

**వాషింగ్టన్, అక్టోబరు 25:** అమెరికాకు అత్యంత సన్నిహితమైన దేశం బ్రిటన్. ఈ నేపథ్యంలో బ్రిటన్ ప్రధానిగా భారతీయ మూలాలున్న రిషి సునాక్‌ను కన్జర్వేటివ్ పార్టీ ఎన్నుకోవడంపై అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ స్పందించారు. ఇండో-అమెరికన్లతో నిర్వహించిన దీపావళి వేడుకల్లో ఆయన మాట్లాడుతూ,' ఈ రోజు ఈ వార్త తెలిసింది..రిషి సునాక్ బ్రిటన్ ప్రధానిగా ఎన్నికయ్యారు' అని అన్నారు. ఈ మాటలతో దాదాపు 200 మంది అతిథులు హర్షధ్వానాలు చేశారు. రిషి ఎంపికపై బైడెన్ మాట్లాడుతూ, అది ఒక ఎంపిక. మన నిత్యజీవితంలో, దేశం ప్రస్థానంలో అటువంటి ఎంపికలు చేస్తుంటాం. ముఖ్యంగా అమెరికా, భారత్, యుకే వంటి ప్రజ్వాస్వామ్య దేశాల ప్రస్థానంలో జరుగుతుంటాయి. ఈ రోజు ఇప్పుడే ఓ వార్త విన్నాను. బ్రిటన్ ప్రధానిగా రిషి సునాక్ ఎన్నికయ్యారు. ఒక సోదరుడిగా చెబుతున్నాను.. అద్భుతంగా ఉంది. రేపు రాజును కలవ నున్నారు. ఇది కీలకమైన మైలురాయి అని బైడెన్ హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటికే రిషి సునాక్‌కు భారత ప్రధాని మోడీ సహా ప్రపంచ దేశాధినేతల నుంచి అభినందనల సందేశాలు వెల్లువెత్తు తున్నాయి. రిషి బ్రిటన్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక ఆయనతో కలిసి ప్రపంచ సమస్యలపై సన్నిహితంగా కలిసి పనిచేసేందుకు, రోడ్‌మ్యాప్ 2030ని అమలుచేసేందుకు ఎదురుచూస్తున్నట్లు మోడీ ట్విట్టర్‌లో పేర్కొన్నారు.

# నాణ్యమైన విద్యుత్ సరఫరాకే స్మార్ట్ మీటర్లు

## - రైతులను తప్పుదోవ పట్టించటానికి ప్రతిపక్షం కుట్ర - పారదర్శకంగా టెండర్లను నిర్వహిస్తాం - రాష్ట్ర విద్యుత్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**తిరుపతిరూరల్, అక్టోబర్25 ప్రభాతవార్త:** రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి, విద్యుత్ చౌర్యాన్ని అరికట్టాడానికే వ్యవసాయ మీటర్లకు స్మార్ట్ మీటర్లు బిగించడం జరుగుతుందని రాష్ట్ర విద్యుత్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం మంత్రి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడారు. రైతులను తప్పుద్రోవ పట్టించటానికి ప్రతిపక్షాలు, ఎల్లో మీడియా కుట్రలు పన్నుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. పత్రికలలో వాస్తవాలు వ్రాయాలని సూచించారు. స్మార్ట్‌మీటర్లను పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని, ఏవరైన టెండర్లను దక్కించుకోవచ్చునని తెలిపారు. పైలట్ ప్రాజెక్టు కింద శ్రీకాకుళంలో వ్యవసాయ మీటర్లకు 18 వేల పైగా స్మార్ట్‌మీటర్లు బిగించడం జరిగిందని, దీనివల్ల 35 శాతం డబ్బులు, విద్యుత్ ఆధా అవుతుందన్నారు. రైతులకు డి బి టి (డైరెక్టు బెనిఫిట్ ట్రాన్స పర్) ద్వారా ప్రభుత్వం రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేయగా, రైతుల ఖాతాల నుండి డిస్కమ్‌కు ట్రాన్స పర్ అవుతుందన్నారు. డబ్బులు డిస్కమ్‌లకు చెల్లించడం వల్ల రైతులకు డిస్కమ్‌లపై అజమాయిషి ఉంటుందని తెలిపారు. గతంలో రైతు నాయకుల ముసుగులో రైతులకు ఉరితాళ్ళు అవుతాయని బురదజల్లె ప్రయత్నం చేసారని వాపోయారు. రాష్ట్ర వ్యాప్తంగా 18లక్షల 58వేల కనెక్స న్‌లకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అన్ని జిల్లాలలో డి బి టి అకౌంట్లు ప్రారంభించినట్లు తెలిపారు. కెపాసిటీలు బిగించకుండా, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయనందుకు 45వేల98 వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ ఫర్ కాలిపోతున్నాయని, వాటి మరమ్మతుకు రూ.102 కోట్లు ఖర్చు అవుతున్నట్లు తెలిపారు. వైకాపా ప్రభుత్వ హయాంలో ట్రాన్స ఫర్ కాలిన 48 గంటల్లో మరో ట్రాన్స ఫర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదనంగా కూడా ట్రాన్స ఫర్‌లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. మీటర్లు బిగిస్తే, కెపాసిటర్లకు లో, హై విద్యుత్ వచ్చే అవకాశం ఉండదు. మీటర్ల



బాక్స లు, కెపాసిటీలతో కలిపి రూ.14,455 ఖర్చు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కొత్త టెండర్ల పిలవటానికి జ్యుడిషియల్ ప్రియమంకు పంపినట్లు తెలిపారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు చేరాల్సి న నష్టపరిహారం, నాణ్యమైన విద్యుత్, ఎరువులు పంపిణి, నవరత్నాలు పథకాలు పారదర్శకంగా జరుగుతుందని తెలిపారు. కొత్త అంఛనాలు ప్రకారం దాదాపు 6వేల రుపాయలతో 11వందల 50 కోట్ల రుపాయలు మాత్రమే ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే టెండర్లకు పిలవడం జరుగుతుందన్నారు. ప్రజలను రైతులను, పార్టీలను తప్పుద్రోవ పట్టించే విధంగా అభూత కల్పనలు వ్రాయరాదని సూచించారు. టెండర్లను పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని, ఏవరైన పాల్గొనవచ్చునని సూచించారు.

# బ్రహ్మోత్సవాల తరువాత రికార్డు స్థాయిలో వెంకన్న హుండీ ఆదాయం!



-23న రూ.6.31 కోట్లు రాబడి

- 24రోజుల్లో రూ.97.64కోట్లు ఆదాయం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** వడ్డీకాసుల వేంకటేశ్వర స్వామి ఆదాయం ప్రపంచంలోనే ఏ దేవునికి లేనంతగా కానుకల రూపంలో రోజువారీగా హుండీకి సరాసరి 4కోట్ల రూపాయలు వరకు చేకూరుతోంది. గత ఆరునెలల్లో నెలవారీగా 120 కోట్లరూపాయలుపైగానే హుండీ ఆదాయం రావడం తిరు మల తిరుపతి దేవ స్థానం చరిత్రలో రికార్డు నెల కొల్పింది. తాజాగా ఈనెల 5వతేదీ ఏడుకొండలస్వామి సాలకట్ల బ్రహ్మోత్స వాలు ముగియడంతో ఇరవైరోజుల తరువాత ఈనెల 23న హుండీ ఆదాయం 6.31కోట్లు రికార్డు నెలకొల్పింది. తొమ్మిదిరోజులు జరిగిన వెంకన్న సాలకట్ల బ్రహ్మోత్స వాల్లో అక్టోబర్ 1వతేదీ నుంచి 5వరకు ఐదురోజుల హుండీ ఆదాయం అంతంతమాత్రంగారోజువారీగా 3కోట్ల రూపాయలు దాటలేదు. అక్టోబర్ 5రోజుల హుండీ ఆదాయం 13.15కోట్లు రూపాయలు లభించింది. ఇక 3.78లక్షలమంది భక్తులు ఆరోజుల్లో స్వామివారిని దర్శనం చేసుకున్నారు. ఈనెల 24రోజులకుగాను స్వామివారికి భక్తులు మొక్కుబడుల్లో భాగంగా కానుకల రూపంలో హుండీకి సమ ర్పిం చిన ఆదాయం 97.64కోట్లు రూపాయలు చేకూరింది. 18,04,347మంది భక్తులు ఇష్టదైవాన్ని దర్శించుకున్నారు. ఈనెల 23న 80,565మంది భక్తులకు దర్శనం చేయించగా హుండీ ద్వారా 6.31కోట్లు రూపాయలు ఆదాయం వచ్చింది. ఈనెలలో అత్యల్పంగా 5వతేదీ హుండీ ఆదాయం 1.95కోట్లు రూపాయలు లభించింది. 9వతేదీ 5కోట్లు,13న 5.65కోట్లు,20వతేదీ 5.85కోట్లు రూపాయలు, 16న 4.67కోట్లు హుండీకి కానుకలు రాగా మిగిలిన రోజుల్లో సరాసరి 3నుంచి 4కోట్ల రూపాయలు మధ్యే ఆదాయం చేకూరింది. ఇక రోజువారీగా భక్తుల సంఖ్య 80వేలమంది వరకు తిరుమలేశుని దర్శించుకున్నారు. గత ఆరునెలల హుండీ ఆదాయం నెలవారీగా 130కోట్లు రూపాయలు వరకు చేకూరింది. ఇదే అంచనాలతో ఈనెల హుండీ ఆదాయం కూడా 130కోట్ల రూపాయల వరకు ఉండవచ్చని టిటిడి వర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రపంచంలోనే అత్యంత సంపన్నవంతమైన దేవుడుగా, ఏటా వార్షిక ఆదాయం 3,200కోట్లరూపాయలు పైగానే చేకూరుతున్న ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని కోటీశ్వరుడుగానే గణాంకాలు పేర్కొంటున్నాయి. వరుసగా గత ఐదునెలలుగా నెలవారీ హుండీ ఆదాయం పరిశీలిస్తే మార్చినెలలో హుండీ ద్వారానే 128కోట్లు రూపాయలు ఆదాయం లభించగా, ఏప్రిల్‌నెలలో 127.05కోట్లు రూపాయలు, మేమాసంలో 130.5కోట్లు రూపాయలు హుండీ కానుకల ద్వారానే వడ్డీకాసులవాడికి ఆదాయం చేకూరింది. ఇక జూన్‌నెలకు సంబంధించి 123.76కోట్లు రూపాయలు,జులైలో హుండీ ద్వారా 139.45కోట్లు రూపాయలు ఆదాయం చేకూరడం విశేషం. ఆగస్టులో 123కోట్లురూపాయల వరకు చేకూరింది. సెప్టెంబర్‌లో 122.19కోట్లు రూపాయలు హుండీ ఆదాయం లభించింది. ఆరునెలల్లో దాదాపు వెయ్యికోట్లు రూపాయలు పైమాటగానే ఆదాయం హుండీద్వారా రావడం విశేషం. తిరుమలలో సాధారణ సర్వదర్శనం అమలవుతుండటం, దేశవిదేశాల్లోని భక్తులు చాలాకాలం తరువాత తమతమ మొక్కులుతీర్చుకునేందుకు తిరుమలకు ప్రతినెలా భారీగా తరలివస్తుండటం, కానుకల రూపంలో హుండీకి నగదు,నగలు సమర్పించుకోవడం కనిపిస్తోంది.ప్రస్తుతం అక్టోబర్‌నెలకు సంబంధించి హుండీ ఆదాయం గమనిస్తే ఈనెలలో 24రోజులకు 98కోట్లు రూపాయల వరకు లభించింది. మరో వారంరోజులు హుండీ ఆదాయం గమనిస్తే దాదాపు 130కోట్లు రూపాయలు వరకు చేకూరే అవకాశం కనిపిస్తోంది. ఏటా 3వేల కోట్లరూపాయల పైగానే అంచనా వేసే వార్షికబడ్జెట్ లో 1200-1300కోట్లరూపాయలు హుండీ ఆదాయం రాబడిగా నమోదవుతుంది. అయితే ఇప్పుడు ఈ ఏడాది డిసెంబర్‌కే బడ్జెట్ అంచనాలు మించి మొక్కుబడుల రూపంలో కానుకల ద్వారానే దాదాపు 1500-1600కోట్ల రూపాయలు ఆదాయం దాటే సూచనలు ఉన్నాయి.

## వాట్సాప్ సేవలకు గంటన్నర పాటు అంతరాయం స్పందించిన సంస్థ సాంకేతిక సిబ్బంది

**విజయవాడ, అక్టోబరు 22,ప్రభాతవార్త ప్రతినిధి:** వాట్సా ప్‌కు సేవలకు మంగళవారం అంతరాయం ఏర్పడింది.ఒక్క సారి మధ్యాహ్నం వాట్సా ప్ పనిచేయడం మానేసింది.దీంతో వినియోగదారులు అల్లా్లడారు. దాదాపు గంటన్నర తర్వాత వాట్స ప్ తన సేవలను పునరుద్ధరించింది.మధ్యాహ్నం 12.30 గంటల నుండి వాట్స ప్ సర్వర్ డౌన్ కావడంతో సేవలు నిలిచిపోయాయి. దీంతో డాట్స ప్ సందేశాలకు బ్రేక్ పడింది. చాలా మంది ఈ విషయమై సదరు సంస్థకు లక్షలాది ఫిర్యాదులుచేసారు.ఈ క్రమంలో వాట్సా ప్ సాంకేతిక సిబ్బంది అప్రమత్తమయ్యారు.యాప్ సేవలు నిలిచిపోవడానికి గల కారణాలు అన్వేషించారు.ఆ సమస్యను పరిష్కరించడంతో సుమారు మధ్యాహ్నం 2 గంటల తర్వాత నుండి వాట్స ప్ సందేశాలు తిరిగి వెళ్ళడం ప్రారంభించాయి. దీంతో వాట్స ప్ వినియోగదారులు ఊపిరిపీల్చుకున్నారు.ఒక్కసారిగా వాట్స ప్ సేవలకు అంతరాయం కల్గడంతో ఎవరైనా హ్యాక్ చేశారా అనే అనుమానాలు తలెత్తాయి. మరోవైపు వాట్స ప్ సేవలు నిలిచిపోవడంతో ఈ రోజు దేశం లోని కొన్ని చోట్ల సూర్యగ్రహణం కావడంతో...వాట్స ప్‌కు గ్రహణం పట్టిందంటూ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. వాస్తవానికి కొన్ని సాంకేతిక కారణాలతో వాట్స ప్ సేవలు నిలిచిపోయాయి. అయితే హ్యాకింగ్‌కు అవకాశం లేదని నిపుణులు వెల్లడించారు. కాన్ఫిగిరేషన్ సమస్య తలెత్తి ఉండవచ్చని కొందరు నిపుణులు చెబుతున్నారు. మొత్తం మీద 90 నిముషాల తర్వాత వాట్స ప్ సేవలు తిరిగి ప్రారంభం కావడంతో సమస్య పరిష్కారం అయినట్లైంది. ఇతటీవల కాలంలో వాట్స ప్ సేవలకు ఇంత సేపు అంతరాయం కలిగిన దాఖలాలు లేవు. ఎప్పుడైనా సమస్య ఏర్పడిన ఒకటి,రెండు నిముషాలు మినహాయిస్తే అంతకు మించి ఉండేది కాదు. తాజాగా 90 నిముషాల పాటు వాట్స ప్ సేవలు నిల్చిపోవడంతో తమ డేటా ఏమైనా చోరీకి గురవుతుందా,ఎవరైనా హ్యాకింగ్‌కు పాల్పడ్డారా అనే అనుమానాలు తలెత్తాయి. వాట్పస్ సంస్థ మాత్రం ఈ సమస్యపై అధికారికంగా ఇప్పటి వరకు ఎటువంటి ప్రకటన విడుదల చేయలేదు. మేటా సంస్థ ఈ వాట్స ప్ సేవలను అందిస్తోంది.



స్వాధీనం చేసుకున్న కారు, ద్విచక్రవాహనాలు

# నలుగురు ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు

## - ఎర్రచందనం దుంగలు, కారు, ద్విచక్ర వాహనాలు, 5 సెల్‌ఫోన్‌లు, గొడ్డళ్లు స్వాధీనం

## - సమాచారం ఇస్తే అక్రమ రవాణా నియంత్రిస్తాం

## విలేకరుల సమావేశంలో ఎస్పీ అన్బురాజన్

**కడప క్రైం, అక్టోబరు 25, ప్రభాతవార్త:** వైఎస్ఆర్ జిల్లాలోని మైదుకూరు సబ్ డివిజన్ పరిధిలోని కాశినాయన మండలం సావిశెట్టిపల్లె అటవీ ప్రాంతంలో ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడుతున్న నలుగురు ఎర్రచందనం స్మగ్లర్లను కాశినాయన పోలీసులు అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తెలిపారు. సావిశెట్టిపల్లెకు సుమారు 4 కి.మీ దూరంలోని జింకపిల్ల గొంది వద్ద అక్రమ రవాణాకు సిద్ధంగా ఎర్రచందనం దుంగలు ఉంచినట్లు సమాచారం రావడంతో తన ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ తుషార్ డూడి ఆధ్వర్యంలో ఫ్యాక్షన్ జోన్ డీఎస్పీ చెంచుబాబు, మైదుకూరు డీఎస్పీ వంశీదర్‌గౌడ్‌ల సమక్షంలో టాస్క్‌ఫోర్స్ సీఐ నాగభూషణం, కాశినాయన ఇన్‌ఛార్జి ఎస్సై హరిప్రసాద్, వారి సిబ్బంది మంగళవారం ఉదయం దాడులు చేసి ఎర్రచందనం దుంగలు, ఒక కారు, 2 ద్విచక్ర వాహనాలు, 5 సెల్‌ఫోన్లు, గొడ్డెళ్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో కడప జిల్లా కలసపాడు మండలం మహబూబ్‌నగర్ కాలనీకి చెందిన సగిలి భాస్కర్, ప్రకాశం జిల్లా కొమరోలుకు చెందిన తేలిక రమణయ్య, కడప జిల్లా ఖాజీపేట మండలం నాగపట్నంకు చెందిన సారె వెంకట సుధాకర్, పాతూరు నాగభూషణంలను అరెస్టు చేయడం జరిగతిందన్నారు. గతంలో కూడా భాస్కర్ ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడుతుండేవారని ఎస్పీ తెలిపారు. ఇతనిపై పలుకేసులు కూడా ఉన్నట్లు తెలిపారు. అంతేకాకుండా తేలిక రమణయ్య సీఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్‌గా పని చేసేవాడని, 2 నెలల సెలవుపై ఇంటికి వచ్చిన రమణయ్య అక్రమంగా డబ్బు సంపాదించాలనే దురుద్దేశంతో స్మగ్లర్లతో వెళ్లాడని ఎస్పీ తెలిపారు. పాతూరు నాగభూషణం గతంలో అటవీ శాఖలో ప్రొటెక్షన్ వాచర్‌గా పని చేయడమే కాకకుండా గతంలో దారి దోపిడీ కేసు కూడా నమోదైందన్నారు. ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్టు చేయడంలో విశేష ప్రతిభ కనపరిచిన ఫ్యాక్షన్ జోన్ డీఎస్పీ చెంచుబాబు, మైదుకూరు డీఎస్పీ వంశీదర్‌గౌడ్, టాస్క్‌ఫోర్స్ సీఐ నాగభూషణం, కాశినాయన ఇన్‌ఛార్జి ఎస్సై హరిప్రసాద్, వారి సిబ్బందిని అభినందించడంతో పాటు రివార్డులు కూడా అందజేయడం జరుగుతుందన్నారు. విలేకరుల సమావేశంలో ఫ్యాక్షన్ జోన్ డీఎస్పీ చెంచుబాబు, మైదుకూరు డీఎస్పీ వంశీదర్‌గౌడ్, టాస్క్‌ఫోర్స్ సీఐ నాగభూషణం, కాశినాయన ఇన్‌ఛార్జి ఎస్సై హరిప్రసాద్, వారి సిబ్బంది పాల్గొన్నారు.

# ఎపి విద్యావిధానానికి దేశవ్యాప్తంగా ప్రశంసలు

## - ఫ్యామిలీ డాక్టర్ ట్రయల్ రన్ విజయవంతం

### వైఎస్సార్సీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాలల అభివృద్ధికి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలుచేస్తున్న పలు కార్యక్రమాలను అటు కేంద్ర ప్రభుత్వంతో పాటు పలు రాష్ట్ర ప్రభుత్వాలు స్ఫూర్తిగా తీసుకుని ఆయా రాష్ట్రాల్లో వాటి అమలుకు శ్రీకారం చుడుతున్నాయని వైఎస్సా ర్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడి వెల్లడించారు. మంగళవారం ట్వీట్టర్ వేదికగా ఆయన పలు అంశాలను వివరించారు. తాజాగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల్లో ఏపీ విద్యావిధానాన్ని అమలుచేయాలని అక్కడి ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ స్ఫూర్తితో ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 'నాడు-నేడు' పనులు చేపట్టిన ప్రభుత్వం పాఠశాలల రూపురేఖలు మారుస్తోందని వివరించారు. యూపీలో 75 జిల్లాల్లో 15 వేల పాఠశాలల్లో 'నాడు-నేడు' పనులు అమలుకు అక్కడి ప్రభుత్వం సిద్ధమవుతోందని విజయసాయిరెడ్డి వివరించారు. విద్యార్థులు ఎవరూ కూడా చదువులకు దైరం కాకుండా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్స హిస్తూ, జగనన్న అమ్మఒడి, గోరుముద్ద, విద్యాకానుక తదితర అనేక కార్యక్రమాలను అమలుచేసోత ందని విజయ సాయిరెడ్డి వివరించారు. వీటన్నింటితో పాటు స్కూళ్ళు అందుబాటులో లేనివారు, దూర ప్రాంతాల్లో నివసించే పిల్లలు నడవాల్సి న లేకుండా రవాణా ఛార్జీలను సైతం చెల్లించనుందని తెలిపారు. ట్రాన్స పోర్టు చార్జీల కింద ఒక్కో విద్యార్థికి నెలకు రూ.600 చొప్పున పది నెలల పాటు చెల్లించడం జరుగుతుందన్నారు. 2022-23 సంవత్స రానికి ప్రభుత్వం రవాణా చార్జీలు చెల్లించనుందని వివరించారు. ఈ విధానం ద్వారా 40 వేల మందికి పైగా విద్యార్థులకు లబ్ది చేకూరుతుందని, రవాణా ఛార్జీలు కింద ప్రభుత్వం రూ.24.25 కోట్లు ఖర్చు చేయనుందని విజయసాయిరెడ్డి వివరించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ చేయాలన్న సంకల్పంతో రూపొందించిన ఫ్యామిలీ డాక్టర్ విధానం ట్రయల్ రన్ విజయవంతమైందని విజయసాయిరెడ్డి అన్నారు. ట్రయల్ రన్‌లో భాగంగా కేవలం రెండు రోజుల్లోనే 11505 మందికి చికిత్స అందించి ఫ్యామిలీ డాక్టర్ విధానం గ్రామీణ ప్రజల మన్ననలు అందుకుందన్నారు. నాణ్యమైన వైద్య సేవలు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నదే జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం సంకల్పమని విజయసాయిరెడ్డి వివరించారు.

## వేడుకగా వెంకన్నకు దీపావళి ఆస్థానం

**తిరుమల,అక్టోబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు కలియుగవైకుంఠవాసుడు శ్రీవేంకటేశ్వర స్వామి కొలువైన తిరుమల ఆలయంలో సోమవారం దీపావళి పర్వదినాన ఉదయం ఆస్థానం వేడుకగా జరిగింది. వైఖానస ఆగమోక్తంగా ఈ ఆస్థానాన్ని టిటిడి ఆలయ అర్చకులు జరిపించారు. సోమవారం ఉదయం 7గంటల నుంచి 9గంటల వరకు బంగారువాకిలిలోని ఘంటామండపంలో దీపావళి ఆస్థానం నిర్వహించి,శ్రీదేవిభూదేవిలతో కలసి మలయప్పస్వామి ఘంటామండపంలో ఏర్పాటుచేసిన సర్వభూపాలత వాహనంలో గరుడాళ్వార్‌కు అభిముఖంగా వేంచేపుచేశారు. సేనాధిపతి విశ్వక్సే నులవారిని స్వామివారి ఎడమపక్కన మరొక పీఠంపై దక్షిణ అభిముఖంగా వేంచేపుచేయించి ప్రత్యేక పూజ, హారతి, ప్రసాద నివేదనలను అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిం చారు. నూతన పట్టువస్త్రాల్లో మూలవిరాట్టు, ఉత్స వమూర్తులు దేదీప్యమానంగా భక్తులకు దర్శనమిచ్చారు.

# సూర్య గ్రహణ సమయంలో రోటిలో నిలబడిన రోకళ్లు!



**జగ్గయ్యపేట, అక్టోబరు 25, ప్రభాతవార్త :** సూర్యగ్రహణ సమ యంలో ప్రకృతిలో కంటికి కన్పించని తరంగధైర్యాలు, ఘాఢత పెరిగే భూమ్యాకర్షణ శక్తి గురించి శాస్త్రవేత్తలు పరిశోధనలు కొనసా గిస్తున్నా తెలుగు వారు ప్రాచీన కాలంగా తమ అనుభవంతో గమనించిన ఈమార్పును గుర్తు పడుతూ రోటిని, రోకళ్ళను పరిశోధనా వస్తువులుగా ఉపయో గిస్తూ అయస్కాంత శక్తి విశిష్టతను చాటుతున్నారు. 22 సంవత్స రాలకు ఒకసారి వస్తున్న పాక్షిక సూర్యగ్రహణం మంగళవారం సాయంత్రం ప్రజానీకానికి అద్భుతఘట్టంగా ఆవిష్కృతం అయ్యింది. సాయంత్రం దాదాపు ఐదు గంటల నుండి గం.6.32ల వరకు సూర్యగ్రహణ పట్టువిడుపు కొనసాగింది. అయితే హైందవ సంస్కృతిలో గ్రహణ కాలంలో ఆచరించాల్సి న, ఆచరించకూడని విషయాల గురించి విస్తృత ప్రచారంలోవున్న విషయం తెలిసిందే. వేదాలు చదివిన వారు, సనాతన ధర్మంలోని పండితులు గ్రహణ సమయంలో జపతపాలకు శక్తి ఎక్కువగా చేకూరుతుందని ప్రాచీన శాస్త్రాల్లో సుస్పష్టంగా ఉందని అంటున్నారు. మరొకరికి ఇబ్బంది వాటిల్లకుండా వారి ఆచారవ్యవహారాలను వారు కొనసాగిస్తుండటం సార్వజనీకం. అయితే కొందరు వీటిని ముఢాచారాలుగా వ్యతిరేకిస్తూ వారి మనోభావాలను చులకనచేస్తూ వికృత కృత్యాలకు తలపడుతుండటం అక్కడక్కడ కన్పిస్తుంటాయి. అందుకు బదులుగా ఆచారాలను నమ్మేవారిని వారి విశ్వాసాల నుండే అందులోని సైన్స్ గురించి వివరించి అవగాహన కలిగించటం ద్వారా ఇవి మహత్యాలు కాదు, సహజ సిద్ధమైన ప్రకృతి నియమాలు అనే విషయాలను తెలియజెప్పే విధానాలను విద్యావంతులు అనుసరించటంలేదు. ఈక్రమంలో ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతంలోని షేర్‌మహ్మద్‌పేట, బండిపాలెం, వేదాద్రి ప్రాంతాల్లో పలువురు సూర్యగ్రహణ సమయంలో ఈప్రయోగాలు చేశారు. ఎప్పుడూ సపోర్టు లేకుండా రోలులో నిటారుగా నిలువలేని రోకలి గ్రహణ సమయంలో నిలిచివుండటం వారికి ముచ్చట గొలిపింది. గ్రహణ కాలమంతా అలాగే నిలిచివున్న ఈరోకలి పట్టువిడుపు పూర్తికాగానే వాలిపోవటం కూడా విచిత్రంగానే ఆయాప్రాంతవాసులను ఆశ్చర్యపర్చాయి. భూ భ్రమణం, చంద్రుడు సూర్యబింబానికి అడ్డుగా వచ్చిన సందర్భంలో సూర్యరశ్మి ప్రసారానికి అంతరాయం ఏర్పడటం, ఆయా ప్రాంతాల్లో చంద్రుని నీడపడటం గురించి సహజంగా అందరికి తెలిసిందే. అయితే ఈసమయంలో ప్రకృతిలోవచ్చే స్వల్పమార్పుల గురించి ఇంకా మరింత పరిశోధనలు జరుగాల్సి వుందని విద్యావంతులు అంటున్నారు. సాంకేతిక విద్యను అభ్యసిస్తున్న నేటి ఆధునిక యువత కూడా ఈదిశగా స్వీయ పరిశోధనలకు దృష్టిసారించాలని వారు ఆకాంక్షిస్తున్నారు

## సూర్యగ్రహణంతో ఉదయం ఆలయం మూసివేసిన పూజారులు


**తిరుమల,అక్టోబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** సూర్యగ్రహణం ప్రభావంతో మంగళవారం ఉదయం 8.11గంటలకు తిరుమల శ్రీవారి ఆలయాన్ని ఆలయ అర్చకులు, అధికారులు మూసివేశారు. ఆలయ సాంప్రదాయంతో గ్రహణ సమయానికి 12గంటలు ముందు ఆలయ తలుపులు మూసివేస్తారు. ఈ కారణంగా మంగళవారం ఉదయం 8.11గంటల నుంచి రాత్రి 7.30గంటలవరకు ఏకధాటిగా ఆలయాన్ని మూసి దర్శనాలను రద్దుచేశారు. సాయంత్రం 5.11గంటల నుంచి రాత్రి 6.27గంటల వరకు సూర్యగ్రహణం ప్రభావంచూపింది. ఆ తరువాత ఆలయంలో పుణ్యాహవచనమ్, ఆలయ శుద్ధి చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, ఆలయ ఇన్‌ఛార్జిడిప్యూటీ ఇఓ పి.హరీంద్రనాథ్, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, నరసింహదీక్షితులు, సన్నిధి తదితరులు ఆలయా తలుపులు తెరిచారు. శాస్త్రోక్తంగా మూలవిరాట్టుకు ప్రత్యేక హారతులు, నైవేద్యం సమర్పించారు. రాత్రి 8గంటలకు సర్వదర్శనం చేయించారు. గ్రహణంతో అన్ని దర్శనాలు రద్దుచేయగా, సర్వదర్శనంలో తిరుమలలో ఉన్న భక్తులకు మాత్రమే 12వేలమంది భక్తులకు మహాలఘులో గోవిందుని దర్శనం చేసుకున్నారు. తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనం,వైకుంఠం క్యూకాంప్లెక్స్, ఇతర ప్రాంతాల్లో అన్నప్రసాద వితరణ నిలిపివేశారు.

# అంతర్రాష్ట్ర మోటార్ సైకిళ్ల చోరీ ముఠా అరెస్ట్

## నలుగురు నిందితులు అరెస్ట్ - 40 మోటార్ సైకిళ్లు స్వాధీనం

## - ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని 5 జిల్లాల్లో చోరీలు

**జగ్గయ్యపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** జల్సాలు, దురలవాట్లకు లోబడి సులభంగా డబ్బు సంపాదించి ఎంజాయ్ చేయటమే పనిగా పెట్టుకున్న అంతరాష్ట్ర మోటార్ సైకిళ్ళ చోరీ ముఠాను ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట సర్కిల్ పరిధిలోని చిల్లకల్లు పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. ఆంధ్రా, తెలంగాణాల్లోని ఐదు జిల్లాల్లో దాదాపు రూ.25 లక్షల విలువైన 40 మోటార్ సైకిళ్ళను ఈముఠా సభ్యులు చోరీచేశారు. జగ్గయ్యపేట మండల కేంద్రమైన చిల్లకల్లు పశువుల సంత ప్రాంగణంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో విజయవాడ కమిషనరేట్ పోలీస్ డిప్యూటీ కమిషనర్ డి మేరీ ప్రశాంతి సంఘటన పూర్వపరాలు వెల్లడించారు. గుంటూరు జిల్లా సత్తెనపల్లి మండలం నారాయణగూడాకు చెందిన ముక్కాల ముకేష్ (22), గుంటూరు జిల్లా సత్తెనపల్లి మండలం వెంకటపతి కాలనీకి చెందిన బూరె సైదా (21), అదే జిల్లా సత్తెనపల్లి మండలం బురుగు బంజా గ్రామానికి చెందిన గుంజి లక్ష్మయ్య (23), మోటార్ సైకిళ్ళను కొనుగోలుచేసిన గుంటూరు జిల్లా నరసరావుపేటకు చెందిన కొమ్మిశెట్టి కోటేశ్వరరావులను పోలీసులు అరెస్ట్‌చేశారు. అత్యంత చాకచక్యంగా ఈనేరాల గుట్టును బట్టబయలుచేసిన సిఐ నాగమురళి, చిల్లకల్లు ఎస్ఐ సిహెచ్ చినబాబు, వత్స వాయి ఎస్ఐ మహాలక్ష్ముడు, చిల్లకల్లు పోలీస్‌స్టేషన్, నందిగామ సిసిఎస్ సిబ్బందిని డిసిపి మేరీ ప్రశాంతి ప్రత్యేకంగా అభినందించి నగదు రివార్డులు బహూకరించారు. గత ఆదివారం జగ్గయ్యపేట ఆటోనగర్ వద్ద పోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండగా ముగ్గురు యువకులు మోటార్ సైకిళ్ళపై వెళ్తూ పోలీసులను గమనించి పారిపోయే ప్రయత్నంచేశారు. దీంతో పోలీసులు వెంటపడి వారిని ఛేజ్‌చేసి పట్టుకుని విచారిస్తే నేరానికి సంబంధించి వివరాలు బయటకు వచ్చాయి. ఈనెల 9వ తేదీన జగ్గయ్యపేట మండలం ముక్త్యాల గ్రామంలో నది ఒడ్డున గల శ్రీభవానీముక్తేశ్వరస్వామి వారి దేవాలయం ముందు పార్కుచేసిన మోటార్‌సైకిల్‌ను చోరీచేసిన నిందితులు దాన్ని సమీపంలోని కె అగ్రహారం గ్రామశివార్లలో రహదారిపక్కనగల పాడుబడిన ఫ్యాక్టరీ వెనుకగల రేకుల షెడ్‌లో దాచారు. దాన్ని గత ఆదివారం అమ్మేందుకు



నిందితుల నుండి స్వాధీనపర్చుకున్న మోటార్‌సైకిళ్లను పరిశీలిస్తున్న డిప్యూటీ కమిషనర్ మేరీ ప్రశాంతి

ప్రయత్నిస్తూ పట్టుబడ్డారు. జగ్గయ్యపేట, వత్స వాయి, నల్గొండ టౌన్, నరసరావుపేట, వినుకొండ, గుంటూరు, వేదాద్రి రోడ్, అద్దంకి, చిలకలూరిపేట, పరుచూరులోని కారంపూడి రోడ్, చిలకలూరిపేట సుబాబుల్ తోటవద్ద, నలొ ండ మెడికల్ కళాశాలవద్ద, పెనుగంచిప్రోలు అమ్మవారి గుడివద్ద, మిర్యాలగూడెం, ముక్త్యాల, నడమర్రు, బేతపూడి, కోసూరు, ఉట్లపాలెం, అశ్వారుపేట, సూరారెడ్డిపాలెం పెట్రోల్‌బంక్‌వద్ద, ఆత్మకూరు, జగ్గయ్యపేట ఎస్‌బిఐ వద్ద, బొబ్బిళ్ళపాడు, కారంపూడి, బొమ్మరాజుపల్లి, నారాకోడూరు, వత్స వాయి శీతల గిడ్డంగి వద్ద, జొన్నలగడ్డ గ్రామాల్లో వీరు మోటార్‌సైకిళ్ళు చోరీచేశారు.

## కాల్‌మనీ చిట్టీల దందాలో బాధితులు విలవిల

**ఎ కొండూరు, అక్టోబరు 25, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలంలో కాల్‌మనీ వ్యాపారం, చిట్టీల అక్రమ వ్యాపారం జోరుగా సాగుతున్నా అధికారులు ఏ మాత్రం పట్టించుకోకుండా నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నారని మండల ప్రాంత ప్రజలు అధికారుల నిర్లక్ష్య వైఖరిని విమర్శించారు. ఈ మండలంలో కంభంపాడు, చీమలపాడు, రామచంద్రాపురం, ఎ కొండూరు తదితర గ్రామాల్లో కొందరు వ్యక్తులు ఈ అక్రమ కాల్‌మనీ దందా చిట్టీల దందా నిర్వహిస్తూ పేద, మధ్య తరగతి, చిరు వ్యాపారుల నుండి అధిక వడ్డీ వసూలు చేస్తూ నడ్డి విరుస్తున్నారు. ఈ మండలంలో స్థానికులే కాకుండా, స్థానికేతరులు మైలవరం, తిరువూరు, నూజివీడు, జంక్షన్, ఏలూరు తదితర దూరం ప్రాంతాల నుండి ఈ కాల్ మనీ వ్యాపారులు కోట్లలో వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఈ కాల్‌మనీ దందా, చిట్టీల దందా వ్యాపారుల 'వడ్డీ' దెబ్బకు సామాన్య, మధ్యతరగతి ప్రజలు, చిరువ్యాపారులు విలవిలలాడుతున్నారు. ఈ అక్రమ దందా వ్యాపారుల భారీ నుండి రక్షించాలని లేకపోతే ఉరివేసుకుని బలవన్మరణాలే శరణ్యమని పలువురు బాధితులు వాపోతున్నారు. ఇకనైనా ఈ కాల్‌మనీ అక్రమ దందా, చిట్టీల వ్యాపారాస్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని పలువురు బాధితులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఆకాశంలో అద్భుతం

దేశంలో ముందుగా కనిపించిన ఈ సూర్య గ్రహణం భారత్‌లో మాత్రం పాక్షికం గా సూర్యాస్తమయవేళ నాలుగు గంటల 29 నిమిషాల నుంచి సాయంత్రం ఆరు గంటల 26 నిమిషాల వరకు ఇది కొనసాగింది. భారత్‌లో మొదట ఢిల్లీతో పాటు జమ్మూ కాశ్మీర్, వారణాసి, అమృత్‌సర్‌లో కనిపించగా ఆ తరువాత ఇతర రాష్ట్రాల్లో కనిపించింది. తెలుగు రాష్ట్రాల్లో కొంత ఆలస్యంగా కనిపించింది. హైదరాబాద్‌లో నాలు గు గంటల 59 నిమిషాలకు, విజయవాడలో నాలుగు గంటల 49 నిమిషాలకు, తిరుపతిలో ఐదు గంటల ఒక నిమిషానికి పాక్షిక సూర్యగ్రహణం మొదలయ్యింది. హై ద రాబాద్‌లో సాయంత్రం ఐదు గంటల 55 నిమిషాలకు ముగియగా ఇతర ప్రాంతాలలో పది నిమిషాల నుంచి పావు గంట తేడాతో ముగిసింది. కాగా గ్రహణ మధ్య కాలం ఐదు గంటల 29 నిమిషాలుగా అధికారులు వెల్లడించారు. పాక్షిక సూర్య గ్రహణం నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లో శ్రీకాళహస్తి మినహా అన్ని దేవాలయాలు మూ సివేయగా గ్రహణం వీడిన తరువాత సంప్రోక్షణ తరువాత తిరిగి తెరుచుకుని దైవ దర్శనాలకు అనుమతిచ్చారు. మరోవైపు 22 ఏళ్ల తరువాత ఏర్పడ్డ ఈ ఆకాశంలో అద్భుత ఘట్టాన్ని తిలకించేందుకు హైద రాబాద్ సహా తెలుగు రాష్ట్రాల్లోని అనేకచోట్ల ఔత్సాహికులు టెలిస్కోప్‌లను ఏర్పాటు చేసుకున్నారు. ఇదే సమయంలో బిర్లా ప్లానిటోరియం సహా పలుచోట్ల కొందరు శాస్త్రవేత్తలు ఔత్సాహికుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఇదే సమయంలో టెలిస్కోప్‌ను భారీ స్క్రీన్‌కు అనుసంధానం చేయడ ం ద్వారా ఎక్కువ మంది ఈ గ్రహణాన్ని వీక్షించేందుకు అవకాశం కల్పించారు. మరికొన్ని చోట్ల నల్ల కళ్లద్దాలతో పలువురు ఈ గ్రహణాన్ని వీక్షించారు.

గ్రహణ సమయంలో ముగిసిన తరువాత నదుల వద్ద ప్రత్యేక పూజలు

ఇదిలావుండగా పాక్షిక సూర్య గ్రహణ సమయంలో దేశ వ్యాప్తంగా అనేకచోట్ల నదీ తీరాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రహణం మొదలైన సమయంలో ముగిసిన తరువాత ఈ పూజలు మరింతగా నిర్వహించారు. పలు రాష్ట్రాల వారు ఈ పూజల్లో పాల్గొన్నారు. గ్రహణం ముగిసిన తరువాత నదీ తీరాల్లో అనేక మంది త మ పితృ దేవతలకు నువ్వులు వదిలి నివాళులు అర్పించారు. ఇక గ్రహణం ముగిసిన అనంతరం తరువాత అన్నిచోట్ల ప్రజలు తమ ఇళ్లను కడిగి, ఇళ్లలోని పూజా గదుల ను శుభ్రం చేసుకుని పూజలు చేయడం కనిపించింది. ఇక ఆలయాలలో ఆగమన శాస్త్రానుసారం సంప్రోక్షణలు నిర్వహించిన రాత్రి ఏడున్నర నుంచి ఎనిమిది గంటల త రువాత భక్తులను దర్శనాలకు అనుమతిచ్చారు. గ్రహణం ముగిసిన తరువాత తెలుగు రాష్ట్రాల్లో అన్ని ఆలయాల వద్ద భక్తుల రద్దీ కనిపించింది. గ్రహణం ముగిసిన త రువాత భక్తులు దేవాలయాలను వెళ్లడం ఆనవాయితీగా వుండడంతో దాదాపు అన్ని ఆలయాల వద్ద రద్దీ బాగా కనిపించింది. కాగా గ్రహణ నేపథ్యంలో దేశ వ్యాప్తం గా చాలా కాలం తరువాత అన్నిచోట్ల ఇళ్లలో పూజాధికాలు నిలిపివేశారు. గత ఏడాది ఉదయం వేళ ఏర్పడ్డ సూర్య గ్రహణ నేపథ్యంలో మిట్ట మధ్యాహ్నం పూజా దికాలను నిర్వహించడం తెలిసిందే. కానీ మంగళవారం నాటి పాక్షిక సూర్య గ్రహణం కారణంగా రాత్రి ఏడు గంటల తరువాత కానీ ఇళ్లలో పూజాధికాలు మొదలు కా లేదు.

## అక్రమ లావాదేవీలపై తక్షణ ఫిర్యాదుతో ఎస్‌బిఐ డబ్బు వాపస్

**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** డిజిటల్ మోసాలు, సైబర్ నేరాలు పెరిగిపోతుండటంతో ఎస్‌బిఐ తన ఖాతాదారులను అప్రమత్తం చేసింది. అనధికారిక లావాదేవీలను నిర్వహించినట్లు గుర్తించి వెంటనే దాన్ని తమకు తెలియచేయాలని, ఇందువల్ల మోసానికి గురైన సొమ్మును వాపస్ చేసేందుకు అవకాశం ఉంటుందని స్పష్టం చేసింది. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటనలో సంబంధిత నేరగాళ్ల ఖాతాల్లోని నగదు స్తంభించిపోతుందని వెల్లడించింది. తద్వారా బాధితుని ఖాతా నుండి బదిలీ అయిన నగదును ఇతర ఖాతాలకు బదిలీ అవ్వకుండా చేయవచ్చని పేర్కొంది. నేరం జరిగిన వెంటన తమకు ఫిర్యాదు చేసినట్లయితే పోయిన డబ్బును తిరిగి వచ్చే వీలుందని తెలిపింది. ముఖ్యంగా ప్రస్తుతం పండగ సీజన్ కావడంతో డిజిటల్ లావాదేవీ యాప్‌లు, ఆన్‌లైన్ బ్యాంకింగ్ సేవలను ఉపయోగించుకునే సమయంలో జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. అనధికారిక లావాదేవీల నేపథ్యంలో వెంటనే 18001234 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని ఎస్‌బిఐ తెలియచేసింది.

## అక్రమ లావాదేవీలపై తక్షణ ఫిర్యాదుతో ఎస్‌బిఐ డబ్బు వాపస్

**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** డిజిటల్ మోసాలు, సైబర్ నేరాలు పెరిగిపోతుండటంతో ఎస్‌బిఐ తన ఖాతాదారులను అప్రమత్తం చేసింది. అనధికారిక లావాదేవీలను నిర్వహించినట్లు గుర్తించి వెంటనే దాన్ని తమకు తెలియచేయాలని, ఇందువల్ల మోసానికి గురైన సొమ్మును వాపస్ చేసేందుకు అవకాశం ఉంటుందని స్పష్టం చేసింది. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటనలో సంబంధిత నేరగాళ్ల ఖాతాల్లోని నగదు స్తంభించిపోతుందని వెల్లడించింది. తద్వారా బాధితుని ఖాతా నుండి బదిలీ అయిన నగదును ఇతర ఖాతాలకు బదిలీ అవ్వకుండా చేయవచ్చని పేర్కొంది. నేరం జరిగిన వెంటన తమకు ఫిర్యాదు చేసినట్లయితే పోయిన డబ్బును తిరిగి వచ్చే వీలుందని తెలిపింది. ముఖ్యంగా ప్రస్తుతం పండగ సీజన్ కావడంతో డిజిటల్ లావాదేవీ యాప్‌లు, ఆన్‌లైన్ బ్యాంకింగ్ సేవలను ఉపయోగించుకునే సమయంలో జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. అనధికారిక లావాదేవీల నేపథ్యంలో వెంటనే 18001234 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని ఎస్‌బిఐ తెలియచేసింది.

## భాగ్యలక్ష్మీ మందిరంలో గవర్నర్ తమిళిసై పూజలు

**హైదరాబాద్ (చార్మినార్), అక్టోబరు 25, ప్రభాతవార్త :** దీపావళీ పండుగను పాతబస్తీ ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. చార్‌కమాన్, చార్మినార్, గుల్జా రాహౌస్, పురానాపూల్, అలియాబాద్, గౌలిపుర, దూద్‌బౌలి ప్రాంతాల్లో పండుగ వాతావరణం కనిపించింది. కాగా గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ కుటుంబ సభ్యులతో కలిసి చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీమందిరంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాతనగరానికి గవర్నర్ విచ్చేసిన సందర్భంగా చార్మినార్ పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, జహీరాబాద్ ఎంపి బిబి పాటిల్, మెదక్ ఎంపి ప్రభాకర్ రెడ్డి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, ఎమ్మెల్సీలు జనార్దన్ రెడ్డి, ఎల్.రమణ, మాజీ శాసనసభ్యులు బాబూమోహన్, జహీరాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డితోపాటు పలువురు ప్రము ఖులు భాగ్యలక్ష్మీ మందిరంలో అమ్మవారికి పూజలు జరిపారు. జంట నగరాల్లోని పలు ప్రాంతాలకు చెందిన వేలాదిమంది భక్తులు క్యూలో నిలబడి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు మందిరం కమిటీ తరుపున శ్రీ భాగ్యలక్ష్మీ అమ్మవారి ఖజానా పంపిణీ చేశారు. కాగా మంగళవారం జరిగిన సూర్యగ్రహణం సందర్భంగా పాతబస్తీలోని హిందువులకు సంబంధించిన షాపులు, దుకాణాలను మూసివేశారు. అదే చార్మినార్ చార్మినార్ శ్రీభాగ్యలక్ష్మీ మందిరం, చార్మినార్ శ్రీ మహదేవ్ మందిరం, చార్‌కమాన్ శివ మందిరం, బాలాజీ మందిరంతోపాటు హైదరాబాద్ పాతబస్తీలోని అన్ని దేవాలయాలు, మందిరాలను మూసివేశారు.

### మునుగోడు ఉపఎన్నికతో

## నల్గొండ, యాదాద్రి జిల్లాల్లో ఎస్‌ఏ-1 పరీక్షలు వాయిదా

**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 1 నుంచి 10వ తరగతి విద్యార్థులకు నవంబర్ 1 నుంచి సమ్మేటివ్ అసెస్‌మెంట్(ఎస్‌ఏ)-1 పరీక్షలను నిర్వహించనున్న సంగతి తెలిసిందే. అయితే నల్గొండ జిల్లా మునుగోడు శాసనసభ నియోజకవర్గానికి నవంబర్ 3న ఉపఎన్నిక జరగనున్న నేపథ్యం లో నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో జరగాల్సి న ఎస్‌ఏ-1 పరీక్షలను వాయిదా వేశారు. ఈ రెండు జిల్లాల్లో ఎస్‌ఏ-1 పరీక్షలను నవం బర్ 9 నుంచి 16 వరకు నిర్వహించాలని పాఠశాల విద్య డైరెక్టర్ ఆదేశిస్తూ.. ఇందుకు సంబంధించిన రివైజ్డ్ షెడ్యూల్‌ను విడుదల చేశారు. రాష్ట్రంలో ఎస్‌ఏ-1 పరీక్షను 11 పేపర్లకు నిర్వహించనున్న విషయం తెలిసిందే. ఎస్‌ఏ-2తోపాటు, వార్షిక పరీక్షలను ఇకపై 6 పేపర్లకే నిర్వ హించనున్నారు. మునుగోడు ఉప ఎన్నిక నేపథ్యంలో తమ జిల్లాల్లో ఎస్‌ఏ-1 పరీక్షలను రీషెడ్యూల్ చేయాలని కోరుతూ నల్గొండ, యాదాద్రి జిల్లాల డీఈవోలు పాఠ శాల విద్య డైరెక్టర్‌కు విజ్ఞప్తి చేయగా.. రివైజ్డ్ షెడ్యూల్ స్కూల్ ఎడ్యు కేషన్ డైరెక్టర్ జారీ చేశారు. నవంబర్ 9 నుంచి 16 వరకు జరిగే ఎస్‌ఏ-1 పరీక్షలు 9, 10 తరగతి విద్యార్థులకు ఉదయం 10 గంటల నుంచి 12.45 గంటల వరకు పేపర్-1ను.. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు పేపర్-2ను నిర్వహించాలని సూచిస్తూ ఉత్తర్వులిచ్చారు.

## మునుగోడులో ఎగిరేది కాషాయ జెండానే

### మందు, మాంసం, మనీతో ఎన్నికల్లో గలవాలని ప్రయత్నిస్తున్న టిఆర్ఎస్: బండి సంజయ్

**మునుగోడు, మర్రిగూడ, అక్టోబరు 25, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ వివిధ సందర్భాల్లో ఇచ్చిన హామీలు, వాటిని అమలు చేయకపోవడాన్ని ఎండగడుతూ బిజెపి రాష్ట్ర శాఖ కెసిఆర్ ఝూఠా మాటలు పోస్టర్లను రూపొందించింది. ఝూఠా మాటల కెసిఆర్ ఇదిగో నీ పచ్చి అబద్దాల చిట్టా అంటూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ కెసిఆర్ ఝూఠా మాటలు పోస్టర్లను మంగళవారం మర్రిగూడలోని బిజెపి క్యాంపు కార్యాలయంలో, నియోజకవర్గ కేంద్రంలో విడుదల చేశారు. బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లు ఇంద్రసేనారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డిలతో కలిసి విడుదల చేసిన అనంతరం వారు మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల నేపథ్యంలో కెసిఆర్ మరోసారి పచ్చి అబద్దాలు, మోసాలు, తప్పుడు హామీలతో ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమయ్యారన్నారు. మందు, మాంసం, మనీతో ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారన్నారు. తెలంగాణ ప్రజల భవిష్యత్ మునుగోడు ఎన్నికల ఫలితాలపై ఆధారపడి ఉన్న నేపథ్యంలో కెసిఆర్ ఝూఠా మాటలు పోస్టర్లను ట్విట్టర్, ఫేస్‌బుక్, వాట్సాప్ తదితర సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని బిజెపి శ్రేణులకు పిలుపునిచ్చారు. కెసిఆర్ ఝూఠా మాటలు ఒక దళిత నాయకుడిని ముఖ్యమంత్రిని నేను చెప్పిన అంటే తల నరుక్కుంటా గానీ ఆ మాట తప్పనని, ఖచ్చితంగా ఎట్టి పరిస్థితుల్లోనూ రేపటి తెలంగాణ రాష్ట్రానికి దళిత నాయకుడే ముఖ్యమంత్రిగా ఉంటారన్నారు.

# నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసమే మీటర్లు

### రైతులపై ఒక్క రూపాయి భారం పడదు - రూ.1700కోట్లతో ఫీడర్ల ఏర్పాటు

### ఎపి ఎస్పీ డిసిఎల్, ఇపిడిసిఎల్ చైర్మన్ సంతోష్‌రావు

**సచివాలయం. అక్టోబర్ 25. ప్రభాతవార్త.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వ్యవసాయ విదు యుత్ వినియోగదారులకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయడంతో పాటు విదు యుత్ పంపిణీ నష్టాల తగ్గింపు, పారదర్శకత కోసమే స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేస్తున్నామని ఏపిఎస్పీడిసియల్ మరియు ఏపీఈపీడీసీఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోషరావు తెలిపారు. మీటర్లు పెట్టడం వలన మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవు, నాణ్యమైన విద్యుత్ వినియోగదారులకు అందుతుందన్నారు. ఎంత విద్యుత్ వాడుతున్నారో కచ్చితంగా తెలియడం వలన దీనికి అవసరమైన కెపాసిటీ ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు పెట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. మీటర్లు ఏర్పాటు వలన రైతులు ఒక క రూపాయి కూడా చెల్లించాల్సి న అవసరం లేదన్నారు. ఎన్ని యూనిట్ల కరెంట్ అయితే రైతులు వినియోగిస్తారో దాని కోసం అయ్యే య ఛార్జీలను మొత్తం ప్రభుత్వమే నేరుగా రైతులకు చెందిన ప్రత్యేక ఖాతాల్లో జమ చేస్తుందన్నారు. ఆ డ బ్బు నేరుగా రైతుల ద్వారా డిస్కింలకు బదిలీ అవుతుందని, దీని వలన పూర్తి పారదర్శకత ఉంటుందన్నారు. కరెంటు సరఫరా కంపెనీలను ప్రశ్నించే హక్కు రైతులకు లభిస్తుందని, కంపెనీలకు కూడా బాధ్యత పెరుగుతుందన్నారు. రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించడానికి సుమారు రూ.1700 కోట్లు ఖర్చు చేసి ఫీడర్లను ఏరా ్వటు చేశామన్నారు. గడిచిన 90 రోజుల్లో కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లను మార్చివేసి 48 గంటల్లోపే కొత్తవాటిని ఏర్పాటు చేశామన్నారు. రానున్న రోజుల్లో నూటిని నూరుశాతం 48 గంటల్లోపే మారి ్చ వేయాలని ముఖ్యమ ంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాడానికి అన్ని రకాల చర్యలను విద్యుత్ పంపిణీ సంస్థలు తీసుకుంటున్నాయన్నారు. రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టు కింద ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని శ్రీకాకుళం జిల్లాలో మీటర్లను ఏర్పాటుచేశామన్నారు. మీటర్లు ఏర్పాటు చేసిన తరువాత ప్రయాస్ ఎనర్జీ గ్రూపు (స్వతంత్ర గ్రూపు) సర్వే రిపోర్డు ప్రకారం కూడా నష్టాలు 15-20 శాతానికి తగ్గినట్లు తెలిపారు. ఐఆర్‌డీఏ మీటర్లను మీటరు బోర్డుపై అమర్చడం జరిగిందన్నారు. మీటర్ రీడర్లు ఐఆర్‌డీఏ పోర్టు ద్వారా రీడింగ్ తీయాల్సి ఉందన్నారు. వ్యవసాయ సర్వీసులు దూర దూర ప్రారతాలలో విస్తరించి ఉండటం వలన ఈ పద్ధతిలో రీడింగ్ తీయడం కష్టతరమైందని, అందుకే స్మార్ట్ మీటర్ల ఏర్పాటును విద్యుత్ సంస్థలు సంకల్పించాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 18.58 లక్షల స్మార్ట్ మీటర్ల ద్వారా వ్యవసాయ విదు యుత్ సర్వీసుకు అనుబంధ పరికరాలను రూ.14455 వ్యయంతో మీటరు బాక్స్‌తో పాటు పివిపి వైరు, ఎంసిబి, కాపాసిటర్, ఎర్తింగ్ పరికరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందనా న్నరు. ఈ విధంగా ఏర్పాటు చేయడం వలన కేంద్ర ప్రభుత్వ పదకం ఆర్‌డీఎస్‌ఎస్‌లో 60 శాతం గ్రాంట్ రూపంలో డిస్కమ్‌కు సమకూరుతుందన్నారు. ప్రతి ఏటా సగటున 45,098 వ యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయని, వాటి మరమ్మతు కోసం ఏటా రూ.102 కోట్ల వ్యయాన్ని సంస్థలు భరించాల్సిన వసు ్తుందన్నారు. కెపాసిటర్లను అమర్చటం ద్వారా నాణ్యమైన వోల్టేజ్‌తో రైతులకు విద్యుత్ సరఫరా చేయవచ్చునన్నారు. ఒక్కో మీటరుకు కేంద్ర ప్రభుత్వం అంచనా ధర రూ.6000 తో పదేళ్ల కాల పరిమితితో ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు రూపొందించడం జరిగిందని ప్రకటనలో తెలిపారు. ఇటీవల మహారాష్ట్రలోని పట్టణ ప్రాంతాల్లో బెస్ట్ కంపెనీ స్మార్ట్ మీటర్ల కోసం ఆఫర్ చేసిన బిడ్లలో ఒక్కో మీటరుకు నెలకు రూ.200.96 పైసలుగా ఖరారైందని, వీటి కాల వ్యవధి ఏడున్నర సంవత్సరాలుగా పేర్కొనడం జరిగిందన్నారు. వాటిలో 80 శాతం సింగిల్ ఫేజ్ మీటర్లు కాగా 20 శాతం మాత్రమే త్రీ ఫేజ్ మీటర్లు ఉన్నాయన్నారు. అయితే ఆంధ్రప్రదేశ్‌లోని వ యవసాయ సర్వీసులన్నీ కూడా త్రీ ఫేజ్ మీటర్లేనన్నారు. ఆర్‌డీఎస్ఎస్ పథకం కింద స్మార్ట్ మీటర్లకు 22.50 శాతం గ్రాంటు రూపంలో సమకూరుతుందనా న్నరు. విద్యుత్ సంస్థలో డీబీటీ విధానం కొరకు ఐదేళ్ల కాలపరిమితితో టెండర్లను ఆహ్వానించడం జరిగిందన్నారు. మీటర్ల ద్వారా మొదటి రీడింగ్ తీసిన తరువాత కాంట్రాక్టర్‌కు ఒక్కో మీటరుకు కెపెక్స్ కింద రూ.1800 చొప్పున చెల్లించడం జరుగుతుందన్నారు. ఆ తరువాత మిగిలిన మొత్తంతో పాటు ఆపరేషన్ మెయింటెనెన్స్, రీడింగ్ కోసం అయ్యే మొత్తాన్ని నెలవారిగా ఐదేళ్ల కాంట్రాక్ట్ కాల వ్యవధిలో ప్రాజెక్టు వ్యయాన్ని చెల్లంచడం జరుగుతుందన్నారు. వీటికి నెలకు రూ.254 చొప్పున గుత్తేదార్లు టెండర్లను దాఖలు చేయడం జరిగిందన్నారు. ఇవన్నీ గ్రామీణ ప్రాంతాల్లోని త్రీఫేజ్ మీటర్లు మాత్రమే అన్నారు. గతంలో కోవిడ్-19 విపత ్కర పరిస్థితుల్లో ఈ టెండర్ల అంచనాలను రూపొందించడం జరిగిందన్నారు.

ఆ తరువాత ప్రభుత్వం హెచ్చు, తగ్గులను పరిశీలించి టెండర్లు రద్దు చేసిందన్నారు. తదుపరి ప్రస్తుత ధరల ప్రకారం ప్రభుత్వానికి ప్రతిపాదనలను సమర్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పరిపాలన అనుమతులు లభించిన తర్వాతే కొత్తగా టెండర్లు పిలవడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 7 వేల మెగావాట్ల సౌర విద్యుత్తు కొనుగోలుకు సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకీ)తో రాష్ట్ర వ్యాప్తంగా ఉన ్న వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు పగటి పూట 9 గంటల నిరంతర విద్యుత్తును సరఫరా చేసేందుకు ఒప్పంద కుదుర్చుకోవడం జరిగిందన్నారు. స్మార్ట్ మీటర్ల ఏరా ్పటుతో లోడ్ సామర్ధాన్ని అంచనా వేసుకుంటూ భవిష్యత్ ప్రణాళికను రూపొందించుకునే సౌలభ్యంతో పాటు విద్యుత్ సరఫరా అంతరాయాలను, వోల్టేజ్ హెచ్చు తగ్గులతో పాటు రైతులు, సంస్థ మధ్య పారదర్శకతను పెంపొందించేందుకు అవకాశం ఉంటుందని ఏపిఎస్ ్పడిపియల్ మరియు ఏపీఈపీడీపీఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోషరావు ప్రకటనలో తెలిపారు.

## సంగారెడ్డిలో మరో కీచక ఉపాధ్యాయుడు అరెస్టు

### విద్యార్థినిపై లైంగిక వేధింపులు, ఉపాధ్యాయునిపై కేసు నమోదు, రిమాండ్

**సంగారెడ్డి బ్యూరో, అక్టోబరు 25, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో నాలుగేళ్ల విద్యార్థినిపై లైంగికదాడి ఘటన మరవకముందే, జిల్లా కేంద్రమైన సంగా రెడ్డిలో తొమ్మిదో తరగతి విద్యార్థినిపై, పాఠశాల ఉపాధ్యాయుడు లైంగిక వేధింపులకు పాల్పడిన సం ఘటన వెలుగుచూసింది. పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థినిపై, ఆదే పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఉపాధ్యాయుడు గత కొన్ని రోజులుగా లైంగిక వేధింపులకు పాల్పడుతుండగా, విద్యార్థిని పాఠశాలలో నిర్వహించే, చదువులకు సంబంధించిన పరీక్షలకు కూడ హాజరకాకపోవడంతో, పాఠశాలకు వెళ్లడానికి కూడ ఆసక్తి చూపకపోవడంతో, విద్యా ర్థిని తల్లితండ్రులు ఆరా తీయగా, పాఠశాల ఉపాధ్యాయుడు లైంగిక వేధింపులకు పాల్పడుతున్నట్టు గుర్తించిన, విద్యార్థిని తల్లితండ్రులు పాఠశాల యాజమాన్యంతో చర్చించినప్పటికీ, సరైన స్పందనలేకపోవడంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో అదేరోజు ఉపా ధ్యాయునిపై పోలీసులు పోక్సో కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించారు. విద్యార్థినిపై ఉపాధ్యాయుడి లైంగిక దాడి ఘటనను విద్యార్థి సంఘం ఎస్‌ఎఫ్ఐ తీవ్రంగా ఖండించింది.

ఈ సంఘటనకు బాధ్యులపై చర్యలు తీసు కోవడంలో నిర్లక్ష్యం వహించిన డిఇఒ నాంపల్లి రమేష్‌తీరుపై మండిపడింది. మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని జిల్లా విద్యాధికారి కార్యాలయం ముందు బైటాయించి అందోళన చేశారు.

## రేపు విజయవాడలో 'బిసిల గర్జన' సదస్సు

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** అసెంబ్లీ-పార్లమెంట్ ఎన్నికల్లో బిసిలకు 50శాతం రిజర్వేషన్లు పెట్టాలని, బిసిలకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, జనగణనలో కులగణన చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 27న విజయవాడలో 'బిసిల గర్జన' పేరుతో సదస్సు ను నిర్వహించనున్నట్లు జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎంపి ఆర్.కృష్ణయ్య తెలిపారు. ఈ మేరకు మంగళవారం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో బిసిభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించే ఈసభకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన 10మంది మంత్రులు హాజరవుతారని తెలిపారు. ఈసందర్భంగా మంత్రులను సన్మానించడంతపాటు పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టేవిధంగా కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు చేయాల్సి న కార్యాచరణను చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే 8రాష్ట్రాల అసెంబ్లీలు కులగణన జరపాలని తీర్మాణం చేశాయని ..16 రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయని ఆయా పార్టీలు పార్లమెంట్‌ను స్తంబింపజేసి చిత్తశుద్ధి నిరూ పించు కోవాలన్నారు. ఇతర సమస్యలపై పార్లమెంట్‌లో పోరాడుతున్న విధంగానే కులగణనపై కూడా పార్లమెంట్‌లో చర్చ చేయాలని కోరారు. అలాగే కానిస్టేబుల్ అభ్యర్థులను న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

## నాటక రచనపై యువకుల అమితోత్సాహం హర్షణీయం

### ప్రభుత్వ సలహాదారు కె.వి.రమణాచారి

### తెలుగు విశ్వవిద్యాలయంలో రచయితల ఉచిత శిక్షణ శిబిరం

**హైదరాబాద్ (నాంపల్లి), అక్టోబరు 25, ప్రభాతవార్త:** నేటి ఆధునిక యాంత్రికయుగంలో సినిమాలు, టీవి, అంతర్జాల చానల్స్‌పై మక్కుకెక్కువై రంగస్థల రంగంపై అనాశక్తత పెరిగిపోయిన తరుణంలో ప్రముఖ సంస్థ రసరంజని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సమన్వయంతో మొట్టమొదటిసారిగా విశ్వవిద్యాలయంలో నిర్వహించ తలపెట్టిన 'నాటకం రాయడం ఎలా' రచయితల ఉచిత శిక్షణా శిబిరంకు ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన ఔత్సాహికులను ఆహ్వానించగా అత్యధికశాతం యువత నాటక రచనలపై మక్కువతో అమితోత్సాహంతో ముందుకురావడం హర్షదాయకమని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, రసరంజని అధ్యక్షుడు డా. కె.వి.రమణాచారి అన్నారు. మంగళవారం ఉదయం రెడ్‌హిల్స్‌లోని తన క్యాంపు కార్యాలయంలో రసరంజని కార్యదర్శి ఎం.కామేశ్వరరావు, కోశాధికారి మోహన సేనాపతి, నటరాజ్ తదితర సభ్యులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ నెల 27 నుండి 31వ తేదీవరకు 5రోజులపాటు ఉదయం 10నుండి సాయంత్రం 5గంటల వరకు నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న తెలుగు విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణా శిబిర బ్రోచర్‌ను ఆవిష్కరించి డా. కె.వి.రమణాచారి ప్రసంగిస్తూ రెండు తెలుగురాష్ట్రాల నుండి వచ్చిన దరఖాస్తులలో 25మంది తెలంగాణ, 15 ఆంధ్రప్రదేశ్ మొత్తం 40మందిని శిక్షణకు ఎంపిక చేసినట్లు, అందులో నగరేతరులైన 25మందికి ఉచిత వసతి, భోజన సౌకర్యాలూ కల్పిస్తున్నట్లు వివరించారు. నేటికీ సినీ, టీవిరంగాల్లో అత్యుత్తమ రచయితలుగా పేరొందిన రచయితలు శిక్షణ పొందినవారేనని, ఈ 5రోజుల రసరంజని ఉచిత శిక్షణా శిబిరం నుండి నలుగురైదుగురు ప్రసిద్ధ రచయితలైతే అమితానందమన్నారు. కామేశ్వరరావు శిబిర వివరాలను తెలుపుతూ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో 27 గురువారం ఉదయం 11గంటలకు సారిపల్లి కొండలరావు సభాధ్యక్షతన ప్రారంభ సభాకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డా. కె.వి.రమణాచారి, విశిష్ట అతిథులుగా బొల్లినేని కృష్ణయ్య, సినీదర్శకుడు అల్లాణి శ్రీధర్, సినీరచయితలు యండమూరి వీరేంద్రనాథ్, తనికెళ్ల భరణి, శంకరమంచి పార్థసారథి, బుర్రా సాయిమాధవ్‌లు పాల్గొని ఉచిత శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించినాంతరం రచయితలతోపాటు ప్రేమ్‌రాజ్, డా. డి.విజయభాస్కర్, ఎం.దివాకరబాబు, డా. కోట్ల హనుమంతరావు, తడకమళ్ళ రాచంద్రరావులు కూడా విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు, అవగాహన కోసం ముందుగా శంకరమంచి పార్థసారథి రచన, సుబ్బరాయశర్మ దర్శకత్వంలో 'దొంగలబండి' నాటకం ప్రదర్శింపబడుతుందని వివరించారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న డా. కె.వి.రమణాచారి, కామేశ్వరరావు, మోహనసేనాపతి తదితర రసరంజని సభ్యులు

## కూరగాయల రైతుకు అందని ధర

### వినియోగదారుని నెత్తిన భారం
### లాభాలు ఆర్జిస్తున్న దళారులు

**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** కూరగాయల ధరలు మండిపోతుండగా వాటిని పండిస్తున్న రైతులకు మాత్రం పెట్టుబడులు కూడా రావడం లేదు. దీంతో గిట్టుబాటు ధరలు లభించక రైతులు అప్పుల పాలవుతుండగా, మరోపక్క వినియోగదారులు దోపిడీకి గురవుతుండగా, ఇంకోవైపు దళారులు మాత్రం లాభాలపై లాభాలు ఆర్జిస్తున్నారు. రైతుల నుండి కొనుగోలు చేసే రేటుకు, అవే బహిరంగ మార్కెట్‌లోకి వచ్చేసరికి కేజీకి 30 రూపాయల నుండి 40 రూపాయల వరకూ తేడా కనిపిస్తోంది. రైతుల నుండి కొనుగోలు చేసిన కూరగాయలు దళారుల నుండి వ్యాపారుల వరకూ ఒక్కొక్కరూ తమ లాభాలను అధికంగా వేసుకోవడంతో వినియోగదారుల వద్దకు వచ్చేసరికి అవి ఆకాశాన్నంటుతున్నాయి. గత కొన్ని రోజులుగా తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాద్ మార్కెట్‌లో కూరగాయల ధరలు 50 రూపాయల నుండి 80 రూపాయల వరకూ పలుకుతున్నాయి. దళారులు నేరుగా రైతుల దగ్గరకు వెళ్లి కూరగాయలను కొనుగోలు చేసి వాటిని రెట్టింపు ధరలకు వ్యాపారులకు చేరవేస్తున్నారు. ఇక వ్యాపారులు లాభాలు గడించేందుకు అధిక ధరలకు వాటిని విక్రయిస్తున్నారు. దీంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా రేట్లు నిర్ణయించి వాటిని మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో వాటిని కొనుగోలు చేసి వినియోగదారులు నిలువుదోపిడీకి గురవుతున్నారు. అయితే రైతులకు మాత్రం మద్దతు ధరలు లభించడం లేదు. బహిరంగ మార్కెట్‌లో కూరగాయల ధరలు అధికంగా ఉన్నా తమాకు మాత్రం కనీస ధరలు కూడా లభించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొలంలో రైతులకు లభించే ధర, బహిరంగ మార్కెట్‌కు చేరేటప్పటికి కూరగాయల రేట్లు ఏ విధంగా ఉన్నాయనేది కొన్ని కూరగాయలను పరిశీలిస్తే టమాటా రైతుల నుండి కిలోకు 15 నుండి వరకూ కొనుగోలు చేస్తుండగా, మార్కెట్‌కు వచ్చే సరికి రిటైల్ మార్కెట్‌లో 43 రూపాయల నుండి 47 రూపాయలకు పలుకుతుండగా, మాల్స్‌లో 44 రూపాయల నుండి 63 రూపాయల వరకూ విక్రయిస్తున్నారు.

## ఉపాధి కోసం వెళ్లి.. విగతజీవిగా వచ్చాడు

- సౌదీ అరేబియాలో పెంబి మండలవాసి మృతి
- 19 రోజుల తర్వాత స్వగ్రామం చేరిన మృతదేహం



దాసర్ల సంతోష్ (ఫైల్)

**పెంబి, ప్రభాతవార్త:** అది ఒక నిరుపేద కుటుంబం. రెక్కాడితే కాని డొక్కాడని పరిస్థితి. అప్పులు తీర్చేందుకై గల్ఫ్ దేశమైన సౌదీకి వెళ్లి గుండెపోటుతో మరణించాడు ఆ యువకుడు. వివరాల్లోకి వెళితే... నిర్మల్ జిల్లా పెంబి మండలం గుమ్మెన ఎంగ్లాపూర్ గ్రామానికి చెందిన దాసర్ల సంతోష్ (39) అలియాస్ దండ్ల రమేశ్ బతుకుదెరువు కోసం ఉపాధికై హౌస్ డ్రైవర్‌గా పని చేయుటకు నాలుగునెలల క్రితం సౌదీకి వెళ్లాడు. ఈ నెల 6న గుండెపోటుతో అక్కడ మృతిచెందాడు.

### ఎమ్మెల్యే రేఖానాయక్ కృషితో స్వగ్రామం చేరిన మృతదేహం

సౌదీలో ఉన్న మృతదేహాన్ని రప్పించడానికి స్థానిక నాయకుడు పుప్పాల శంకర్ ద్వారా కుటుంబసభ్యులు ఎమ్మెల్యే రేఖానాయక్‌ను సంప్రదించారు. స్పం దించిన ఎమ్మెల్యే గల్ఫ్ జెఎసి ఉపాధ్యక్షుడు గంగుల మురళీధర్‌రెడ్డి ద్వారా మృతదేహాన్ని రప్పించగలిగారు. అయితే మృతదేహం ఏయిర్‌పోర్ట్ నుండి ఇంటికి చేరడానికి ప్రభుత్వం తర పున అధికారి చిట్టిబాబు ఉచిత అంబులెన్స్ సౌకర్యాన్ని కల్పిం చారు. అప్పులు తీరుస్తానని వెళ్లి మృత్యువు ఒడికి చేరిన రమేష్ మృతితో కుటుంబసభ్యుల రోదన లు మిన్నంటాయి. మృతుడు రమేశ్‌కు భార్య వందన, కుమారుడు రిషి, తల్లి లక్ష్మి ఉండగా భార్య గర్భిణి.

### ఆర్థిక సహాయం కోసం ఎదురుచూపు

రమేశ్ మృతితో కుటుంబసభ్యులు జీవన ఆధారాన్ని కోల్పోయారు. వారికి పెద్ద మొత్తంలో అప్పులు ఉండడంతో ప్రభుత్వం ఆదుకోవాలని, దాతలు ఆర్థిక సహాయంచేసి ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

## మహారాష్ట్ర బయో ఫెర్టిలైజర్స్ గ్లైఫోసేట్‌పై నిషేధం

**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** మెసర్స్ మహారాష్ట్ర బయో ఫెర్టిలైజర్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్‌కు చెందిన గ్లైఫోసేట్ అనే క్రిమి సంహారిక పురుగు మందుపై నిషేధం విధించినట్లు తెలంగాణ వ్యవసాయ శాఖ వెల్లడించింది. దీనికి సంబంధించి వ్యవసాయ శాఖ మంగళవారం ఒక ప్రకటనలో మహారాష్ట్ర బయో ఫెర్టిలైజర్స్ ఉత్పత్తి చేస్తున్న బ్యాచ్ నెంబర్ ఒబిఒ2కు చెందిన గ్లైఫోసేట్ హైదరాబాద్ రాజేంద్రనగర్ పరీక్షా కేంద్రంలో నాసిరకంగా తేలిందని తెలిపింది.

ఈ నేపథ్యంలో ఈ కంపెనీకి చెందిన ఒబిఒ 2 బ్యాచ్ నెంబరు కలిగిన గ్లైఫోసేట్ ను నిల్వ చేయడం, విక్రయించడం, వినియోగించడంపై నిషేధం విధించినట్లు పేర్కొంది.

# లంకపై ఆసీస్ ఘన విజయం



## టి20 వరల్డ్ కప్‌లో ఆస్ట్రేలియాను ఒంటిచేత్తో గెలిపించిన స్టొయినిస్

**పెర్త్, అక్టోబరు 25:** టీ20 వరల్డ్‌కప్ 2022లో డిఫెండింగ్ ఛాంపియన్స్ ఆస్ట్రేలియా బోణీ కొట్టారు. ఫస్ట్ విక్టరీని నమోదు చేసింది. పెర్త్ వేదికగా జరిగిన టీ20 మ్యాచ్‌లో శ్రీలంకను ఓడించి పాయింట్ల పట్టికలో ఖాతా తెరిచింది. శ్రీలంక సెట్ చేసిన 158 పరుగుల టార్గెట్‌ను మూడు వికెట్లు కోల్పో యి 16.3 ఓవర్లలో చేస్ చేసింది. పెర్త్ వేది కగా జరిగిన టీ20 మ్యాచ్‌లో శ్రీలంకను ఓడించి పాయింట్ల పట్టి కలో ఖాతా తెరించింది. శ్రీలంక సెట్ చేసిన 158 పరుగుల టార్గె ట్‌ను మూడు వికెట్లు కోల్పోయి 16.3 ఓవర్లలో చేస్ చేసింది. దీంతో ఏడు వికెట్ల తేడాతో మ్యాచ్ గెలిచింది. మరో 21 బంతులు మిగిలుండగానే లక్ష్యాన్ని అందుకుంది. ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌లో మార్స్ స్టొయినిస్ ఇన్నింగ్సే హైలెట్. ఒంటిచేత్తో ఆసీస్‌కు సూపర్ విక్టరీఅందించాడు. కేవలం 17 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించి ఆస్ట్రేలియా తరఫున ఫాసెస్ట్ హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. స్టొయినిస్ 18 బంతుల్లో 59 పరు గులు చేశాడు. మ్యాక్స్‌వెల్ 12 బంతుల్లో 23 పరుగులతో మెరు పులు మెరిపించాడు. అయితే ఆసీస్ కెప్టెన్ 42 బంతుల్లో కేవలం 31 పరుగులు మాత్రమే చేసి టెస్ట్ ఇన్నింగ్స్‌ను తలపించాడు. 158 పరుగుల టార్గెట్‌ను ఆస్ట్రేలియా ఓపెనర్లు చాలా నిదానంగా ప్రారం భించారు.అయితే శ్రీలంక జట్టుకు ఆసీస్ ఇన్నింగ్స్ ఆరంభంలో షాక్ తగిలింది. ఆ జట్టు లెఫ్టార్మ్ బౌలర్ బినుర ఫెర్నాండో గాయంతో వెనుదిరిగాడు. అతడు కేవలం అయిదు బంతులు మాత్రమే వేశాడు. ఫెర్నాండో గాయంతోవెనుదిరిగాడు. మిగతా ఫాస్ట్‌బౌలర్లు కట్టుదిట్టం గా బౌలింగ్‌వేయడంతో ఆసీస్ ఓపెనర్లు దూకుడుగా ఆడలేకపోయా రు. ఈ క్రమంలో ఆసీస్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ మహీశ్ తీక్షణ బౌలింగ్‌లో 10 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద షనకకి క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. దీంతో 26 పరుగులు వద్ద తొలి వికెట్ కోల్పోయింది. ఆతర్వాత వచ్చిన మిచెల్ మార్ష్ కూడా పరుగులు తీయడానికి నానా తంటాలు పడ్డాడు. టాస్ ఓడిపోయి బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక నిర్ణీత 20ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 157 పరుగులు చేసింది.

# రోహిత్ శర్మ నిర్ణయం సూపర్



### భారత్ మాజీలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 25:** టి20 ప్రపంచక ప్‌లో అత్యంత ఆసక్తికరంగా పోరు భారత్,పాకిస్థాన్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్. చివరి బంతి వరకు ఉత్కంఠభరి తంగా సాగిన మ్యాచ్‌లో విరాట్ సూపర్ ఇన్నింగ్స్‌తో టీమిండియా విజయం సాధించింది. విరాట్‌పై సర్వత్రా ప్రశంసలు వచ్చాయి. అయితే భారత్ జట్టును నడిపించిన రోహిత్ శర్మ కెప్టెన్సీని మాజీ క్రికెటర్ మదన్‌లాల్ అభినందించాడు. అక్షర్ పటేల్ కేవలం ఒక్క ఓవర్‌కే పరిమితం కాగా రవిచంద్రన్ అశ్విన్‌ను రెండో స్పిన్నర్‌గా తీసుకోవడంతోపాటు మూడు ఓవర్లు వేయించి మంచి నిర్ణయం తీసుకున్నాడని పేర్కొన్నాడు. మదన్‌లాల్ వ్యాఖ్యలకు మాజీ బ్యాటర్ సురేశ్ రైనా మద్దతుగా నిలిచాడు. రోహిత్ శర్మ సారథ్యం చాలా బాగుంది.

అక్షర్ పటేల్ తన తొలి ఓవర్‌లో భారీగా పరుగులు సమర్పించాడు. దీంతో మరో స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ చేతికి బంతినిచ్చాడు. అశ్విన్‌ను ఎంచుకోవడం మంచి నిర్ణయం. మూడు ఓవర్లు వేసిన అశ్విన్ వికెట్ తీయకపోయినా పరుగులు భారీగా ఇవ్వలేదు. అందుకే పాక్‌తో మ్యాచ్‌లో రోహిత్ కెప్టెన్సీలో ఇదొక మంచి ఎత్తుగడ. లేకపోతే అక్షర్‌పటేల్ ఆత్మవిశ్వాసం దెబ్బతినే అవకాశం ఉండేదని మదన్‌లాల్ అన్నాడు. ఇక సురేశా రైనా మాట్లాడుతూ జట్టులో అత్యంత గౌరవనీయమైన ఆటగాళ్లలో రోహిత్ ఒకడు. డ్రెస్సింగ్ రూమ్‌లో ప్లేయర్ల మధ్య కమ్యూనికేషన్ బాగుంది. అతడు ఇప్పుడు టీమిండియా కెప్టెన్. ఆటగాళ్లతో మంచి సంబంధాలు కలిగి ఉంటాడు. అలాగే వారి నుంచి గౌరవం పొందుతాడు అంటూ వ్యాఖ్యానించాడు.

## చివరి 3 ఓవర్లు చూసి మళ్లీ
# దీపావళి చేసుకున్నా



### గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్

**న్యూఢిల్లీ, అక్టోబరు25:** నరాలు తెగే ఉత్కంఠను మించి జరిగిన భారత్, పాక్ మ్యాచ్‌లో ఇండియా విజయం సాధించడంతో భారతీయ క్రికెట్ ఫ్యాన్స్ సంబరాల్లో మునిగిపోయారు. ఒకరోజు ముందుగానే దీపావళి సెలబ్రేట్ చేసుకున్నారు. సామాన్యుల నుంచి సెలబ్రటీల వరకు అందరూ ఈ చిరస్మరణీయ గెలుపును ఆస్వాదించారు. భారత సంతతి వ్యక్తి, గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్ కూడా ఈ ఆనందంలో భాగమయ్యారు. టి20 వరల్డ్‌కప్2022లో భాగంగా ఇండియా వర్సెస్ పాకిస్తాన్ మధ్య జరిగిన భారత్, పాక్ మ్యాచ్ క్రికెట్ ఫ్యాన్స్‌ను మాత్రమే కాకుండా యావత్ క్రికెట్ ప్రపంచాన్ని అలరించింది. మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ ప్రత్యక్షంగా 90 వేల మంది వీక్షించగా కోట్లాది మంది టీవిల్లో చూసి ఎంజాయ్ చేశారు. నరాలు తెగే ఉత్కంఠను మించి జరిగిన ఈ మ్యాచ్‌లో ఇండియా విజయం సాధించడంతో భారతీయ క్రికెట్ ఫ్యాన్స్ సంబరాల్లో మునిగిపోయారు. ఒక రోజు ముందుగానే దీపావళి సెలబ్రేట్ చేసుకున్నారు. సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకు అందరూ ఈ చిరస్మరణీయ గెలుపును ఆస్వాదించారు. భారత సంతతి వ్యక్తి, గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్ కూడా ఇందుకు మినహాయింపేమీ కాదనిపించారు. టివిలో మ్యాచ్ చూసి ఎంజాయ్ చేసిన ఆయన దీపావళి రోజు ట్విటర్ వేదికగా వెల్లడించారు. మ్యాచ్ చివరి మూడు ఓవర్లను ఈ రోజు మళ్లీ చూసి దీపావళి సెలబ్రేట్ చేసుకున్నానని ఆయన చెప్పారు. అసలు అదిరిపోయే మ్యాచ్, ప్రదర్శన అని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా అందరికీ దీపావళి శుభాకాంక్షలు చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ కుటుంబసభ్యులు, స్నేహితులతో ఉమ్మడిగా దీపావళి సంబరాలు చేసుకుంటారని భావిస్తున్నాని ట్వీట్‌లో పేర్కొన్నారు. సుందర్ పిచాయ్ ట్వీట్‌పై పాక్ క్రికెట్ ఫ్యాన్స్ అసహనం వ్యక్తం చేశారు. ఓ పాక్ నెటిజన్ స్పందిస్తూ మీరు మొదటి మూడు ఓవర్లు చూడాల్సింది అంటూ ఆరంభంలో టీమిండియా వికెట్లు కోల్పోయిన సందర్భాన్ని ప్రస్తావించాడు. ఈ ట్వీట్‌కు సుందర్ పిచాయ్ అదిరిపోయే గట్టి కౌంటర్ ఇచ్చారు. అది కూడా చూశా భువీ, అర్ష్‌దీప్ నుంచి అద్భుతమైన బౌలింగ్ స్పెల్ అంటూ రిప్లై ఇచ్చి నెటిజన్ నోరు మూయించారు. తాను టీమిండియా ఇన్నింగ్స్‌ను గురించి చెబుతున్నానంటూ నెటిజన్ రిప్లై ఇచ్చాడు. అయినప్పటికీ నెటిజన్లు సుందర్ పిచాయ్‌కి మద్దతుగా నిలిచారు.

# ప్రొడక్షన్ హౌస్ ప్రారంభించిన ధోనీ

### తొలి సినిమా తమిళ చిత్రం



**ముంబయి, అక్టోబరు 25:** టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోని ఎట్టకేలకు సినీ నిర్మాణ రంగంలోకి అడు గుపెట్టాడు. దీపావళి పర్వదినాన భార్యసాక్షి సింగ్ ధోనితో కలిసి ధోని ఎంటర్‌టైన్‌మెంట్ పేరిట నిర్మాణ సంస్థను ప్రారం భించాడు. ఈ సంస్థకు సాక్షి సింగ్ ధోని మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. తమ నిర్మాణ సంస్థ నుంచి తొలుత తమిళ చిత్రాన్ని నిర్మించబోతున్నట్లు ధోని ఎంటర్‌టైన్‌మెంట్ ప్రతినిధులు తెలిపారు. తమ సంస్థ నిర్మించబోయే తొలి చిత్రానికి రమేశ్ తమిళ్‌మణి దర్శకత్వం వహించనున్నట్లు వారు ప్రకటించనున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర చిత్ర వివరాలు త్వరలోనే ప్రకటిస్తామని వారు వెల్లడించారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కబోయే ఈ చిత్రానికి సాక్షి సింగ్ ధోనినే కథ సమకూర్చినట్లు తెలుస్తోంది.

కాగా ధోని తమిళసూపర్‌స్టార్, ఇళయదళపతి విజయ్‌తో కలిసి త్వరలోనే సినిమా చేయబోతు న్నాడని గత కొద్దిరోజులుగా కోలీవుడ్‌లో ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిం దే. ఈ విషయంపై కూడాధోని ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ ప్రతినిధులు స్పందించారు. ధోనికి తమిళ నాట విపరీతమైన క్రేజ్‌ఉండటంతో ధోనిఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వరుస తమిళ సినిమాలు వచ్చే అవకాశాలు లేకపోలేదని పేర్కొన్నారు. ధోని ఎంటర్‌టైన్‌మెంట్ తమిళంతోపాటు తెలుగు, కన్నడ, హిందీ భాషల్లో సినిమాలు నిర్మించే ఆలోచన ఉన్నట్లు పరోక్ష సంకేతాలు ఇచ్చారు.


# నన్ను కాపాడినందుకు..



**మెల్‌బోర్న్, అక్టోబరు25:** పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ అద్భుత విజయం సాధించింది. ఒత్తిడిని తట్టుకుని విరాట్ కోహ్లి వీరోచిత ఇన్నింగ్స్‌లో జట్టును గట్టెక్కించాడు. కోహ్లితో పాటు క్రీజులో ఉన్న రవిచంద్రన్ అశ్విన్ విన్నింగ్ షాట్ ఆడి గెలిపించాడు. ఈ నేపథ్యంలో నన్ను కాపాడినం దుకు ధన్యవాదాలు అంటూ అశ్విన్‌తో కార్తీక్ చెప్పిన మాటలు చర్చనీయాంశంగా మారాయి. వీటిపై అంతా చర్చిస్తున్నారు. ఈ మ్యాచ్ చివరి ఓవర్లో నాటకీయ పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. మహ్మద్ నవాజ్ వేసిన ఆ ఓవర్లో హార్దిక్ పాండ్య, ఆపై వచ్చిన దినేశ్ కార్తీక్ వెనువెంటనే ఔటైపోవడంతో అంతా టెన్షన్ నెలకొంది. అయితే ఆ పై క్రీజులోకి వచ్చిన అశ్విన్ ఎంతో కూల్‌గా ఆడాడు. చివరి బంతికి రెండు పరుగులు సాధించాల్సిన సమయంలో నవాజ్ వేసిన బంతి వైడ్ అవుతుందని భావించి తెలివిగా దాన్ని ఆడకుండా వదిలేశాడు. తర్వాత బంతిని మిడాన్‌కు తరలించి గెలుపు సంబరాలు చేసుకున్నాడు. ఇదిలా ఉంటే భారత్ తర్వాతి మ్యాచ్‌లో నెదర్లాండ్స్‌ను ఢీకొట్టనుంది. సిడీన వేదికగా ఈ జట్టు తలపడనుండగా టీమిండియా అక్కడకు చేరుకుంది. ఇందుకు సంబంధించన ఓ వీడియోను బిసిసిఐ ట్విటర్‌లో పంచుకుంది. కాగా ఈ వీడియోలో అశ్విన్‌కు దినేశ్ కార్తీక్ ధన్యవాదాలు చెపుతూ కనిపించాడు. నిన్న నన్ను కాపాడినందుకు ధన్యవాదాలు. ఎంతో ప్రశాంతంగా ఆడావు అంటూ ప్రశంసించాడు. అయితే ఈ వీడియోను చూసిన నెటిజన్లు మాత్రం కాపాడటం ఏంటి అంటూ ప్రశ్నిస్తున్నారు. అశ్విన్ కంటే ముందు క్రీజులోకి వెళ్లిన కార్తీక రెండు బంతుల్లో ఒకే పరుగు చేసి ఔటయ్యాడు. ఒకవేళ భారత్ ఈ మ్యాచ్‌లో ఓడిపోయుంటే అంతా తనను విమర్శించేవారు అని భావించిన కార్తీక్ అశ్విన్‌తో ఇలా అన్నాడని అభిప్రాయపడుతున్నారు.

# సర్వర్ డౌన్‌తో వాట్సాప్ సేవలకు బ్రేక్

**ముంబై, అక్టోబరు 25:** దేశంలో పాటు ప్రపంచ వ్యాప్తంగా వాట్సాప్ సర్వీసులు నిలిచిపోయాయి. సర్వర్ డౌన్ కావడంతో వాట్సాప్ సేవలకు అంతరాయం కలి గింది. సాంకేతిక సమస్యలతో యూజర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మెసేజ్ డెలివరీ స్టేటస్‌ను వాట్సాప్ చూపించక పోవడంతో వినియోగదారులు ఆందోళన పడుతున్నారు. వాట్సాప్లట డబుల్ టిక్, బ్లూటిక్ మార్కులు చూపించడం లేదు. దీంతో యూజర్లు మేటా కంపెనీకి ఫిర్యాదులు చేస్తున్నారు. వాట్సాప్‌కు మెసేజ్‌లు రావడం లేదు, బయట నుంచి కూడా రావడం లేదు. గతంలో కూడా వాట్సాప్ సర్వర్ పలుమార్లు డౌన్ అయింది. భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా వాట్సాప్ నెట్‌వర్క్ మధ్యాహ్నం 12.30 నుంచి కుప్ప కూలింది. వినియోగ దారులు గ్రూప్ చాట్‌లకు సందేశాలను పంపలేక పోతుండడం, వ్యక్తులకు పంపిన సందేశాలకు ఒక టిక్ మాత్రమే చూపిస్తుండడంతో ప్రపంచ వ్యాప్తంగా వ్యాట్సప్ నెట్‌వర్క్‌లో సమస్యలను ఎదుర్కొంటున్నట్లు వినియోగదారులు నివేదించారు. అయితే వాట్సప్, ఫేస్‌బుక్‌ల మాతృ సంస్థ అయిన మెటా నుంచి మాత్రం ఇంతవరకు అధికారిక




స్పందన రాలేదు. స్మార్ట్‌ఫోన్ వినియోగదారులే కాదు, వాట్సాప్ వెబ్, వాట్సప్ డెస్క్‌టాప్ యాప్‌లు కూడా పనిచేయడం లేదు. వాట్సప్ సాధారణ స్థితికి రావడానికి ఎంత సమయం పడుతుందో కూడా స్పష్టం కాకపోవడంతో ఆందోళన నెలకొంది.

## మళ్లీ పెరగనున్న స్టీల్ ధరలు: జెఎస్‌డబ్ల్యూ!



**కోల్‌కతా, అక్టోబరు 25:** దేశీయంగా స్టీల్‌ధరలు కనిష్టస్థాయికి చేరుకున్నా యని, ప్రపంచవ్యాప్తంగా సరఫరా వ్యవస్థ మెరుగుపడితే ధరలు ప్రస్తుత స్థాయి నుంచి పెరిగే అవకాశాలున్నా యని జెఎస్‌డబ్ల్యూ స్టీల్ ఉన్నతాధికారి ఒకరు చెప్పారు. దేశీయ మార్కెట్లో ప్రస్తుత స్టీల్ ధరలు గరిష్ట స్థాయి నుంచి 40శాతం తగ్గి టన్నుకు 55 వేల రూపా యల నుంచి 57వేల రూపా యలకు చేరుకున్నాయి.ఈయేడాది ఏప్రిల్ నుంచి స్టీల్ ధరలు తగ్గు ముఖం పడుతున్నాయి. స్టీల్ ధరలు మరింత తగ్గే సూచనలు కనిపిం చడం లేదు. ప్రపంచవ్యాప్తంగా 6.2 కోట్ల టన్నుల ఉత్పత్తి సామర్థ్యం తక్కువగా ఉంది. అంతేకాకుండా చైనా స్టీల్ సామర్థ్యంలో 29శాతం దివాలా తీసింది. అంతర్జాతీయంగా సరఫరా మెరుగుపడి, దేశీయంగా ఉక్కు వినియోగం పెరగడం ద్వారా ధరలు పెరిగేందుకు దోహదపడనున్నాయని జెఎస్‌డబ్ల్యూ స్టీల్ డైరెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు.

## రికార్డుస్థాయిలో బంగారం విక్రయాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 25: దేశంలో ప్రజలు దీపావళికి బంగారు ఆభర ణాలను ఎక్కు వగా కొంటుం టారు. ఇందులో భాగంగా అక్టోబరు 22, 23 తేదీల్లో పసిడి విక్రయా లు రూ.25 వేల కోట్లు దాటినట్లు సమాచారం. ఈ రెండు రోజుల్లో ఆటోమొబైల్స్, కంప్యూటర్లు, కంప్యూటర్ సంబంధిత ఉత్పత్తులు, ఇల్లు, ఆఫీసు అలంకరణ వస్తువులు, స్వీట్ స్నాక్స్, వంట సామాగ్రి అమ్మకాలు ఏకంగా రూ.20వేల కోట్లుగా నమోదయింది. ముఖ్యంగా బంగారం నాణేలు ఎక్కువగా అమ్ముడయ్యాయని అఖిల భారత వాణిజ్య సమాఖ్య తెలిపింది. కరోనా తర్వా త గోల్డ్ పరిశ్రమ కోలుకుందని, భారత్‌లో బంగారానికి డిమాండ్ గరిష్టస్థాయిలో ఉన్నందున, భారతీయ బంగా రు పరిశ్రమ పూర్తిగా కోలుకుందని భావిస్తున్నట్లు ఆల్ ఇండియా జ్యుయెల్లర్స్ అండ్ గోల్డ్ స్మిత్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు పంకజ్ అరోరా తెలిపారు. కొద్ది రోజు లుగా పండుగ పరుగులు తీస్తున్న బంగారం, ప్రస్తుతం స్థిరం గా కొనసాగుతోంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.51,290 వద్ద ఉంది. ఇదే సమయంలో 22 క్యారెట్లు రూ.47,010గా కొన సాగుతోంది. ఇక వెండి ధర రూ.63,200వద్ద లభిస్తోంది. విజయ వాడలో 22 క్యారెట్ల ధర 47,010 రూపాయలుగా ఉండగా, 24 క్యారెట్ల ధర 50,680 రూపాయలుగా ఉంది. వెండి కిలో ఢిల్లీ, ముంబైలలో 57,700 రూపాయలుగా ఉంది.



## ఉద్యోగులకు ఫిలిప్స్ ఉద్వాసన

**ముంబై, అక్టోబరు 25:** సాధారణంగా మనందరికీ ఫిలిప్స్ గృహోపకర ణాలు, ఎలక్ట్రికల్స్, లైటింగ్ వంటి వస్తువులను అమ్ముతుందని తెలుసు. అయితే ఈ కంపెనీ ఎక్కువగా వైద్యపరికరాలను తయారు చేయడంలో దిట్టా. అయితే ప్రస్తుతం కంపెనీ 4వేల మంది ఉద్యో గులను తొలగిస్తున్నట్లు ప్రకటించింది. కంపెనీకి భారీగా నష్టాలు రావడం తో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రపంచవ్యా ప్తంగా 100 దేశాల్లో వ్యాపారం చేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 80 వేల మంది ఉద్యోగులు ఉన్నారు. స్లీప్ అప్నియా ఉన్న వినియో గదారుల కోసం స్లీప్ రెస్పిరేటర్లను తయారుచేసింది. అయితే ఈ పరికరాలు లోపభూయిష్టంగా ఉండడం వల్ల కంపెనీ దాదాపు 1.3 బిలియన్ యూరోల నష్టాన్ని చవిచూడాల్సి వచ్చినట్లు ఒక ప్రకటనలో వెల్లడించింది. ఇది కంపెనీకి భారీ ఆర్థిక నష్టం అని చెప్పుకోవాలి. ప్రస్తుతం కంపెనీ పనితీరును మెరుగుపరచడం తన ముందు ఉన్న ప్రథమ కర్తవ్యమని కొత్త చీఫ్ ఎగ్జిక్యూటివ్ రాయ్ జాకోబ్స్ అన్నారు. దీనివల్ల తాము వేగంగా రోగులు, వినియోగ దారులు, కస్టమర్లతో పాటు ఇతర వాటాదారుల నమ్మ కాన్ని పునర్నిర్మించడం ప్రారంభించగల మని చెప్పారు. వాటాదారులందరికీ విలువ సృష్టించేందుకు అనుగుణంగా కంపెనీ పనితీరును మార్చడానికి, లాభదాయకతను పెంచడానికి తాను కృషి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఫిలిప్స్ గత యేడాది మూడవ త్రైమాసి కంలో మూడు బిలియన్ యకూరోల నికర లాభాన్ని నమోదు చేసింది. అయితే ప్రస్తుతం అమ్మ కాలు తగ్గడానికి సరఫరా గొలుసు వ్యవస్థలో సమస్యలు కారణమని కంపెనీ తెలిపింది. దీనికి తోడు అంతర్జాతీయంగా ఉన్న ఒత్తిళ్లు, రాజకీయ పరిణామాలు, ఆర్థిక మందగమనం వ్యాపారాన్ని ప్రభావితం చేస్తున్నాయని కంపెనీ వెల్ల డించింది. అందువల్లే మొత్తం ఉద్యోగుల్లో 5శాతం మందిని తొల గించాల్సి వచ్చినట్లు స్పష్టం చేసింది.

Azadi Ka Amrit Mahotsav

జనహితానికై జారీ చేయునది
భారతీయ రిజర్వ్ బ్యాంక్
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

**రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI)**
**కార్డ్ హోల్డర్లు తమ కార్డులను టోకనైజ్ చేయమని ప్రోత్సహిస్తుంది**

కార్డ్ హోల్డర్ల ప్రయోజనాలను కాపాడేందుకు, అక్టోబరు 1, 2022 నుండి అమలులోకి వచ్చేలా, కార్డ్ నెట్‌వర్క్‌లు మరియు కార్డ్ జారీచేసేవారు కాకుండా ఇతర సంస్థలు కార్డ్ నంబర్, గడువు తేదీ మొదలైన కార్డ్ డేటాను నిల్వ చేయరాదని RBI ఆదేశించింది (కార్డ్-ఆన్-ఫైల్ CoF). అదే సమయంలో, కార్డ్ హోల్డర్లకు అసౌకర్యం కలగకుండా చూసేందుకు, RBI CoF Tokenisationని ప్రవేశపెట్టింది. టోకనైజేషన్ చేయబడింది, తద్వారా కార్డ్ హోల్డర్ ప్రతి లావాదేవీకి కార్డ్ వివరాలను నమోదు చేయకుండా ఈ సౌలభ్యాన్ని ఆస్వాదిస్తూనే ఉంటారు; అదే సమయంలో వ్యాపారి కార్డ్ వివరాలను నిల్వ చేయడు లేదా ఉపయోగించడు, ఇది కార్డ్ వివరాలను కోల్పోకుండా మరియు సంబంధిత దుర్వినియోగాన్ని నిరోధిస్తుంది. టోకెన్ల ఉపయోగం కార్డ్ లావాదేవీల భద్రత మరియు సౌలభ్యాన్ని పెంపొందిస్తుంది మరియు కార్డ్ హోల్డర్ల ఆసక్తిని కలిగి ఉంటుంది.

**టోకనైజేషన్ లేదా కార్డ్-ఆన్-ఫైల్ (CoF) టోకనైజేషన్ అంటే ఏమిటి?**

1. టోకనైజేషన్ (లేదా CoF Tokenisation) మీకు సౌలభ్యం ఉన్న ఏ సమయంలోనైనా చేయవచ్చు.
2. టోకనైజేషన్ అనేది డెబిట్ లేదా క్రెడిట్ కార్డ్ వివరాలను టోకెన్ అని పిలిచే ప్రత్యేకమైన ప్రత్యామ్నాయ కోడ్‌తో భర్తీ చేసే ప్రక్రియ.
3. టోకనైజేషన్ అనేది ఆన్‌లైన్/ఇ-కామర్స్ లావాదేవీలకు మాత్రమే సూచించబడుతుంది మరియు ముఖాముఖి లేదా పాయింట్ ఆఫ్ సేల్ (PoS) లావాదేవీలకు కాదు.
4. ప్రతి కార్డుకు మరియు ప్రతి ఆన్‌లైన్/ఇ-కామర్స్ వ్యాపారి వద్ద టోకనైజేషన్ ఒక్కసారి మాత్రమే చేయాలి. ప్రతి టోకెన్ ప్రత్యేక కార్డ్ మరియు ప్రత్యేక ఆన్‌లైన్/ఇ-కామర్స్ వ్యాపారికి ప్రత్యేకంగా ఉంటుంది. కార్డ్ హోల్డర్ ఎన్ని ఆన్‌లైన్/ఇ-కామర్స్ వ్యాపారుల వద్ద అయినా కార్డ్‌ను టోకనైజ్ చేయవచ్చు.
5. టోకెన్ సృష్టించబడిన వ్యాపారికి కాకుండా మరే ఇతర వ్యాపారికి చెల్లింపు కోసం ఉపయోగించబడదు.
6. ఒకసారి టోకెన్ సృష్టించబడిన తర్వాత, భవిష్యత్తులో లావాదేవీలు చేపట్టడానికి కార్డ్ హోల్డర్ టోకెన్ వివరాలను నమోదు చేయనవసరం లేదా గుర్తుంచుకోవాల్సిన అవసరం లేదు. టోకనైజ్ చేయబడిన కార్డ్‌ని గుర్తించడం కోసం, చెక్‌అవుట్ ప్రాసెస్ సమయంలో కార్డ్‌ని చివరి నాలుగు అంకెలు ప్రదర్శించబడతాయి.
7. కార్డ్ హోల్డర్లు వారి స్వంత ఎంపిక ప్రకారం వారి టోకెన్‌లను డి-రిజిస్టర్ చేసుకోవడానికి కూడా ఒక ఎంపికను కలిగి ఉంటారు.

**కార్డును టోకనైజ్ చేయడం ఎలా?**

1. టోకనైజేషన్ని ఎంచుకోవడానికి, కార్డ్ హోల్డర్ వ్యాపారి వెబ్‌సైట్/అప్లికేషన్‌లో వన్-టైమ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేయించుకోవాలి.
2. నమోదు చేసుకోవడానికి, కార్డ్ హోల్డర్ కార్డు వివరాలను నమోదు చేసి సమ్మతిని అందించాలి. కార్డ్ జారీచేసేవారు OTP వంటి అదనపు ప్రమాణీకరణ కారకం ద్వారా సమ్మతిని ధృవీకరిస్తారు.

**కార్డ్ హోల్డర్లు తమ కార్డ్‌ను సురక్షితమైన, అతుకులు లేని మరియు అనుకూలమైన అనుభవాన్ని పొందేందుకు టోకనైజ్ చేయమని ప్రోత్సహిస్తారు.**

*ఈ సలహా సమాచారం మరియు సాధారణ మార్గదర్శక ప్రయోజనం కోసం మాత్రమే RBI ద్వారా జారీ చేయబడింది. స్పష్టీకరణ లేదా వివరణ కోసం, ఏదైనా ఉంటే, RBI జారీ చేసిన సంబంధిత సర్క్యులర్‌లు మరియు నోటిఫికేషన్‌ల ద్వారా ఒకరు మార్గనిర్దేశం చేయబడవచ్చు.*

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14